పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 78 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శుక్రవారం 19-6-2026 పేజీలు 12 వెల 5/-



- కేంద్రం కొనుగోలు చేసే పంటలను అంతే కోటాలో కొంటాం
- కేంద్రం విధివిధానాల ప్రకారమే రాష్ట్రంలో పంట కొనుగోళ్లు
- ఇప్పటికే 80 లక్షల టన్నుల ధాన్యం కొన్నాం.. కానీ కేంద్రం వివక్ష
- మంత్రుల ప్రత్యేక సమావేశంలో నిర్ణయం.. వెల్లడించిన మంత్రులు

# ఎంత కొంటే అంతే!

**హైదరాబాద్, జూన్ 18 మీడియా టుడే**
కేంద్రం నిర్ణయించిన విధి విధానాల ప్రకారం రాష్ట్రంలో పంట ఉత్పత్తులను కొనుగోలు చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రులు తెలిపారు. కేంద్రం నిర్దేశించిన కోటాను అనుసరించాలని నిర్ణయించిందని చెప్పారు. ఇకపై కేంద్రం ఏయే పంట ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించి, కొనుగోలు చేస్తుందో.. అవే పంటలను అంతే కోటాలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో గురువారం మంత్రులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వ్యవసాయం, ధాన్యం కొనుగోళ్లు, మెట్రో విస్తరణ తదితర అంశాలపై చర్చించారు. ఆ వివరాలను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. "రాష్ట్రంలో రైతులు ఈ ఏడాది దేశంలోనే రికార్డు స్థాయిలో అత్యధిక ధాన్యం పండించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం కూడా ఈ సీజన్లో ఇప్పటికే దాదాపు 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే, కేంద్ర ప్రభుత్వం తెలంగాణనుంచే తక్కువ ధాన్యాన్ని సేకరించటంపై మంత్రుల సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రం పండించిన మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున డిమాండ్ చేస్తున్నాం" అని స్పష్టం చేశారు. వానాకాలం సీజన్‌కు రాష్ట్రానికి కేటాయించిన ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని కోరారు. రైతులు ఇబ్బంది పడకుండా ఎరువుల కోటాను విడుదల చేయాలని ఇప్పటికే పలుమార్లు కేంద్రానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలు రాశారని గుర్తు చేశారు. రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ నుంచి ఉత్పత్తి అవుతున్న యూరియాలో అత్యధిక కోటా తెలంగాణకే కేటాయించాలని ప్రభుత్వం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర రైతుల అవసరాలకే తొలి ప్రాధాన్యం ఇస్తే.. రవాణా ఖర్చులు తగ్గిపోతాయని, ఎరువుల కొరత ఉత్పన్నం కాదని చెప్పారు. ఇదే విషయాన్ని మరోసారి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఒత్తిడి పెంచాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రైతు భరోసా నిధులను ఈనెల 30న విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రులు తెలిపారు. అదే రోజు ఖమ్మం జిల్లా మధిరలో భారీ ఎత్తున రైతు సమ్మేళనం, భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయాలని, అదే వేదిక నుంచి రైతు భరోసా నిధులను విడుదల చేయాలని నిశ్చయించిందని వెల్లడించారు. రైతు వేదికపై నుంచి రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయటం ప్రారంభమవుతుందని చెప్పారు. "రైతులు పండించే సన్న ధాన్యంలో ఏడు రకాలకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే బోనస్ ఇవ్వాలని నిర్ణయించాం. మార్కెట్లో డిమాండ్, ప్రజల అవసరాల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-15048, హెచ్ఎంటీ సోనా, జైశ్రీరామ్, కేఎన్ఎం-1638, డబ్ల్యూజీఎల్ -44, కేఎన్ఎం-7715 రకాలకే బోనస్ ఇవ్వనున్నాం" అని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లపై విలేకరులు ప్రశ్నించగా.. బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు పూర్తి అవాస్తవాలని చెప్పారు. ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో ధాన్యం కొనుగోళ్లకు లక్ష కోట్లు చెల్లించామని, గత పదేళ్లలో కూడా గత పాలకులు ఇంత మొత్తం చెల్లించలేదని తెలిపారు.

## రైతు బీమా ప్రీమియం పూర్తిగా చెల్లింపు

### వెల్లడించిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్, జూన్ 18 మీడియా టుడే**
రైతు బీమా పథకానికి సంబ ంధించి ఎల్ఐసీకి చెల్లించాల్సిన ప్రీమియం పెండింగ్ ఉండటంతో బీమా క్లెయిములు నిలిచిపోయానే అంశంపై ప్రభుత్వం స్పందించింది. ఎల్ఐసీకి చెల్లించాల్సిన ప్రీమియం అంతా చెల్లించామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. రైతు మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం అత్యంత బాధ్యతతో అమలు చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత 66,033 మంది రైతు కుటుంబాలకు రైతు బీమా పథకం ద్వారా లబ్ధి చేకూరిందని వివరించారు. ఆయా కుటుంబాల నామినీల ఖాతాల్లో రూ.3,301.90 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. 2023 డిసెంబరు నుంచి ఆ ఏడాది ముగిసే వరకు 20,090 కుటుంబాలకు రూ.1,004.50 కోట్లు, 2024 సంవత్సరంలో 25,861 కుటుంబాలకు రూ.1,293.05 కోట్లు బీమా సాయంగా అందించినట్లు తెలిపారు. 2025-26 సంవత్సరానికి రాష్ట్రంలో 42.16 లక్షల మంది రైతులు రైతు బీమా పథకంలో నమోదు చేసుకున్నారని.. వీరందరికీ వర్తించేలా ఎల్ఐసీకి చెల్లించాల్సిన వార్షిక ప్రీమియం రూ.1,359.56 కోట్లు ప్రభుత్వం పూర్తిగా చెల్లించిందన్నారు. దీంతో 20,087 కుటుంబాలకు రూ.1,004.35 కోట్ల బీమా సాయం అందించినట్లు తెలిపారు. రైతు బీమా పథకాన్ని నిలిపివేసినట్లు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారం అవాస్తవమని, రైతు సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీ పడదని స్పష్టం చేశారు.

## నెలాఖరులో రాష్ట్రానికి నితిన్ నబిన్

**హైదరాబాద్, జూన్ 18 మీడియా టుడే**
బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ రాష్ట్ర పర్యటన ఈనెలాఖరులో కొనసాగనుంది. గురువారం ఢిల్లీ వెళ్లిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ సంస్థాగత బలోపేతం, తాజా రాజకీయ పరిణామాలను రాంచందర్‌రావు నితిన్‌కు వివరించారు. రైతులకు మద్దతుగా చేపట్టిన బస్సుయాత్రతో రాష్ట్ర ప్రభుత్వంలో చలనం వచ్చిందని తెలిపారు. రైతాంగానికి మద్దతుగా నిలుస్తూ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నితిన్ నబిన్ ప్రశంసించారు.

## ఎంవోయూపై అమెరికా, ఇరాన్ అధ్యక్షుల సంతకాలు

- శుక్రవారం స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన ఒప్పందం
- బుధవారమే సంతకాలు చేసిన ట్రంప్, పెజెష్కియాన్
- గ్యారెంటర్‌గా సంతకం చేసిన పాక్ ప్రధాని షరీఫ్



**న్యూఢిల్లీ, జూన్ 18: మీడియా టుడే**
అమెరికా, ఇరాన్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ముందుగా నిర్ణయించిన తేదీకంటే రెండు రోజుల ముందే అమల్లోకి వచ్చింది. స్విట్జర్లాండ్‌లో శుక్రవారం ఈ ఒప్పందంపై ఇరు దేశాల ప్రతినిధులు లాంఛనంగా సంతకాలు చేస్తారని ముందుగా ప్రకటించారు. అయితే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌లు బుధవారమే ఈ ఎంవోయూపై సంతకాలు చేశారు. జీ7 సమ్మిట్‌లో పాల్గొనేందుకు ఫ్రాన్ వెళ్లిన ట్రంప్.. బుధవారం వర్సైల్స్ ప్యాలట?సలో ఆ దేశాధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మేక్రాన్ ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఆ విందు కార్యక్రమంలోనే మేక్రాన్ సమక్షంలో ఎంవోయూ పత్రంపై ట్రంప్ సంతకం చేశారు. ఆయన సంతకం చేస్తున్న వీడియోను అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్‌హౌస్ విడుదల చేసింది. మరోవైపు టెహ్రాన్‌లో ఇరాన్ అధ్యక్షుడు ఎంవోయూపై సంతకం చేస్తున్న దృశ్యాన్ని ఆ దేశ మీడియా సంస్థ ఇర్నా ప్రసారం చేసింది. రెండు దేశాల అధ్యక్షులు సంతకాలు చేయటంతో ఎంవోయూ బుధవారం నుంచే అమల్లోకి వచ్చింది. దీంతో హోర్ముజ్ జలసంధిని వాణిజ్య నౌకల రాకపోకల కోసం ఇరాన్ గురువారం తెరిచింది.

## రేపు రైతుల ఖాతాల్లో పీఎం-కిసాన్ నిధులు

### బదిలీ చేయనున్న ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, జూన్ 18 మీడియా టుడే**
కేంద్ర ప్రభుత్వం పీఎం-కిసాన్ పథకం కింద ఇచ్చే నిధులు శనివారం రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి. 23వ విడతలో భాగంగా 9.44 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18,880 కోట్లు బదిలీ కానున్నాయి. బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తిలకించనున్నారు. పశ్చిమ బెంగాల్‌కు సంబంధించినంతవరకు పీఎం ఫసల్‌యోజన సహా కొన్ని వ్యవసాయ పథకాలను కూడా ప్రారంభించనున్నారు. 2019లో ప్రారంభించిన పీఎం కిసాన్ పథకం కింద ఇంతవరకు రూ.4.46 లక్షల కోట్లను రైతులకు అందజేసినట్లు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద లబ్ధిదారులకు శుక్రవారం ప్రోత్సాహక నిధులు అందజేయనున్నారు. 15 లక్షల మంది లబ్ధిదారులకు రూ.2,400 కోట్లను బదిలీ చేస్తారు. విజ్ఞాన్ భవన్‌లో జరిగే కార్యక్రమంలో మోదీ వీటిని అందజేస్తారని కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయ చెప్పారు.

# సామాన్యులూ కంపెనీలు పెట్టాలి!

## పేద, మధ్యతరగతి వర్గాలకు పారిశ్రామికాభివృద్ధి ఫలాలు అందాలి



**అమరావతి, జూన్ 18 మీడియా టుడే**
రాష్ట్రంలో పెద్దఎత్తున జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధి ఫలాలు పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు అందేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పరిశ్రమలు, కంపెనీలను ధనికులు మాత్రమే స్థాపించగలరన్న అభిప్రాయం పోయేలా చొరవ తీసుకోవాలని స్పష్టం చేశారు. సామాన్యులు కూడా స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహించాలని, దీని కోసం రాష్ట్రంలో తగిన పారిశ్రామిక ఎకో సిస్టమ్‌ను రూపొందించాలని చెప్పారు. గురువారం వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 18వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రూ. 30,515 కోట్లతో 50 పెట్టుబడి ప్రతిపాదనలను ఆమోదించారు. వీటి ద్వారా 29,677 ఉద్యోగాలు రానున్నాయని కంపెనీలు తమ ప్రతిపాదనల్లో వెల్లడించాయి. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "పేద, మధ్య తరగతి వర్గాలకు ఉద్యోగాలు కల్పించడమే కాకుండా సామాన్యులు కూడా కంపెనీలు స్థాపించే అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలి. స్టార్టప్ కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహం ఇవ్వాలి. దీనికోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ సేవలను సద్వినియోగం చేసుకునేలా చూడాలి. ఆర్టీఐహెచ్ పరిధిలో స్టార్టప్ కంపెనీలకు వెంచర్ క్యాపిటలిస్టుల నుంచి పెట్టుబడులు వచ్చేలా చూడాలి. ఈ వి?ధానాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలి. అనుబంధంగా ఎకోసిస్టమ్ ఏర్పాటుపై అధికారులు దృష్టి పెట్టాలి. పనులు ప్రారంభించని సంస్థలతో అధికారులు టచ్‌లో ఉంటూ ఫాలోఅప్ చేయాలి.

**ఆటోమేషన్‌లో పారిశ్రామిక అనుమతులు**
ఇథనాల్ తయారీ విషయంలో ఏపీ ముందడుగు వేయాలి. వాహనాల ఇంధనంలో 40 శాతం ఇథనాల్ బ్లెండ్ చేసేందుకు కేంద్రం అంగీకరించింది. ఇథనాల్ తయారీ పరిశ్రమను ప్రోత్సహిస్తే రైతులకు ప్రయోజనం కలుగుతుంది. బయో ఫ్యూయల్ రంగాన్ని మరింత ప్రోత్సహించాల్సి ఉంది. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీతో పాటు బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ టెక్నాలజీదే భవిష్యత్తు. లిథియం అయాన్ బ్యాటరీల ఉత్పత్తి, ఈవీలకు ఫాస్ట్ చార్జింగ్ బ్యాటరీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. సెమీ కండక్టర్ల పరిశ్రమలను ఎక్కువగా ప్రోత్సహించాలి.

## ఆర్టీసీ సిబ్బందికి 11శాతం ఫిట్‌మెంట్ చెల్లింపు: పొన్నం

**హైదరాబాద్, జూన్ 18 మీడియా టుడే**



ఎన్నికల అధికారితో చర్చించి తెలంగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసీ) గుర్తింపు సంఘాల ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఆర్టీసీ సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆర్పీఎస్-2021కు సంబంధించిన 11 శాతం ఫిట్‌మెంట్‌ను జూలై 1 నుంచి అమలు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. సమ్మె సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డ ఉద్యోగి శంకర్ కుటుంబానికి ఉద్యోగుల నుంచి సేకరించిన నిధులతో త్వరలో రూ.కోటి చెక్కు అందజేయడంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు పూర్తయిన సందర్భంగా ఆర్టీసీ పురోగతి, భవిష్యత్తు కార్యాచరణపై పొన్నం సచివాలయంలో గురువారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

## ఉగ్రవాదం, సైబర్ నేరాలకు అడ్డాగా టెలిగ్రాం



**న్యూఢిల్లీ, జూన్ 18: మీడియా టుడే**
ఉగ్రవాదం, సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలు, ప్రశ్నపత్రాల లీకేజీ వంటి అసాంఘిక కార్యకలాపాల కోసం టెలిగ్రాం యాప్‌ను పలువురు దుర్వినియోగం చేస్తున్నారని కేంద్రప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ఆదివారం నీట్ పరీక్ష నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కేంద్రం టెలిగ్రాంపై తాత్కాలిక నిషేధాన్ని విధించటం, దానిని వ్యతిరేకిస్తూ ఆ కంపెనీ ఢిల్లీ హైకోర్టులో సవాలు చేయటం తెలిసిందే. దీనిపై విచారణ జరుపుతున్న జస్టిస్ తేజస్ కారియా కేంద్రానికి నోటీసులు పంపించటంతో.. కేంద్రఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వశాఖ తరఫున ఆ శాఖలో పని చేస్తున్న మయాంక్ అనే శాస్త్రవేత్త గురువారం అఫిడవిట్ దాఖలు చేశారు. టెలిగ్రాం యాప్ పలు అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారుతోందని ఈ అఫిడవిట్‌లో వెల్లడించారు.

నకిలీ అకౌంట్లు ఉపయోగించి ఆర్థిక మోసాలకు పాల్పడే సైబర్ క్రిమినల్స్, గుర్తింపును దాచి పెట్టి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిపే ముఠాలు, వ్యక్తులు, కంప్యూటర్లలో డేటాను దొంగిలించి మోసాలకు పాల్పడేవాళ్లు, మాల్‌వేర్‌ను పంపిణీ చేసేవాళ్లు టెలిగ్రాంను ఉపయోగించుకుంటున్నట్లుగా 'ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ కమిటీ' (ఐ4సీ) నివేదిక తెలియజేసిందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, తీవ్రవాదం, ఉగ్రవాదం, పిల్లలపై వేధింపులకు కూడా ఈ యాప్‌ను ఉపయోగించుకుంటున్నారని, యాప్‌లో ఉండే ప్రైవసీ కారణంగానే ఈ దుర్వినియోగం జరుగుతోందని తెలిపారు. 'టెలిగ్రాం ఒక కొత్త డార్క్ వెబ్‌గా మారింది. దాంట్లో జరిగే కార్యకలాపాలను గుర్తించి, మూలాలను పట్టుకోవటం అధికారయంత్రాంగానికి కూడా కష్టమవుతోంది. ఈ నేపథ్యంలో క్రిమినల్స్ దీనిని పెద్ద ఎత్తున వాడుకుంటున్నారు.

## వీబీజీ రాంజీపై ఇతర రాష్ట్రాలకు క్యాబినెట్ సబ్‌కమిటీ

### ఆ తర్వాతే విధి విధానాలు: సీతక్క

**హైదరాబాద్, జూన్ 18 మీడియా టుడే**



వీబీజీ-రాంజీ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త విధానం ద్వారా పేదల ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని.. రాష్ట్రాలపై ఆర్థిక, పరిపాలనా పరమైన భారం కూడా పడుతుందని మంత్రి సీతక్క ఆందోళన వ్యక్తం చేశారు. నూతన విధానం వీబీజీ-రాంజీని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో ఇప్పటికే తీర్మానం చేసినప్పటికీ, జూలై 1 నుంచి అమలు చేయాలని రాష్ట్రాలపై కేంద్రం ఒత్తిడి తీసుకురావడం బాధాకరమన్నారు. ఈ అంశంపై సమగ్రంగా అధ్యయనం చేసి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. మంత్రులు ఉత్తమ్, తుమ్మల, వివేక్, తాను సభ్యులుగా ఉన్న ఈ కమిటీ వివిధ రాష్ట్రాలు తీసుకుంటున్న చర్యలను పరిశీలించి, చర్చలు జరిపి తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు పుస్తకాల దోపిడిని ఆపాలని జిల్లా డీఈవో కి వినతి పత్రం అందజేత

## -పల్లగొర్ల మోదీరాందేవ్



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 18:** యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రైవేట్ స్కూల్లు ఇష్టరాజ్యాంగా ఫీజు పుస్తకాల,దోపిడిపై,కఠిన చర్యలు తీసుకొవాలని యాదాద్రి జిల్లా డీఈవో బిక్షపతికి వినతిపత్రం ఇచ్చి వారిని సన్మానించారు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్,సామాజిక కార్యకర్త నిమ్మల వీరన్న వారు మాట్లాడుతూ ఫీజు పుస్తకాల దోపిడి చేస్తున్న ప్రైవేట్ స్కూల్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే శానిటైజేషన్, బిల్డింగ్ సేఫ్టీ, టెట్ అర్హత,ఫైర్ సేఫ్టీ, బస్సుల ఫిట్నెస్, అధిక ఫీజులు,టీసీ విషయంలోవేధింపులు చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లను గుర్తించి స్కూలు సీజ్ చేసి యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి.1 ప్రైవేట్ ?స్కూళ్లలో పుస్తకాలు అమ్మడం పూర్తిగా నిషేధించాలి. ఎక్కడైనా పుస్తకాలు అమ్ముతున్నట్లు తెలిస్తే,ఆస్కూళ్లను తక్షణమే సీజ్ చేయాలి.2 అధిక ఫీజులు వసూలు చేస్తూ,విద్యార్థుల రక్తం తాగుతున్న ప్రైవేట్ స్కూళ్లను గుర్తించి, వాటిని సీజ్ చేయాలి.3 సరైన గుర్తింపు అనుమతులు లేని ప్రైవేట్ స్కూళ్లను మూసివేయాలి.శానిటైజర్ మరియు బిల్డింగ్ సేఫ్టీ సర్టిఫికెట్లు లేని స్కూళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.4 ?టెట్ అర్హత లేని ఉపాధ్యాయులను తొలగించాలి.?ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించని స్కూళ్లపై యాక్షన్ తీసుకోవాలి.5 ?ఫిట్నెస్ లేని స్కూల్ బస్సుల రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి. యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి ??ప్రైవేట్ స్కూల్ నుండి గవర్నమెంట్ స్కూల్ కి వస్తున్న విద్యార్థులను టీసీ విషయంలో వేధిస్తున్న స్కూళ్లను గుర్తించి,యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి. బుక్ ఫీజ్ అని బడి ఫీజు అని బస్సు ఫీజు అని ట్యూషన్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ అని ప్రైవేట్ విద్యాసంస్థలు దోచుకుంటున్నారు స్కూల్లో ఎలాంటివి అమ్మొద్దని గైడెన్స్ ఉన్న అవి పెడచెవిన పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు 2005 ఫీజు నియంత్రం చట్ట అమలులో ఉన్న అవన్నీపట్టించుకోకుండా విద్యార్థుల రక్తం తాగుతున్నారు అలాంటి ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రిని నియమించి ప్రభుత్వ స్కూల్లో మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ సామాజివేత్త నిమ్మల వీరన్న,ఎడ్ల మహాలింగం,ధరావత్ గిరిధర్,సందీప్,రాకేష్, అజయ్,అఖిల్, యుగంధర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సుల ఫిట్నెస్ ప్రమాణాలపై ఆర్టిఏ హడావిడి

### పాఠశాలలో ప్రారంభమైన తర్వాత గుర్తుకు వచ్చిన తనిఖీలు

### నడిరోడ్డుపై బస్సు ఆపడంతో విద్యార్థుల ఇక్కట్లు - విమర్శలకు తావిస్తున్న పాఠశాల యజమాన్యాల తీరు

**జగిత్యాల మీడియా టుడే జూన్ 18**

వేసవి సెలవులు ముగియడంతో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు పున :ప్రారంభమయ్యాయి.. అయితే వేసవి సెలవుల సమయంలో పాఠశాల బస్సులు షెడ్లకే పరిమితం అయ్యాయి.. కానీ పాఠశాలలు ప్రారంభమై విద్యార్థులను ఇంటి నుండి పాఠశాలకు స్కూల్ బస్సులు తరలించడం సాధారణ విషయంగా మారిన నేపథ్యంలో ప్రతి పాఠశాల తమ వాహనాన్ని సంబంధిత ఫిట్నెస్ ధ్రువపత్రాలను కలిగి ఉండాలి ..అందుకోసం ముందస్తుగా వారు జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి వెళ్లి ఫిట్నెస్ పరీక్షలు చేయించుకోవాలి.. అలా చేయించిన పక్షంలో రవాణాశాఖ అధికారులు కూడా ఆ పాఠశాలల బస్సులను తనిఖీ చేయాలి.. బస్సు తనిఖీ అనేది పాఠశాల ప్రారంభానికి ముందే జరగాల్సిన తథంగం.. ఇదంతా ఒక పద్ధతిగా జరిగే ప్రక్రియ.. కానీ పాఠశాలలు ప్రారంభమైన తర్వాత విద్యార్థులను పాఠశాలలకు తరలించే క్రమంలో రవాణా శాఖ అధికారులు ఫిట్నెస్ ,తనిఖీల పై ప్రత్యేక దృష్టిసరించి బస్సులను తనిఖీ చేస్తున్నారు.. వారి విధులు వారు నిర్వర్తించడం గురించి ఎవరు ఎలాంటి అభ్యంతరం చెప్పడం లేదు.. కానీ పాఠశాలలు ప్రారంభమై విద్యార్థులను పాఠశాలలకు తరలిస్తున్న క్రమంలో ఇలా నడిరోడ్డుపైబస్సు ఆపి తనిఖీలు చేయడం వలన స్కూల్ కు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.. ఉదయం 6 గంటలకే నిద్రలేచి స్కూల్ కి వెళ్ళాలని తాపత్రయంతో హడావుడిగా అమ్మ పెట్టిన సద్దన్నం, అల్పాహారము భుజించి ఆపై లంచ్ బాక్స్ పుస్తకాలు సంచి భుజాన వేసుకొని స్కూల్ బస్సు ఎక్కిన విద్యార్థులకు పాఠశాలకు వెళ్లే దారిలో ఇలా రవాణా శాఖ అధికారులు బస్సులు ఆపిమరి తనిఖీ చేయడం వలన అటు పాఠశాలకు ఆలస్యమవుతుంది ఇటు అలసిపోతు న్నారు.. సంబంధిత పాఠశాలలు మరియు రవాణా శాఖ అధికారులు ముందుగానే పాఠశాలలను హెచ్చరించి మరి ముందస్తుగా ఈ ఫిట్నెస్ పరీక్షలు చేస్తే బాగుండేది అని. జిల్లా ప్రజలు పెద్దవి విరుస్తున్నారు..







# బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఎం ఈ ఓ కార్యాలయంలో ఆర్ టి ఐ దరఖాస్తు సమర్పణ



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 18**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా గుర్తింపు,భద్రతా ప్రమాణాలు మరియు అవసరమైన అనుమతులతో నడుస్తున్నాయా లేదా అనే అంశాలపై పూర్తి సమాచారం వెల్లడించాలని కోరుతూ బి ఆర్ ఎస్ వి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి ఎంఎం ఈ ఓ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం--2005 ఆర్ టి ఐ యాక్ట్ క్రింద దరఖాస్తు సమర్పించడం జరిగింది.ఈ దరఖాస్తులో గుర్తింపు లేని లేదా గడువు ముగిసిన గుర్తింపుతో కొనసాగుతున్న పాఠశాలల వివరాలు, తనిఖీ నివేదికలు, అగ్నిమాపక భద్రతా ధ్రువపత్రాలు,భవన భద్రతా ప్రమాణాలు, శాఖ జారీ చేసిన నోటీసులు,తీసుకున్న చర్యలు,పెండింగ్ వ్యవహారాలు మరియు సంబంధిత అధికారులకు రికార్డులను అందించాలని కోరారు.విద్యార్థుల ప్రాణ భద్రత,విద్యా ప్రమాణాల పరిరక్షణ మరియు ప్రభుత్వ శాఖలలో పారదర్శకత పెంపొందించడమే ఈ దరఖాస్తు ముఖ్య ఉద్దేశమని బి ఎస్ ఆర్ వి నాయకులు తెలిపారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ నడుస్తున్న విద్యాసంస్థలపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజా ప్రయోజన అంశాలలో పారదర్శకత, జవాబుదారీతనం మరియు విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం బి ఆర్ ఎస్ వి నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ వి మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముట్టుకులోజు రాఘవ,కోశాధికారి మొహమ్మద్ ఫరాన్, నాయకులు గంగాదేవి శివ,ఉదారి రాకేష్, అత్తు,జున్ను తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు అందించాలి

### -ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్

### -జూన్ 20 న ఇందిరాపార్క్ ముందు న్యాయవాదుల ధర్నా



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 18:**

తెలంగాణ రాష్ట్రంలో నమోదు చేసుకున్న న్యాయవాదులకు మెడికల్ ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఏ ఐ ఎల్ యు ఆధ్వర్యంలో జూన్ 20 న హైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని గురువారం రామన్నపేట బార్ అసోసియేషన్ హాల్లో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డి. మజీద్,కార్యదర్శి యాదాసు యాదయ్య కరపత్రాన్ని ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలయ్య ) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి మాట్లాడుతూ,2019 తర్వాత నమోదు చేసుకున్న వేలాది మంది న్యాయవాదులు ఇప్పటికీ హెల్త్ కార్డుల ప్రయోజనాలకు దూరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని ప్రతి న్యాయవాదికి, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భద్రత కల్పించే విధంగా హెల్త్ కార్డులు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే ఆరోగ్య బీమా పరిమితిని పెంచడం, కుటుంబ సభ్యులు తల్లిదండ్రులను కూడా బీమా పరిధిలోకి తీసుకురావడం,రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని ఆసుపత్రులను ఎంపానెల్ చేయడం, అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్కు అదనపు నిధులు కేటాయించడం వంటి డిమాండ్ల సాధన కోసం న్యాయవాదులంతా ఐక్యంగా జూన్ 20 న జరిగే ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంగిశెట్టి బాలరాజు ,కునూరు శ్రీనివాస్, నోముల స్వామి, జెల్లా రమేష్ గడ్డం నరసింహ ,గాలి సుదర్శన్, శంకర్, అంకం నరేష్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# వేలాది మందికి వెలుగు పంచుతున్న భూక్య జంపన్న

### 29వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఘన విజయం

### ప్రజా సేవే ధ్యేయంగా సేవా కార్యక్రమాల పరంపర



**ములుగు జిల్లా జూన్ 18, మీడియా టుడే.**

ములుగు జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో నిర్వహించిన 29వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ప్రజల విశేష స్పందనతో విజయవంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు.శిబిరంలో అనుభవజ్ఞులైన నేత్ర వైద్యుల బృందం పాల్గొని రోగులకు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించింది. కంటి ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి, తదుపరి చికిత్స కోసం హైదరాబాద్లోని ప్రముఖ నేత్ర వైద్య సంస్థలకు తరలించే ఏర్పాట్లు చేశారు. ఆపరేషన్ అవసరమైన పేద రోగులకు ఉచిత రవాణా, వైద్య సేవలు అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం విశేషం.గత రెండున్నర సంవత్సరాలుగా ములుగు జిల్లాలోని మారుమూల గ్రామాల ప్రజలకు కంటి వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో భూక్య జంపన్న నిరంతరం శిబిరాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, నిరుపేదలు, కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచిత వైద్య పరీక్షలు, ఆపరేషన్లు అందించడం ద్వారా అనేక కుటుంబాలకు కొత్త వెలుగులు నింపుతున్నారు.వైద్య సేవలతో పాటు విద్యార్థులకు విద్యా సహాయం, అత్యవసర పరిస్థితుల్లో పేద కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సహకారం వంటి అనేక సామాజిక కార్యక్రమాలను కూడా భూక్య జంపన్న కొనసాగిస్తున్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, వారికి అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు.రాజకీయ నాయకత్వాన్ని ప్రజా సేవకు వేదికగా మార్చిన వ్యక్తిగా భూక్య జంపన్నను స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు. సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తూ, సామాన్య ప్రజల విశ్వాసాన్ని పొందుతున్న నాయకుడిగా ఎదుగుతున్నారని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా శిబిరానికి హాజరైన ప్రజలు మాట్లాడుతూ, ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా వేలాది మంది పేదలకు చూపు తిరిగి లభించే అవకాశం కలుగుతోందని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తరించాలని కోరుతూ భూక్య జంపన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

# అనుమతి లేని శ్రీ చైతన్య పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### - ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్

### అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి - ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్




**మీడియా టుడే వలిగొండ జూన్ : 18**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని అనుమతులు లేని శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి భాస్కర్ కి వినతిపత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ అనుమతులు లేని శ్రీ చైతన్య పాఠశాల చర్యలు తీసుకోవాలని మండలంలోని ప్రైవేట్ పాఠశాలలలో బుక్స్, యూనిఫామ్ తదితర వస్తువుల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని వారు మండిపడ్డారు. వెంటనే ప్రవేటు పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేయాలని ఎంఈఓ కి విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహాచారి, ఏఎస్ఎఫ్ జిల్లా నాయకులు సూరారం కళ్యాణ్, ఏఐఎస్ఎఫ్ మండలం నాయకులు బాలగోని మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించాలి

### బీ.ఎల్.ఓ.లు విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి

**జగిత్యాల మీడియా టుడే- జూన్ 18**



ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ బీ.ఎల్.ఓ.లకు శిక్షణ కార్యక్రమం మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి సంబంధించిన బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓలు) శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఎన్నికల ప్రక్రియలో బీఎల్ఓల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని సూచించారు. ఇంటింటి సర్వే సందర్భంగా ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఓటర్ల నుంచి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించాలని, ఓటరు జాబితాల నాణ్యతను మెరుగుపరచడంలో బీఎల్ఓలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ ఎన్నికల ప్రక్రియపై విశ్వాసాన్ని పెంపొందించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపిడివో, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో దోపిడీని అరికట్టాలి

### మల్యాల రాకేష్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్




**జగిత్యాల మీడియా టుడే- జూన్ 18**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ జగిత్యాల ఆధ్వర్యంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తూ పేద బడుగు బలహీన విద్యార్థులను అన్యాయానికి గురి చేస్తుంది. అంతేకాకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న మండల, జిల్లా విద్యాధికారులు లేని కారణంగా ఉన్న ఇన్చార్జి డి ఇ ఓ లు కనీసం పట్టించుకోకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలకడం చాలా బాధాకరమని అన్నారు. పాఠ్యపుస్తకాలను పాఠశాలలో అమ్ముతూ విద్యను పూర్తిగా వ్యాపారంగా మారుస్తున్నప్పటికీ అధికారులు స్వయంగా రాష్ట్ర ప్రభుత్వమే మొద్దు నిద్ర వహిస్తుందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగ ఎంఈఓ , డీఈవో మరియు టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నందువల్ల ఎంతో మంది విద్యార్థులు అన్యాయానికి గురవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సంబంధిత పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే కుట్ర చేస్తుందని తెలిపారు నిర్ణయాలను వెనక్కి తీసుకొని ప్రభుత్వ పాఠశాలలను సాంఘిక సంక్షేమ హాస్టల్ లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి హాస్టల్లకు పక్కా భవనాలను నిర్మించాలన్నారు. అలాగే ఎన్ ఈ పి2020 తక్షణమే అమలు చేయాలని, అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకుని వాటి గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్, నగర కార్యదర్శి రాపాక నిఖిల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజు, మారుతి కార్యకర్తలు ప్రణీత్ అజయ్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమి పూజ



**నిర్మల్ జిల్లా సారంగా పూర్:జూన్ 18 : మీడియా టుడే**

సారంగాపూర్ మండలం లో గల సాయినగర్ తండా లో గురువారం భూమి పూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సాబ్లె దేవి సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాల ద్వారా పేదవాళ్ల సొంతింటి కల నెరవేరుతుందని పేర్కొన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమం నాయకులు గ్రామస్థులు ఉన్నారు.

మీడియా టుడే

శుక్రవారం, జూన్19, 2026

# గిరిజన విద్యార్థుల ప్రాథమిక స్థాయి బలోపేతానికి ఉద్దీపకం వర్క్ బుక్స్

- ఐటిడిఏ పీఓ బి. రాహుల్
- ఈ ఏడాది ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు కూడా విస్తరణ.
- 7, 8, 9వ తరగతులకు పోటీ పరీక్షల దృష్ట్యా ప్రత్యేక పుస్తకాలు.

**భద్రాచలం,జూన్ 18( మీడియా టుడే):**



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, జీపీఎస్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు గుణాత్మక విద్య అందించేందుకు, వారి ప్రాథమిక విద్యా సామర్థ్యాలను మెరుగుపరచడానికి రూపొందించిన ఉద్దీపకం వర్క్ బుక్స్ మంచి ఫలితాలు సాధించాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. గురువారం ఐటిడిఏ ప్రాంగణంలోని పీఎంఆర్సీ సమావేశ మందిరంలో ఎస్‌జీటీ, ఏహెచ్ఎస్, ఏపీఎస్ ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఉద్దీపకం వర్క్ బుక్స్ రూపకల్పనపై చేపడుతున్న చర్యలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంగ్లీష్ మీడియం విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను పెంపొందించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయుల సూచనలతో ఉద్దీపకం వర్క్ బుక్స్ రూపొందించడం వల్ల మూడో, నాలుగో, ఐదో తరగతి విద్యార్థుల చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలు గణనీయంగా మెరుగుపడ్డాయని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో జీపీఎస్ పాఠశాలలతో పాటు ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు కూడా ఉద్దీపకం వర్క్ బుక్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు. ఒకటి, రెండు తరగతులకు తెలుగు, ఇంగ్లీష్, గణితం అంశాలతో సమగ్ర పుస్తకాలు రూపొందిస్తున్నామని, మూడో తరగతి నుంచి ఐదో తరగతి వరకు గణితంతో పాటు ఇంగ్లీష్ వర్క్ బుక్స్ కూడా సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా 7, 8, 9వ తరగతి విద్యార్థులకు పోటీ పరీక్షలపై అవగాహన కల్పించే విధంగా ప్రత్యేక పుస్తకాలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. గిరిజన సంక్షేమ శాఖలోని ఎస్‌జీటీ ఉపాధ్యాయులే 60 రోజులపాటు కృషి చేసి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా ఈ వర్క్ బుక్స్ రూపొందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి చందన, ఏసీఎంఓ రమేష్, ఏపీఎస్, జీపీఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిర్వహణ పనులతో ఉప్పల్‌లో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

- పలు ఫీడర్లలో మరమ్మతు పనులు.. విద్యుత్ అంతరాయం
- చెట్ల కొమ్మల తొలగింపు, నిర్వహణ పనులు చేపట్టనున్న అధికారులు
- వినియోగదారులు సహకరించాలని టీజీఎస్పీడీసీఎల్ విజ్ఞప్తి

**ఉప్పల్, జూన్ 18 (మీడియా టుడే ప్రతినిధి):**

నిర్వహణ పనులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఉప్పల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో జూన్ 19న విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ అధికారులు తెలిపారు. ఉప్పల్ కల్సా 33/11 కేవీ సబ్‌స్టేషన్ నుంచి సరఫరా అయ్యే 11 కేవీ శ్రీ శ్రీ నగర్ ఫీడర్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఆదర్శ్ నగర్, గాంధీ నగర్, శ్రీ శ్రీ నగర్, స్వరూప్ నగర్, మల్లికార్జున్ నగర్, నాగదేవత ఆలయం సమీప ప్రాంతాలు, భారత్ నగర్, సెవెన్ హిల్స్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుంది. అలాగే స్ట్రీట్ నంబర్ 8లోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఎగ్‌వుడ్ ఫీడర్‌లో మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. స్టేడియం రోడ్, ఐడీఏ మున్సిపల్ కార్యాలయం తదితర ప్రాంతాలపై ప్రభావం ఉంటుంది. ఇదే సమయంలో స్టేడియం ఫీడర్ పరిధిలో కూడా మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఉప్పల్ స్టేడియం, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. నిర్వహణ పనులకు ప్రజలు సహకరించాలని టీజీఎస్పీడీసీఎల్ ఉప్పల్ సెక్షన్ ఏఈ ఎం. నిఖిల్ కోరారు.

# పేదోళ్ళ సొంతంటి కళా కాంగ్రెస్ తోనే సాధ్యం సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూన్ 18:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రతి పేద కుటుంబం సొంత ఇల్లు నిర్మాణ కళ కాంగ్రెస్ పార్టీ తో నెరవేరబోతుందని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల పూర్తి చేసుకున్న బొమ్మెరా బోయిన మంజుల సతీష్ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సొంత ఇల్లు ప్రతి పేద వారి కళ అని ఆది నెరవేర్చేందుకు అహర్నిశలు కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. త్వరలోనే రెండవ విడత ఇల్లు రాబోతున్నాయని అర్హులను గుర్తించి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు కోట రాజు, అందే అరుణ్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నిర్వహణ పనులతో రామంతాపూర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేత

- చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతు పనుల కారణంగా అంతరాయం
- పలు కాలనీల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదు
- వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ విజ్ఞప్తి

**ఉప్పల్, జూన్ 18 (మీడియా టుడే ప్రతినిధి):**

చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం (జూన్ 19) రామంతాపూర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. రామంతాపూర్ పాలిటెక్నిక్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ నుంచి సరఫరా అయ్యే 11 కేవీ పీఎస్ కాలనీ ఫీడర్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ప్రభావిత ప్రాంతాలు: మధురా నగర్ రోడ్ నంబర్ 1 నుంచి 4 వరకు, శ్రీనివాసపురం స్ట్రీట్ నంబర్ 1 నుంచి 4 వరకు, పీఎస్ కాలనీ స్ట్రీట్ నంబర్ 2 నుంచి 7 వరకు. అలాగే అదే సబ్‌స్టేషన్ నుంచి సరఫరా అయ్యే 11 కేవీ రాఘవేంద్ర స్వామి ఫీడర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ప్రభావిత ప్రాంతాలు: గణేష్ నగర్ కమ్యూనిటీ హాల్, పీఎస్ కాలనీ, రామంతాపూర్ ప్రధాన రహదారి పరిసర ప్రాంతాలు. నిర్వహణ పనులకు ప్రజలు సహకరించాలని రామంతాపూర్ ఏఈ/ఆపరేషన్ కె. లావణ్య కోరారు.

# వలస ఆదివాసీల సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ అండ

**డీఎస్పీ అరుణ్ కుమార్ - గ్రామస్తులకు నిత్యావసర వస్తువులు, చిన్నారులకు పుస్తకాల పంపిణీ.**

- ఆదివాసీ యువత విద్యతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 18(మీడియా టుడే):**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండలం గద్దమడుగు గోత్తికోయ గుంపు, కొత్తపల్లి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ పాల్గొని గ్రామస్తులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలోని వలస ఆదివాసీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఆదివాసీ ప్రజలకు కనీస సౌకర్యాలు అందించడమే కాకుండా, ఏజెన్సీ ప్రాంతాల యువత, చిన్నారులు విద్య ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు వచ్చినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులను నివారించవచ్చని గ్రామస్తులకు వివరించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ, అక్రమ రవాణా లేదా వినియోగం గురించి సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు ఇతరులతో పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని చెప్పారు. అనంతరం గ్రామ ప్రజలకు నిత్యావసర గృహోపకరణాలు పంపిణీ చేయడంతో పాటు చిన్నారులకు పలకలు, పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వెంకటప్పయ్య, ఎస్సై జగన్మోహన్ చారి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పౌష్టికాహారం, నాణ్యమైన విద్యతో చిన్నారుల సమగ్రాభివృద్ధే లక్ష్యం

**- జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 18(మీడియా టుడే):**

పాల్వంచ ప్రాజెక్టు పరిధిలోని లక్ష్మీదేవిపల్లి సెక్టార్, ఇంద్రానగర్ అంగన్వాడి కేంద్రంలో "అమ్మ మాట.. అంగన్వాడి బాట" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలలో నమోదయ్యే లబ్ధిదారులకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలపై విస్తృత ప్రచారం నిర్వహించి లబ్ధిదారుల సంఖ్య పెరిగేలా ప్రతి అంగన్వాడీ టీచర్ కృషి చేయాలని సూచించారు. తొలి వెయ్యి రోజుల తల్లి-బిడ్డల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పూర్వ ప్రాథమిక విద్య, ఆటపాటలతో కూడిన బోధన అందించాలని తెలిపారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో పెరటి తోటల పెంపకం ద్వారా లభించే దిగుబడిని నమోదైన లబ్ధిదారులకు అందించాలని సూచించారు. జిల్లాలో తీవ్ర, అతి తీవ్ర పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారుల సంఖ్యను పూర్తిగా తగ్గించే వరకు అంగన్వాడీ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నెల చిన్నారుల ఎత్తు, బరువులను పరిశీలిస్తూ వారి ఆరోగ్య పరిస్థితిని వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకుని నిరంతరం పర్యవేక్షించాలని, ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా, స్థానిక సర్పంచ్ రాణి చేతుల మీదుగా అంగన్వాడీ కేంద్రాల్లో నమోదైన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి, నాణ్యమైన యూనిఫాంలు, విద్యారంభం సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ప్రాజెక్టు సీడీపీవో లక్ష్మీప్రసన్న, శ్రీనగర్ పంచాయతీ సర్పంచ్ రాణి, లక్ష్మీదేవిపల్లి సెక్టార్ సూపర్వైజర్ రమాదేవి, నేషనల్ న్యూట్రిషన్ మిషన్ జిల్లా సమన్వయకర్త సంపత్, మహిళా సాధికారిత జిల్లా కోఆర్డినేటర్ రూప సంతోషి, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# ఏఐ,డిజిటల్ లెర్నింగ్‌పై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

**- సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి : ప్రొఫెసర్ జాన్ మిల్టన్**



**భద్రాచలం,జూన్ 18( మీడియా టుడే):**

విద్యార్థినీ, విద్యార్థులు తమ సాధారణ విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగతం చేసుకుని జీవితంలో సమర్థవంతంగా వినియోగించుకోవాలని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆచార్య జాన్ మిల్టన్ సూచించారు .గురువారం కళాశాలలో నిర్వహించిన 'అన్న-అక్క మెంటర్‌షిప్' కార్యక్రమంలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డిజిటల్ లెర్నింగ్‌పై ప్రత్యేక శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఐదవ సెమిస్టర్‌లో భాగంగా తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెర్నింగ్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సురక్షితమైన డిజిటల్ వాతావరణం వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ 18, 19 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్లు విద్యార్థులకు ప్రాయోగిక అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.వి. రావు, డాక్టర్ శ్రీలత, రమేష్ నోడల్ అధికారులుగా వ్యవహరిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలు కూడా ఎంతో అవసరమని, డిజిటల్ ప్రపంచంలో రాణించేందుకు విద్యార్థులు ఆధునిక పరిజ్ఞానాన్ని సొంతం చేసుకోవాలని ప్రొఫెసర్ జాన్ మిల్టన్ సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ హవిలా, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తరలింపుపై ఉక్కుపాదం

- అనధికార ర్యాంపులు, నిల్వలపై కఠిన చర్యలు తీసుకోండి
- వాహనాలు సీజ్ చేయండి.. 24 గంటల నిఘా ఏర్పాటు చేయాలి
- అధికారులకు భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ఆదేశాలు.



**భద్రాచలం,జూన్ 18( మీడియా టుడే):**

అధికారికంగా సొసైటీ సభ్యులు నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపుల నుంచే ఇసుక సరఫరా జరగాలని, అనుమతులు లేకుండా గోదావరి ఇసుకను తరలించడం, ఇష్టానుసారంగా ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేసుకుని నిల్వలు చేయడాన్ని ఏమాత్రం సహించబోమని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ హెచ్చరించారు. సారపాక సమీపంలోని తాళ్లగొమ్మూరు గోదావరి పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇసుక నిల్వలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, సోంపల్లి అధికారిక ఇసుక ర్యాంపుల నుంచి అక్రమంగా ఇసుక తరలింపులు జరుగుతున్నట్లు, అనుమతులు లేకుండా ఇసుకను నిల్వ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిన నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. అధికారికంగా నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపుల నుంచే సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని, అక్రమ రవాణాను అడ్డుకునేందుకు గోదావరి పరిసర ప్రాంతాల్లో కంచెలు, కందకాలు ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. 24 గంటల నిఘా తప్పనిసరి..గోదావరి కరకట్ట ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీసు సిబ్బంది సంయుక్తంగా 24 గంటలపాటు నిఘా ఏర్పాటు చేయాలని, సొసైటీ సభ్యుల అనుమతి లేకుండా ఇసుకను తరలించే వాహనాలను వెంటనే సీజ్ చేసి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇకపై ఎప్పుడైనా ఇసుక ర్యాంపులను తనిఖీ చేస్తానని స్పష్టం చేసిన సబ్ కలెక్టర్, అధికారికంగా ర్యాంపులు నిర్వహిస్తున్న సభ్యులు ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా కార్యకలాపాలు నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీల్లో డీటీ సమ్మయ్యతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐ ఆర్ ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు




**ములుగు జిల్లా జూన్18(మీడియా టుడే)**

ఓటరు జాబితా సవరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పరిశీలించారు. ఈ సందర్భంగా హెల్ప్ డెస్క్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, నమోదు, పరిష్కార విధానాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు అవసరమైన సమాచారం, మార్గదర్శకాలను సకాలంలో అందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని, పేర్ల చేర్పు, తొలగింపు, సవరణలకు సంబంధించిన దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. హెల్ప్ డెస్క్‌కు వచ్చే ప్రజలకు మర్యాదపూర్వకంగా స్పందిస్తూ వారి సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ చందర్ శేఖర్, డి పి ఆర్ ఓ రఫిక్,అడిషనల్ పీడీ శ్రీనివాస్, ఎన్నికల డి టీ నితీష్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

**- ఇష్టానుసారంగా ఫీజుల వసూలుపై చర్యలు తీసుకోవాలి**

**- ఇంటర్ బోర్డు అధికారులకు నేతల వినతి - రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్**



**ఉప్పల్, జూన్ 18 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని జూనియర్ కళాశాలల్లో ఫీజుల వసూళ్లు, రిజర్వేషన్ల అమలు, విద్యార్థుల సమస్యలపై చర్యలు తీసుకో వాలని కోరుతూ ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బీజేపీ అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యాలయంలో అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. కళాశాలల్లో ఫీజుల విధానం, వసతులు, ఇతర సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని పలు ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో ఒకే తరగతిలో చదువుతున్న విద్యార్థుల నుంచి వేర్వేరు రకాలుగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల విధానాన్ని పక్కనపెట్టి కళాశాలల యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని అన్నారు. విద్యను వ్యాపారంగా మార్చకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రవేశాల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉందన్నారు. ప్రైవేటు కళాశాలల్లో రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వం, ఇంటర్ బోర్డు పర్యవేక్షణ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ధర్మారెడ్డి, హనుమంతరావు, వై. సత్యనారాయణ రావు, ఎనుముల మహేష్ కుమార్, ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మారినేని ఫణీంద్ర, ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు, రవీందర్ రెడ్డి, కాటేపల్లి రవీందర్ రెడ్డి, గడ్డం సాయికిరణ్, గూడూరు శైలేష్ రెడ్డి, సీతారాం రెడ్డి, సందీప్ యాదవ్, విజయ్ కుమార్, యాదగిరి చారి, మాధవ శ్రీనివాసరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏఐపై శిక్షణ

**- అన్న-అక్క మెంటార్‌షిప్‌లో భాగంగా కార్యక్రమం ప్రారంభం**

**- డిజిటల్ లెర్నింగ్, ఆధునిక బోధనా విధానాలపై అవగాహన**

**- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేరనున్న సాంకేతిక పరిజ్ఞానం**



**ఉప్పల్, జూన్ 18 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్న-అక్క మెంటార్‌షిప్ కార్యక్రమంలో భాగంగా కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ లెర్నింగ్ అంశాలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. కాలేజీ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా విద్యార్థులు ఏఐ, డిజిటల్ సాంకేతికతపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ శిక్షణ విద్యార్థులకు ఆధునిక బోధనా నైపుణ్యాలను అందిస్తుందని తెలిపారు. స్టాన్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్‌కు చెందిన డాక్టర్ పోతు నారాయణ శిక్షకుడిగా పాల్గొని ఏఐ వినియోగం, డిజిటల్ సాధనాలు, స్మార్ట్ తరగతి గదులు, ఆన్‌లైన్ విద్యా వనరులు, ఆధునిక బోధనా విధానాలపై శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందుతున్న డిగ్రీ విద్యార్థులు తమకు కేటాయించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు డిజిటల్ విద్యపై బోధించనున్నారు. విద్యా ర్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు పెంపొంది ంచడమే కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్ర మంలో రామంతాపూర్ జేఎన్‌జీపీటీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నోడల్ అధికారులు కూడా పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణలో డాక్టర్ చి. సత్యనారాయణ, డాక్టర్ ఎస్. యమునా రాణి, డాక్టర్ వి. శ్రీనివాసరావు సమన్వయం వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ శిక్షణ కార్యక్రమం శుక్రవారం కూడా కొనసాగనుంది.

# ఎన్నికల జాబితా ప్రత్యేక సవరణకు సన్నద్ధం కావాలి

**ఎస్.ఐ.ఆర్ నిర్వహణలో బి.ఎల్.ఓలు, బి.ఎల్.ఏల పాత్ర కీలకం**

**శిక్షణ తరగతులను పకడ్బందీగా నిర్వహించాలి**

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా జూన్18(మీడియా టుడే)**
ఎన్నికల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమానికి అధికారులు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని, ఎస్.ఐ.ఆర్ నిర్వహణలో బూత్ లెవల్ ఆఫీసర్లు, బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర కీలకంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం ఎస్.ఐ.ఆర్ నిర్వహణ, బి.ఎల్.ఓలు, బి.ఎల్.ఏల శిక్షణ తరగతుల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చేపట్టనున్న ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు బూత్ లెవల్ ఆఫీసర్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైనదని, ప్రతి ఓటరుకు సరైన నమోదు, మార్పులు, సవరణలు ఖచ్చితంగా జరిగేలా అధికారులు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితాలో పొరపాట్లు లేకుండా, డూప్లికేట్ నమోదులను గుర్తించి, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించేలా బి.ఎల్.ఓలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 19వ తేదీ శుక్రవారం ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్ మండలాల వారికి ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో, గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల వారికి పి.ఎస్.ఆర్ గార్డెన్, గోవిందరావుపేటలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. 20వ తేదీ శనివారం ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట మండలాల వారికి ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్‌లో, 22వ తేదీ సోమవారం కొత్తగూడ, గంగారం మండలాల వారికి కొత్తగూడ రైతు వేదికలో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, పేరు, చిరునామా మార్పులు, డూప్లికేట్ నమోదుల గుర్తింపు, అభ్యంతరాల పరిశీలన, ఎన్నికల నిబంధనలు తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ వివరించారు. మండలాల పరిధిలోని బి.ఎల్.ఓలు, బి.ఎల్.ఏలకు ముందస్తు సమాచారం అందించి, శిక్షణ తరగతులను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ములుగు నియోజకవర్గ పరిధిలోని 303 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ప్రతి కేంద్రానికి బి.ఎల్.ఓలు, సంబంధిత సూపర్వైజర్ల పేర్లు, సంప్రదింపు వివరాలను జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం, ఈ.ఆర్.ఓ కార్యాలయ నోటీస్ బోర్డుల ద్వారా, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వారీగా పోలింగ్ స్టేషన్ నంబర్, పేరు, సంబంధిత బి.ఎల్.ఓ పేరు, మొబైల్ నంబర్, బి.ఎల్.ఓ సూపర్వైజర్ పేరు, మొబైల్ నంబర్ వివరాలను ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలకు అవసరమైన సేవలు, మార్గదర్శకత్వం అందించడంలో బి.ఎల్.ఓలు కీలకంగా వ్యవహరించాలని, పారదర్శకత, ఖచ్చితత్వం, ప్రజల భాగస్వామ్యంతో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్ మహేందర్ జి, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కృష్ణవేణి, అన్ని మండలాల తహసీల్దార్లు సంబంధిత అధికారులు, ఎన్నికల సూపరింటెంట్ సలీం, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ నితీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నిఘా నీడలో ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామం

**డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరి సహకారం అవసరం**

**రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలి: జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్18**
ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామంలో "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 11 సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యత, డ్రగ్స్,గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు,రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..."నేను సైతం" కార్యక్రమంలో భాగంగా ప్రజల సహకారంతో జిల్లాలో కొత్త సీసీ కెమెరాల ఏర్పాటు కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపు, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఆధునిక సాంకేతికతతో నేరాలను అరికట్టి నిందితులపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.




**డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కృషి.**
జిల్లాలో డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు చేపడుతూ, యువతను మత్తు పదార్థాల దుష్ప్రభావాల నుంచి రక్షించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. డ్రగ్స్ రహిత జిల్లాగా రాజన్న సిరిసిల్లను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ లేదా గంజాయి విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

**రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలి**
ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణిచాలని ప్రజలకు సూచించారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిచమన్నారు. కోరుట్లపేట గ్రామంలో ఒక రోడ్డు ప్రమాదం జరగకపోవడం కోరుట్లపేట గ్రామ ప్రజల అవగాహనకు నిదర్శనంగా నిలిచిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని,పరిమితి కి మించిన వేగంతో వాహనాలు నడపవద్దని ,రాంగ్ రూట్‌లో ప్రయాణించవద్దన్నారు. ఈ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్,ఎస్.ఐ రాహుల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జ్యోతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 80 కిలోల గంజాయి పట్టివేత

**- ఇద్దరు అరెస్ట్, వాహనం స్వాధీనం**




**మణుగూరు ,జూన్ 18( మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం తోగ్గుడెం వద్ద పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. భద్రాచలం నుంచి ఒడిశాకు స్కార్పియో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 80 కిలోల గంజాయిని పట్టుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి తెలిపారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు తోగ్గుడెం వద్ద ప్రత్యేక తనిఖీలు చేపట్టగా అనుమానాస్పదంగా వెళ్తున్న స్కార్పియో వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనంలో 80 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. దీంతో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన సురేంద్ర సింగ్, ధర్మేంద్ర కుమార్‌లను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయితో పాటు వాహనాన్ని పోలీసులు సీజ్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి న్యాయస్థానం ముందు హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ రవీందర్ రెడ్డి వెల్లడించారు. గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌లో సీఐ నాగబాబు, ఎస్సైలు నాగేష్ కుమార్, రవూఫ్, హెడ్ కానిస్టేబుల్ దామోదర్, కానిస్టేబుల్ మురారి పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో మహిళా సంఘాల వివో భవనాలకు శంకుస్థాపన

**మంత్రి సీతక్క ప్రత్యేక కృషి**



**ములుగు జిల్లా ఏటూరునాగారంమండలం జూన్ 18(మీడియా టుడే)**
రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా అడుగులు వేస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఏటూరునాగారంలో మహిళా సంఘాల కోసం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న వివో (వూ) భవనాల నిర్మాణానికి గురువారం స్థానిక నాయకులు భూమి పూజ చేసి, శంకుస్థాపన నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా ఆత్మ చైర్మన్ చిటమట రఘు ఆధ్వర్యంలో నాయకులు, మహిళలు కలిసి సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలను పూర్తి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ, కృషితో మహిళా సంఘాలకు సొంత భవనాల కల నేడు సాకారమవుతోందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ వివో భవనాల నిర్మాణం ద్వారా మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. మహిళల ఆర్థిక ఎదుగుదలకు, సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, యువజన, మహిళా విభాగాల ప్రతినిధులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో జి.సుప్రియకు పీహెచ్.డీ.



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 18 :**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని జి. సుప్రియ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'పర్యావరణ, జీవసంబంధ అనువర్తనాల కోసం హైబ్రిడ్ లోహ నానోకాంపోజిట్ల జీవసంశ్లేషణ'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ కె. ఫణి రాజా, సహ-పర్యవేక్షకుడు డాక్టర్ పి.వి.నాగేంద్ర కుమార్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ కుమారి చేసిన డాక్టరల్ పరిశోధన, ముఖ్యమైన పర్యావరణ, బయోమెడికల్ అనువర్తనాలు కలిగిన అధునాతన మెటల్ నానోకాంపొజిట్ల గ్రీన్ సింథసిస్ పై దృష్టి సారించినట్టు వారు వివరించారు. ఈ అధ్యయనం మెరుగైన ఫోటోకాటలిక్, యాంటీ బాక్టీరియల్, ఎలక్ట్రోకెమికల్, సెన్సింగ్ లక్షణాలను ప్రదర్శించినట్టు తెలిపారు. సుస్థిర సాంకేతిక పరిష్కారాల కోసం పర్యావరణ అనుకూల నానోపదార్థాల సామర్థ్యాన్ని ఇది నొక్కి చెబుతోందన్నారు. డాక్టర్ సుప్రియ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సొంత నిధులతో దేవాలయాలు

**నియోజకవర్గ వ్యాప్తంగా భక్తి భావం పెంపొందిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**

**పటాన్ చెరు సింఫనీ కాలనీలో రామాలయం, శివాలయం, అమ్మవారి దేవాలయం, బండల మల్లన్న దేవాలయం ఆవరణలో చౌడమ్మ దేవాలయం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలకు శంకుస్థాపన..**


**సొంత నిధుల కేటాయింపు..**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 18 :**
పటాన్ చెరు నియోజకవర్గంలోని జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని సింఫనీ కాలనీలో గురువారం ఉదయం శివాలయం, రామాలయం, అమ్మవారి దేవాలయాల నిర్మాణాలకు భూమి పూజలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నిర్వహించారు. అనంతరం బండల మల్లన్న దేవాలయం ఆవరణలో చౌడమ్మ దేవాలయం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి.. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నూతన దేవాలయాలు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు సొంత నిధులు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలలో ఆధ్యాత్మిక భావం పెంపొందించడంలో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గం వ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మిస్తూ పరమత సహనాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, చంద్రశేఖర్, మల్లేష్ యాదవ్, సుధాకర్, విజయ్, వెంకటేష్, ధనరాజ్ గౌడ్, రాజు, నాగమల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

## నీలం మధు ముదిరాజ్ - తెల్లాపూర్ శ్రీ విజయదుర్గా పెద్దమ్మ తల్లి ఆలయంలో నవగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



**తెల్లాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 18 :** నూతన దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని, ఆధ్యాత్మికత తో మానసిక ప్రశాంతత లభిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.గురువారం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని జ్యోతిరావుపూలే కాలనీలో వెలసిన శ్రీ విజయదుర్గా పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శ్రీ శివ పంచాయతన సహిత నవగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ గారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది.జూన్ 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు వేద పండితుల ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ముగింపు వేడుకల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, పూర్ణాహుతి కార్యక్రమాలలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని, స్వామి వారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ భక్తిభావం అనేది మనుషులలో మానసిక ప్రశాంతతను, సానుకూల శక్తిని నింపుతుందని పేర్కొన్నారు. గ్రామంలో ఇలాంటి దైవ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ఆకాంక్షించారు. ఇంతటి అద్భుతమైన ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని విజయవంతం చేసిన ఫౌండర్స్ కొల్లూరి అమృత సత్యయ్య దంపతులకు, భరత్, ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భగవంతుని కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ప్రార్థించారు ఈ కార్యక్రమంలో చిన్న శ్రీశైలం యాదవ్, మాజీ కార్పొరేటర్ పుష్పనాగేష్ యాదవ్, సీనియర్ నాయకులు పార్టీ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, డాకూర్ రామ్ మోహన్ రెడ్డి, లింగం, మధుసూదన్, రవి చారి, పాండు, బాబు గౌడ్, ఐలేష్ యాదవ్, ధరణి రాజు, రాజేష్, లక్ష్మణ్, కాంగ్రెస్ శ్రేణులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం టెండర్ల ప్రక్రియ ఖరారు

**మీడియా టుడే వలిగొండ జూన్ : 18**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో గురువారం రోజు దేవస్థానశీ గుట్టపైన 2026 - 27 సంవత్సరమునకు గాను (1 సంవత్సర కాలమునకు) నిర్వహించిన వివిధ టెండర్స్ ఫోటో స్టూడియో నిర్వహించుకొను హక్కు రూ. 83,000 /- నరేష్, మోత్కూర్ (గత సం. 75,000/-), కొబ్బరికాయలు అమ్ముకొనుహక్కు రూ.16,66,661/- సిద్దార్థ , వేములవాడ (గత సం. 9,50,000), తలనీలాలు సమకూర్చుకొను హక్కు రూ. 15,30,000/- బొజ్జ శ్రీనివాస్ ,హైదరాబాద్ (గత సం. 13,90,000/-) వెంకటాపురం, అర్రూర్ వైపు గల రేకుల షెడ్స్, వసతి గదుల నిర్వహణ రూ. 1,37,777/- సాయిలు (గత సం. 1,25,000/-), కూల్డ్రింక్స్ ఢ హోటల్ నిర్వహణ హక్కు రూ. 2,93,000/- జక్కల శ్రీను (గత సం. 2,65,000/-) లకు టెండర్ ఖరారు చేయనైనది. శ్రీ సత్యనారాయణస్వామి వ్రత సామాగ్రి హక్కు, బొమ్మలు, క్యాసెట్లు ఢమణిహారం అమ్ముకొను హక్కు, వాహన పూజా సామాగ్రి అమ్ముకోను హక్కు, వాహనముల టోల్ గేట్ (మేకలబండ వద్ద) వసూలు





చేసుకొనుహక్కు, కొబ్బరి చిప్పలు సేకరించుకొను హక్కు, పూలు, పూల దండలు అమ్ముకొను హక్కు, దేవస్థానం యందు ఇనుప సామాగ్రి సేకరించుకొను హక్కు టెండర్స్ వాయిదా వేయడమైనదని కార్యనిర్వహణాధికారి కొత్తపల్లి వెంకటయ్య ఒక ప్రకటనలో తెలియచేశారు. సహాయ కమీషనర్, దేవాదాయ శాఖ, నల్లగొండ చే డిప్యూట్ చేయబడిన నరేందర్ రెడ్డి కార్యనిర్వహణాధికారి, లింగ బసవేశ్వర స్వామి దేవాలయం పడమటి సోమారం పర్యవేక్షణలో నిర్వహించడమైనది. ఇట్టి టెండర్స్ లో వెంకటాపురం గ్రామ సర్పంచ్ కళమ్మ యాదయ్య, అర్రూర్ గ్రామ సర్పంచ్ ముత్యాలు , గ్రామపెద్దలు, టెండర్ దారులు పాల్గొన్నారు. వాయిదా వేయబడిన టెండర్స్ నిర్వహణ వివరములను త్వరలో తెలియజేయబడును. ఆలయ కార్య నిర్వహణ అధికారి కొంపల్లి వెంకటయ్య తెలిపారు.

# రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**రైతులు యూరియా యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలి -మెదక్ జిల్లాలో యూరియా కొరత లేదు కలెక్టర్**

**యూరియా కోసం రైతులు భారీ క్యూ లైన్లు కట్టవలసిన అవసరం లేదు**

**ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్స్ మరియు మార్క్ ఫెడ్ లో 6,300 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టార్ట్ కలదు**

**ప్రతి మండలంలో రెండు మూడు డీలర్ పాయింట్లు వద్ద యూరియా స్టాక్ అందుబాటులో ఉంచుతున్నాం**

**రైతులకు నాణ్యమైన సేవలందించాలి**

**నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**పారదర్శక సేవలతో రైతుల విశ్వాసం పొందాలి - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 18**

రైతులు యూరియా యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలని, జిల్లాలో యూరియా కొరత లేదని, ప్రస్తుతం 6300 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో కలదని రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం ఒక ప్రకటన ద్వారా స్పష్టం చేశారు.మెదక్ జిల్లాలో యూరియా సరఫరా విషయంపై కలెక్టర్ మాట్లాడుతూ యూరియా కోసం యాప్ రూపొందించడం జరిగిందని రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను బుక్ చేసుకుని సమయానికి అనుగుణంగా డీలర్స్ దగ్గరకు వెళ్లి అవసరానికి అనుగుణంగా యూరియా తీసుకువచ్చున్నారు. యూరియా కోసం రైతులు భారీ క్యూ లైన్లు కట్టవలసిన అవసరం లేదని ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్స్, మార్క్ ఫెడ్ లో 6,300 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టార్ట్ కలదనీ ప్రతి మండలంలో రెండు మూడు డీలర్ పాయింట్లు వద్ద యూరియా స్టాక్ అందుబాటులో ఉంచుతున్నాం అని వివరించారు. రైతులు సమన్వయం పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా రైతు సేవ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఐకేపీ రైతు సేవా కేంద్రంలో విక్రయించే ఎరువులు, విత్తనాలు, పురుగుమందులకు సంబంధించిన లైసెన్సులను దుకాణంలో స్పష్టంగా కనిపించే విధంగా భద్రంగా ప్రదర్శించాలని ఆదేశించారు.రైతులు కొనుగోలు చేసే వ్యవసాయ ఇన్‌పుట్‌లపై పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులకు ఎలాంటి నష్టాలు కలగకుండా నాణ్యమైన విత్తనాలు, ప్రమాణాలకు అనుగుణమైన ఎరువులు, పురుగుమందులను మాత్రమే విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.నకిలీ (లేదా) నాసిరకం ఉత్పత్తులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలు అందించాలన్నారు.వ్యవసాయ రంగ అభివృద్ధిలో రైతు సేవా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రైతులకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెంపునకు తోడ్పడాలని కలెక్టర్ సూచించారు.

## "వార్షిక తనిఖీలలో " భాగంగా పెద్దమందడి

# పోలీస్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,ఐపీఎస్

**ప్రజలకు న్యాయం పోలీసులకు బాధ్యత బాధితుల్లో భరోసా పెంచేలా సేవలందించాలి**

**రోడ్డు ప్రమాదాల నివారణ, అసాంఘిక కార్యకలాపాలపై అప్రమత్తంగా వ్యవహరించాలి**

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి**



**పెద్దమందడి జూన్ -18:** గంజాయి, మట్కా, పేకాటపై కఠిన నిఘా ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలిపోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడు పోలీసు శాఖ తనకు అండగా ఉందనే నమ్మకంతో తిరిగి వెళ్లాలి. బాధితులకు న్యాయం చేయడం, ప్రజలకు భద్రత కల్పించడం, నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం ప్రతి పోలీసు అధికారికి ప్రధాన బాధ్యతని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., గారు అన్నారు గురువారం రోజు వనపర్తి జిల్లా పరిధిలోని పెద్దమందడి పోలీస్టేషన్ " వార్షిక తనిఖీలలో " భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి,ఐపీఎస్ గారు సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీస్టేషన్ చేరుకున్న ఎస్పీ గారికి పోలీసు అధికారులు పూల మొక్కలందజేసి స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను పెద్దమందడి ఎస్సై,జలంధర్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...పెద్దమందడి పోలీస్టేషన్ పరిధిలో గంజాయి, మట్కా, పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు. ముఖ్యంగా కేసుల దర్యాప్తునందు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరైన సమయంలో దర్యాప్తు చేసి కోర్టుల నందు చార్జిషీటు దాఖలు చేసినప్పుడు బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీసు సిబ్బంది మాట్లాడుతూ పోలీసుశాఖ అందించిన కిట్ ఆర్టికల్స్ ను పరిశీలించి వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే సిబంది నిర్వహిస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయ అని తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలనని స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయి అడిగి తెలుసుకొని గ్రామ పోలీస్ అధికారులు గ్రామాలను పూర్తిగా సమాచారం సేకరించి నేరాలు నిర్మూలించాలని తెలిపారు.విలేజ్ పోలీసు అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, గ్రామ పెద్దలు, యువతతో సత్సంబంధాలు కొనసాగిస్తూ శాంతిభద్రతలకు సంబంధించిన ముందస్తు సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ హిస్టరీ షీటర్ల వివరాలను పరిశీలిస్తూ, వాటిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. పగలు, రాత్రి బీట్ విధులలో భాగంగా అనుమానిత వ్యక్తుల వేలిముద్రలను పాపిలాన్ డివైస్ ద్వారా తనిఖీ చేసి, పాత నేరస్తులను గుర్తించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్-2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ పోర్టల్, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయి పట్టు సాధించి, నేరాల నియంత్రణలో సమర్థవంతంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ రికార్డులైన పార్ట్-1 నుండి పార్ట్-5 వరకు ఎలాంటి పెండింగ్ లేకుండా సీసీటీఎన్ఎస్-2.0లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే సిబ్బందికి వర్టికల్ వారీగా విధులు కేటాయించాలని ఎస్సైకి సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని, అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న గ్రామాలలో రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ, మారుతున్న సమాజానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, సిబ్బంది ప్రతి ఒక్కరూ అన్ని రకాల విధులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రస్తుతం నేర్చుకుంటున్న పనితీరు మీ సేవా కాలమంతా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించినప్పుడే పోలీస్ శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. డ్యూటీ పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచిస్తూ, హెల్మెట్ ధరించని సిబ్బందిని విధుల్లోకి అనుమతించకూడదని అధికారులకు సూచించారు.పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం పెద్దమందడి ఎస్సై,జలంధర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎస్పీ గారు పోలీస్ స్టేషన్లో అధికారుల సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టును ప్రారంభించి పాఠశాల విద్యార్థులతో వాలీబాల్ ఆడారు ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, గిరిబాబు ,కొత్తకోట సీఐ,రాంబాబు , పెద్దమందడి ఎస్సై,జలంధర్ రెడ్డి , డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ (బి)లో భక్తిశ్రద్ధలతో శ్రీ దుర్గమ్మ ఆలయ గడప పెట్టు కార్యక్రమం

**జగదేవ్ పూర్ : జూన్ 18,(మీడియా టుడే)**



జగదేవపూర్ మండలం వెంకటాపూర్ (బి) గ్రామంలో నూతనంగా నిర్మితమవుతున్న శ్రీ దుర్గమ్మ దేవాలయ గడప పెట్టు కార్యక్రమం గురువారం ఉదయం గ్రామస్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ మాట్లాడుతూ అమ్మవారి కటాక్షంతో గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాబు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గడప పెట్టు మహోత్సవంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# హెచ్ఎంటీ నగర్ చెరువు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే బండారి

## - ఇందిరానగర్‌కు అనుసంధాన మార్గం ఏర్పాటు

**ఉప్పల్, జూన్ 18 (మీడియా టుడే ప్రతినిధి):**



హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. రూ.37.50 కోట్ల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.చెరువు సుందరీకరణ పనుల సమయంలో భారీ యంత్రాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, హెచ్ఎంటీ నగర్ చెరువు కట్ట నుంచి ఇందిరానగర్ చెరువు కట్ట వరకు రాకపోకల కోసం రోడ్డు మార్గాన్ని వినియోగించాల్సి రావడంతో పనుల్లో ఆలస్యం జరుగుతోందని తెలిపారు. దీనికి పరిష్కారంగా ఎస్టీపీ పక్క నుంచి హెచ్ఎంటీ నగర్, ఇందిరానగర్ ప్రాంతాలను కలిపేలా ప్రత్యేక మార్గం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్, మేకల ముత్యంరెడ్డి, విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, రామచందర్, నరసింహా, రఫీక్, శ్రీనివాస్, యూసుఫ్, మక్బూల్, పెంటయ్య, రోహిత్, శివ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ పేరుతో ఫేక్ వాట్సాప్ సందేశాలు అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

**ములుగు కలెక్టరేట్ జూన్18(మీడియా టుడే)**



ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పేరుతో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు వాట్సాప్ ద్వారా ఫేక్ మెసేజ్‌లు పంపుతూ అధికారులను సంప్రదించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఇటువంటి నకిలీ సందేశాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దని జిల్లా కలెక్టర్ సూచించారు.జిల్లా కలెక్టర్ అధికారిక సమాచార వ్యవహారాలు కేవలం అధికారిక మార్గాల ద్వారానే జరుగుతాయని స్పష్టం చేశారు.తెలియని నంబర్ల నుంచి, జిల్లా కలెక్టర్ పేరు, ఫోటో, ఇతర వివరాలు ఉపయోగించి వచ్చే సందేశాలను నమ్మకుండా వెంటనే తమ దృష్టికి,స్థానిక పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండి, సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పంపిణీ




**నడిగూడెం, జూన్ 18(మీడియా టుడే)-;**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామాపురం నడిగూడెం మండలం నందు విద్యార్థిని విద్యార్థులకు ఆశాజ్యోతి ఫౌండేషన్ వారు నోటు పుస్తకాలు మరియు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాజ ఉపేందర్ రావు మరియు ఫౌండేషన్ నుండి వెలిగేటి సుధాకర్ , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హాజరైనారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యం కొరకు ఆశాజ్యోతి ఫౌండేషన్ వారు దాతృత్వం ప్రదర్శించినందుకు ఫౌండేషన్ సభ్యులు అయినటువంటి కరుణాకర్ గారికి మరియు మిగిలిన ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపినారు

# అమ్మ మాట- అంగన్వాడి బాట కార్యక్రమం



**నడిగూడెం, జూన్ 18(మీడియా టుడే)-:**

బృందావనపురం గ్రామం అంగన్వాడి కేంద్రం-1 నందు అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం మరియు యూనిఫాం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి కంభంపాటి సరిత అంగన్వాడి సూపర్వైజర్ శ్రీమతి సరిత , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వీ.పద్మావతి గారు, ఉపాధ్యాయులు వీ. సురేష్, అంగన్వాడి టీచర్ ఖ.వినయ్ కుమారి, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ నాయకుల అరెస్టు

నడిగూడెం, జూన్ 18(మీడియా టుడే)–;



పెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలని కోరుతూ గురువారం సీఎం క్యాంపు కార్యాలయాశీ ముట్టడికి బయలుదేరుతున్న టిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులను మండల విద్యార్థి విభాగ నాయకుడు మేకల వీరబాబు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులకు పెండింగ్ స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్మెంట్స్ విడుదల చేయాలని, లేని పక్షంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగ ఆధ్వర్యంలో రాస్తారోకోలు ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. టిఆర్ఎస్ నాయకులకు అరెస్టులు కొత్తేమీ కాదని, అన్నారు. అరెస్ట్ అయిన వారిలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి శీను, నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు భువనగిరి ఉపేందర్, మైనార్టీ సెల్ నాయకులు ఎస్కే జలీల్, ఎండి రఫీ, నాయకులు శ్రీరాముల శేషు బడుగుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# వీధి కుక్కల నివారణ కు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

**-గొర్ల కాపరి కుటుంబాన్ని ఆదుకోవాలి**

**-జి ఎం పి ఎస్ జిల్లా కార్యదర్శి దయ్యాల నరసింహ**

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్18:**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో గురువారం అర్ధరాత్రి సమయంలో రాసాల ఐలయ్యకి ఉన్న 12 గొర్రెల మేకలను 10 గోర్లను దాడి చేసి చంపేయడం జరిగిందన్నారు. గురువారం గొర్రెల మందనుసందర్శించారు. ఈ సందర్భంగా గొర్రెల మేకల పెంపకదారుల యాదాద్రి జిల్లా జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి దయ్యాల నరసింహ మాట్లాడుతూ యాదాద్రి జిల్లావ్యాప్తంగా రోజు ఏదో ఒకచోట కుక్కల దాడిలో గొర్రెలు చనిపోతున్నాయి అని,గొర్రెల,మేకల పెంపకదారులు లక్షలాది రూపాయలు నష్టపోతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం కుక్కలను నివారణ చర్యలు చేపట్టాలని, గొర్రెలకు మేకలకు ఉచితంగా ప్రభుత్వమే ఇన్సూరెన్స్ లు చేయించి,గొర్రెల కాపరులను ఆదుకోవాలని కోరారు. గొర్రెల మేకల పెంపదాలకు ప్రభుత్వ భూములలో ఉచితంగా షెడ్లను నిర్మించాలని తక్షణమే ప్రభుత్వం గొర్రెలకు ఇన్సూరెన్స్ లు ప్రారంభించి గొర్ల కాపల కుటుంబాలను ఆదుకోవాలని నరసింహ అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు రాసాల బాల మల్లయ్య,జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మధ్య పురం బాల్ నర్సయ్య,నరాల చంద్రయ్య,రాసాల దేవేందర్,బింగి నరసింహ,గొర్ల ఆంజనేయులు రాసాల నరసింహ, రాసాల భాగ్యరాజు, చిక్కుల స్వామిలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులముందస్తు అరెస్టు

మీడియా టుడే గరిడేపల్లి జూన్ 18:




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ముట్టడికి బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని గరిడేపల్లి మండల బీఆర్ఎస్వీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు గురువారం ముందస్తుగా నిర్బంధించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారంలో విఫలమైందని ఆరోపించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, నిరుద్యోగ యువత సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తే ముందస్తు నిర్బంధాలు చేయడం సరికాదన్నారు. ఇలాంటి చర్యలతో తమ ఉద్యమాలను అణచివేయలేరని, విద్యార్థులు మరియు నిరుద్యోగుల హక్కుల కోసం బీఆర్ఎస్వీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెండెం వెంకటరాములు, పెండెం సుందరయ్య, అమర్ గాని వెంకన్న మచ్చ వేణు, పగిళ్ల నాగరాజు, పగిళ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చుల కోసం రూ.2 లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే బండారి


మల్లాపూర్, జూన్ 18 (మీడియా టుడే ప్రతినిధి):



మల్లాపూర్ డివిజన్ ఎస్సీ నగర్ కాలనీకి చెందిన చిలుముల శ్రీనివాస్ రెడ్డికి వైద్య చికిత్స నిమిత్తం రూ.2 లక్షల ఎల్ఓసీ లెటర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందజేశారు. గురువారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నిమ్స్ ఆసుపత్రిలో వైద్య ఖర్చుల కోసం ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పీ జానకి షర్మిల

**జీబఅవ 18: నిర్మల్: మీడియా టుడే**



న్యాయ సంబంధిత సమస్యలను త్వరగా పరిష్కరించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలనీ ఎస్పీ జానకి షర్మిల సూచించారు. ఈ నెల 20 తారీకు న నిర్వహించనున్న జాతీయ రెండవ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు త్వరితగతిన న్యాయం అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం నుండి జిల్లాలోని పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# బీఆర్ఎస్ నాయకుల అరెస్టులు దుర్మార్గమైన చర్య

**ప్రతిపక్షాలపై కాకుండా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి.**

**లాఠీలు, తూటాలు, అరెస్టులకు భయపడేది కాదు బీఆర్ఎస్ పార్టీ.**

**పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు.**

**మీ జిల్లా మీడియా టుడే జూన్ 18**

మెదక్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు తెల్లవారుజామున 5 గంటల నుంచే ముందస్తుగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు విమర్శించారు. ఈ సందర్భంగా మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి కారణం చెప్పకుండా ఉదయం నుంచే పలువురు బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారని తెలిపారు. అనంతరం సీఎం నివాసం ముట్టడి చేసే అవకాశముందని భావించి ముందస్తు అరెస్టులు చేసినట్లు పోలీసులు చెప్పారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి అరెస్టులు కొత్త కాదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో అరెస్టులు, లాఠీచార్జీలు, కేసులు, తూటాలను ఎదుర్కొంటూ ప్రజల కోసం పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. లాఠీలు, తూటాలు, అరెస్టులకు తమ పార్టీ నాయకులు భయపడరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా




చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, ప్రతిపక్ష నాయ కులపై దృష్టి సారించడం సరికాదని విమర్శించారు. రెస్టులతో బీఆర్ఎస్ నాయకులను భయభ్రాంతులకు గురి చేయలేరని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు ప్రజల పక్షాన పార్టీ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కోకన్వీనర్ గడ్డమీద. కృష్ణ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి ఉదయ్ కుమార్, దీపక్ కుమార్, జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం, నాయకులు ప్రభు రెడ్డి, ఇందాద్ సాయి తదితరులు ఉన్నారు.

# గణపసముద్రం రిజర్వాయర్ భూ సేకరణకు గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి చర్చల కమిటీ సమావేశం



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి.రమేష్ రెడ్డి జూన్ 18**

గణపసముద్రం రిజర్వాయర్ భూ సేకరణకు సంబంధించి రైతుల అభిప్రాయాలను తెలుసుకోవడం కోసమే జిల్లా స్థాయి చర్చల కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నామని, రైతుల విన్నపాలను ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గణపసముద్రం రిజర్వాయర్ భూ సేకరణ అంశంపై సంబంధిత గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి చర్చల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రిజర్వాయర్ పరిధిలోని 164 ఎకరాల భూముల రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు భూ సేకరణ అంశానికి సంబంధించి తమ అభిప్రాయాలను అధికారుల ముందు వెల్లడించారు. గణప సముద్రం రిజర్వాయర్ నిర్మాణంలో సేకరించనున్న 164 ఎకరాలకు సంబంధించి భూములు చాలా విలువైనవని, ఈ భూములు తమ గ్రామ రైతులకు ఎంతో ముఖ్యమని, విలువైన పంటలు పండుతాయని తమ గోడును ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఈ భూములపై పూర్తిస్థాయిలో స్టడీ చేసి పరిహారం విషయంలో రైతులకు న్యాయబద్ధమైన నిర్ణయం తీసుకోవాలన్నారు. తామంతా కేవలం వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నామని, భూములు కోల్పోతే తమకు ఉపాధి కోల్పోయి రోడ్డున పడతామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పంటలు పండక వలసలు వెళ్లిన పరిస్థితులు ఉండేవని, ఇప్పుడు కొంత నీటి సౌకర్యం ఏర్పడి పంటలు బాగా పండుతున్నాయని, ఈ సమయంలో భూసేకరణ పేరుతో తమకు అన్యాయం చేయవద్దని కోరారు. ప్రభుత్వం తమకు ఎకరానికి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా రూ.12.50 లక్షలు కాకుండా, పెద్ద మొత్తంలో నష్టపరిహారం ఇవ్వాలని విన్నవించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గణపసముద్రం రిజర్వాయర్ భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోనున్న రైతుల అభిప్రాయ సేకరణ కోసమే ఈ జిల్లాస్థాయి చర్చల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో మార్కెట్ రేట్ల కు అనుగుణంగా ధరను నిర్ణయిస్తుందని తెలిపారు. రైతులు ఎవరూ కంగారు పడవద్దని, రైతులకు న్యాయం చేసేందుకే ప్రభుత్వం తరఫున తాము ఎప్పుడు ప్రయత్నిస్తామని తెలిపారు. సాటిల్ బండ్ విషయంలో సీఈ ల కమిటీ ఇచ్చిన నివేదికను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఎంత ఇవ్వవచ్చు అనేది త్వరలోనే నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే గ్రామానికి అధికారులు వచ్చి పరిహారం గురించి చెప్పడం జరుగుతుందని తెలియజేశారు. రైతుల విన్నపాన్ని ప్రభుత్వానికి నివేదించి న్యాయం చేసే దిశగా అడుగులు వేస్తామని తెలియజేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, నాయకులు సాయి చరణ్ రెడ్డి, సర్పంచి, నీటిపారుదల శాఖ సూపరిండెంట్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్, ఇతర రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఎంపీడీవో జి . జలంధర్ రెడ్డి

మీడియా టుడే. వలిగొండ జూన్ : 18



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నరసయ్య గూడెం లోతుకుంట గ్రామాలలో గురువారం రోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలందర్ రెడ్డి, డీఈ హౌసింగ్, ఏఈ హౌసింగ్ అధికారులు మరియు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులతో కలిసి లోతుకుంట, నర్సాయిగూడెం గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహ నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా గుడిసెల్లో నివసిస్తున్న లబ్ధిదారుల పరిస్థితిని ప్రత్యక్షంగా తెలుసుకుని, ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గృహ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, నిర్ణీత గడువులోపు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులను ప్రోత్సహించారు. ప్రభుత్వం పేదల గృహావసరాలను తీర్చేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని శాశ్వత గృహాలను నిర్మించుకోవాలని ఎంపీడీవో జలేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు మరియు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురం విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

**విద్య మూడో నేత్రం బొగ్గుల గోవర్ధన్ రెడ్డి**

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



ఎర్రుపాలెం మండలం పరిధిలోని వెంకటాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్య కార్యక్రమం స్థానిక సర్పంచి బొగ్గులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలను విద్యార్థులకు సర్పంచి చేతుల మీదుగా అందజేశారు. ఈ క్రమంలో మండల కెమిస్ట్ డగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నాటి సుధాకర్ రెడ్డి రూ.2000 విలువైన పలకలు, బలపాలు ,పెన్సిల్లు, నూతన విద్యార్థులకు వితరణగా అందజేశారు. పాఠశాల విద్యాభ్యాసం ప్రారంభిస్తున్న చిన్నారులకు స్వీట్లు అందించి శుభ ఆశీస్సులు తెలియజేస్తూ, విద్య అనేది మూడో నేత్రమని ఆ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెల్లంకి నాగరాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, వేముల వెంకటేశ్వరరావు, కొంపటి శ్రీను, మేకల రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# నూతన స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్



**జగిత్యాల మీడియా టుడే- జూన్ 18**

జగిత్యాల పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన దీక్ష మాంటోసారి స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గారు స్కూల్ యాజమాన్యానికి మరియు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు..

# కొప్పునూరు పెద్ద నట్టు భూములను అడ్డుకుంటాం బీఎస్పీ

**కొప్పునూరు ప్రజల 116 ఎకరాల భూములపై**

**భూసేకరణను అడ్డుకుంటాం:బి మునిస్వామి**

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి, జూన్ 18:**



బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో చిన్నంబావి మండల కేంద్రంలో కొప్పునూరు గ్రామ ప్రజల పేరుమీద ఉన్న 116 ఎకరాల భూమికి సంబంధించిన అంశంపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ మునిస్వామి మాట్లాడుతూ, గత 80 సంవత్సరాలుగా పెద్దనట్టు భూమి కొప్పునూరు గ్రామ ప్రజల పేరుమీద ఉందని తెలిపారు. అయితే నాలుగు సంవత్సరాల క్రితం కొంతమంది వ్యక్తులు రెవెన్యూ రికార్డులను ట్యాంపరింగ్ చేసి భూమిని తమ పేర్లపై ఉన్నట్లు తప్పుడు రికార్డులుసృష్టించారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై గ్రామ ప్రజలు నాలుగు సంవత్సరాలుగా పోరాటంచేస్తున్నప్పటికీ ఇప్పటివరకు బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం మంత్రి జూపల్లి కృష్ణారావు కొప్పునూరుకు సంబంధించిన 116 ఎకరాల భూమిలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు కోసం జీవో-99 విడుదల చేయడందురదృష్టకరమని పేర్కొన్నారు. బీఎస్పీ అభివృద్ధికి వ్యతిరేకం కాదని, నిజంగా ప్రాంత అభివృద్ధి లక్ష్యమైతే ప్రభుత్వ భూముల్లోనే పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయాలని సూచించారు. బికొప్పునూరు గ్రామంలో సెంటు భూమి కూడా లేని అనేక నిరుపేద కుటుంబాలు ఉన్నాయని, ప్రజల పేరుమీద ఉన్న ఈ భూమిని వారికి ఎకరం చొప్పున పంపిణీ చేయాలని బీఎస్పీ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలఅభిప్రాయాలను పక్కనబెట్టి భూసేకరణకు ప్రయత్నిస్తే బీఎస్పీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి అడ్డుకుంటామని హెచ్చరించారు. బిమంత్రి జూపల్లి కృష్ణారావు తన కేబినెట్ హోదాను ఉపయోగించి ముందుగా రికార్డులను మార్చిన వారిపై విచారణ జరిపించి,బాధ్యులను అరెస్ట్ చేయించి జైలుకు పంపే చర్యలు తీసుకోవాలని మునిస్వామి డిమాండ్ చేశారు. బిఈ సమావేశంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కేతపల్లి అంజి, కోశాధికారి ప్రశాంత్, సీనియర్ నాయకులు విధాత,మధు,పెంట్లవెల్లి మండలాధ్యక్షుడు బంకలి లక్ష్మణ్, మధుబాబు, కిరణ్ , ప్రకాష్,జస్వంత్ ,తదితరులు పాల్గొన్నారు.

# తాటి నరేష్ నేత నూతన ఇందిరమ్మ ఇంట్లోకి ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ కట్టేకోల సుశీల హనుమంత్ గౌడ్

**మీడియా టుడే, జూన్18/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలం కొరటికల్ గ్రామం గురువారం రోజు నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ కట్టేకోల సుశీల హనుమంత్ గౌడ్. కొరటికల్ గ్రామానికి చెందిన తాటి నరేష్ నేత ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి రిబ్బన్ కట్ చేసిన సర్పంచ్ కట్టెకోల సుశీల హనుమంతు గౌడ్,ఉప సర్పంచ్ మామిడి నర్సిరెడ్డి,పాల సంఘం చైర్మన్ కందటి దశరథ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందటి అనంతరెడ్డి,బొడిగె వెంకటయ్య గౌడ్,శ్రీరాముల భవనా ఋషి,జక్క రాఘవరెడ్డి, పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, శ్రీరాముల లక్ష్మీనారాయణ, శ్రీరాముల లింగయ్య,తాటి నరేష్, కట్టెకోల మత్స్యగిరి,శ్రీరాముల సత్యనారాయణ,దత్తు శ్రీరాముల వెంకటేష్,వార్డు మెంబర్లు శ్రీరాముల లావణ్య,మబ్బు రామనరసమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు ఐఎంఏ జాగిత్యాల సంకల్పం

## యాంటీ డ్రగ్స్ 3కే రన్‌కు ఎస్పీ అశోక్ కుమార్ మద్దతు



**జాగిత్యాల మీడియా టుడే - జూన్ 18**

మాదకద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తుకు, సమాజ శ్రేయస్సుకు పెను ముప్పుగా మారుతున్న నేపథ్యంలో, సమాజంలో అవగాహన పెంపొందించేందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జాగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 26న నిర్వహించనున్న "యాంటీ డ్రగ్స్ 3కే రన్" కార్యక్రమానికి జిల్లా పోలీసు యంత్రాంగం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా ఐఎంఏ జాగిత్యాల అధ్యక్షులు డా. గుడూరి హేమంత్, గౌరవ కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస రెడ్డి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి యాంటీ డ్రగ్స్ 3కే రన్‌కు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ రన్‌లో పాల్గొనే వారికి ప్రత్యేకంగా రూపొందించిన టీ-షర్ట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన జాతీయ ప్రాధాన్య అంశమని, ఈ దిశగా ఐఎంఏ జాగిత్యాల చేపట్టిన అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు. జాగిత్యాల పట్టణం మరియు జిల్లా ప్రజలందరూ ఈ 3కే రన్‌లో పాల్గొని, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జాగిత్యాల కోశాధికారి డా. కోటగిరి సుధీర్ కుమార్, డా. గడ్డం వేణుగోపాల్ రెడ్డి, చింతా రమేష్ తదితరులు పాల్గొన్నారు. "లివ్ స్ట్రాంగ్ -- స్టే ఫ్రీ -- సే నో టు డ్రగ్స్" అనే నినాదంతో నిర్వహించనున్న ఈ యాంటీ డ్రగ్స్ 3కే రన్ యువతలో ఆరోగ్యకర జీవనశైలిపై చైతన్యం కల్పించడంతో పాటు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై విస్తృత అవగాహన పెంపొందించనుంది.

# ఆలేరులోని బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ సందర్శించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏ భాస్కర్ రావు



**మీడియా టుడే, జూన్18/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (ఆర్వీఆర్వీస్కూల్) నందు జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏ.భాస్కర్ రావుతో కలిసి విద్యార్థులకు అందిస్తున్న బోజనాన్ని ఇతర సౌకర్యాలను పరిశీలించటం జరిగింది. విద్యార్థులకు మంచి భోజనము అందించాలని, మెరుగైన సదుపాయాలను అందించాలని ప్రిన్సిపాల్ కి తెలియజేయడం జరిగింది. అనంతరం చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్ అడిషనల్ కలెక్టర్ ఏ భాస్కర్ రావుని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ బి.జగన్ మోహన్, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకు రావాలి

**అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రయివేటు పాఠశాల ల మీద చర్యలు తీసుకోవాలి**

**ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్**



**మీడియా టుడే, జూన్18/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గురువారం రోజున ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంఈఓ ఎర్ర లక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని అలాగే ఆలేరు మండల మరియు పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల్లో అడ్మిషన్స్, బస్సు,పుస్తకాలు,యూనిఫాం పేర్లతో అధిక ఫీజులు తీసుకుంటున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రతి విద్య సంస్థ ఫీజు నిర్మాణాన్ని ప్రభుత్వ పర్యవేక్షణలో అమలు చేయాలని ఫీజుల భారం వల్ల విద్యార్థులు చదువు మానేయకుండా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మద్దెల సాయి గణేష్,సభ్యులు సాయిని కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన ఆరేగూడెం గ్రామ శాఖ ఎన్నిక



**మీడియా టుడే, జూన్18/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ఆరెగూడెం గ్రామం గురువారం రోజు కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు నూతన గ్రామ శాఖలను నియమించాలని మండల శాఖకు ఆదేశించగా గురువారం రోజు మండల అధ్యక్షులు గంగాపురం మల్లేశం ఆధ్వర్యంలో నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కార్యకర్తల అభిప్రాయం మేరకు అందరు ఏకగ్రీవమై కొల్లూరి హరిబాబుని గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధనకార్యదర్శి నెమ్మని సుబ్రమణ్యం,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు,జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ మరబోయిన్ సిద్దులు,మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూకంటి మధు,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రయ్య,కొల్లూరి ఆంజనేయులు ,పెరబోయిన కార్తీక్,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యూఐ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

### పారదర్శక ఓటరు జాబితా కోసం ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన

# ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి

## కలెక్టర్ ప్రతిమాసింగ్ సూచించారు.



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 18**

ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్న ఎస్.ఐ.ఆర్ సర్వేను పురస్కరించుకుని మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్ ప్రోగ్రాం పై బిఎల్ఓ లకు బిఎల్ఎ లకు బి ఎల్ ఓ సూపర్వైజర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గురువారం గ్రామీణ నియోజకవర్గ బూత్ లెవెల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఎస్.ఐ.ఆర్ సర్వే నిర్వహణ తీరుతెన్నులపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎస్.ఐ.ఆర్ సర్వే ఎలా చేయాలి, ఏయే అంశాలను పరిశీలించాలి, ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, పాటించాల్సిన పద్ధతులపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ కీలక అంశాలను వివరిస్తూ బీ.ఎల్.ఓలకు దిశానిర్దేశం చేశారు. ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25 నుండి జూలై 24 వరకు బీఎల్ఎ లు ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటరు మ్యాపింగ్ ను పూర్తి చేయాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ నిర్వహణలో పాల్గొంటున్న బీ.ఎల్.ఓలకు సర్వే కాలంలో నెల రోజుల పాటు వారివారి శాఖలకు సంబంధించిన దైనందిన విధుల నుంచి మినహాయింపు కల్పించారని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎస్.ఐ.ఆర్ పైనే పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరిస్తూ, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పకడ్బందీగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు ఇతర ప్రాంతానికి శాశ్వతంగా వలస వెళ్ళారా, మృతి చెందారా, రెండు చోట్ల పేర్లు ఉన్నాయా అనే అంశాలను నిశితంగా గమనించాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ సర్వే వివరాల ఆధారంగానే ఓటరు జాబితాను రూపొందించనున్న దృష్ట్యా పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే జరపాలని హితవు పలికారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఏవైనా సందేహాలు ఉంటే ఏమాత్రం సంకోచించకుండా శిక్షణ తరగతులలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఒక్క ఓటరు కూడా తప్పిపోకుండా చూడాలని, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఇతర వి.ఐ.పీల మ్యాపింగ్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓ.టీ.పీని ఇతరులకు తెలుపకుడదని, ఇలా చేయడం. నేరంగా పరిగణించబడుతుందని జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి సంబంధిత బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పిల్లలకు యూనిఫాంల పంపిణీ

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి, జూన్ 18**

చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ప్రభుత్వం అందజేసిన ఉచిత యూనిఫాంలను గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ లక్ష్మయ్య, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్ చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలను నర్సరీ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దే క్రమంలో 3 నుంచి 6సంవత్సరాలచిన్నారులకు యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరయ్యే 3 నుంచి6సంవత్సరాల చిన్నారులకు ప్రభుత్వం ఉచితంగా ఏకరూప దుస్తులు అందిస్తోందన్నారు. యూనిఫాంలు ధరించడం వల్ల చిన్నారుల్లో సమానత్వ భావన పెంపొందడంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందన్నారు. పేద, ధనిక తారతమ్యాలు లేకుండా అందరూ ఒకేలా కనిపించడం ద్వారా చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా అంగన్‌వాడీ కేంద్రాల్లో హాజరు శాతాన్ని పెంచేందుకు కూడా ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. అంగన్‌వాడీ నుంచి ప్రాథమిక పాఠశాలకు వెళ్లనున్న విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయురాలు అలివేలు చిన్నారులకు పుస్తకాలు అందజేసి స్వాగతం పలికారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు గోవిందమ్మ మాట్లాడుతూ, తమ కేంద్రంలో చదివిన చిన్నారులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ కె లక్ష్మయ్య ప్రధానోపాధ్యాయురాలు అలివేలు, అంగన్‌వాడీ టీచర్లు బి. గోవిందమ్మ, కే. గోవిందమ్మ, ఎల్. అరుణ, ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో మహాపూర్ణాహుతి

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 18**



మెదక్ పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో మహాపూర్ణాహుతి శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ రజతోత్సవ వేడుకల్లో భాగంగా తెల్లవారుజామున అభిషేకం, అలంకరణ నిర్వహించారు. గత నాలుగురోజులుగా ఆలయంలో వేదపండితులు యజ్ఞం నిర్వహించగా, గురువారం అష్టకాల విద్యామనోహర్ శర్మ మహాపూర్ణాహుతి నిర్వహించారు. సాయంత్రం ముప్పవరపు సింహాచల శాస్త్రీ హరికథ ఆకట్టుకుంది. కార్యక్రమంలో గురుస్వామి హరిదాస్, ఆలయ సేవకులు వైద్య రాజు, వేదపండితులు వైద్య శ్రీనివాస్, వైద్య మణికంఠ, ఆలయపూజారి అశోక్, ఆలయ బాధ్యులు వీర్ కుమార్, లక్ష్మీపతి, చక్రపాణి, రాజన్, ఉప్పల శ్రీనివాస్, కొండ శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, పార్థివనాథ్, జగదీశ్, రమేష్ పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం

**కోదాడ, జూన్ 18(మీడియా టుడే)–:**

విద్యుత్ సరఫరా లో నేడు అంతరాయం సబ్ స్టేషన్ పరిధి లోని అత్యవసర మరమత్తుల కారణంగా లైన్ మీద ఉన్న చెట్లను తొలగించుట కోసం మరియు అవుట్డోర్ సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి కోదాడ పట్టణం 1 మరియు 11 తమ్మర ఫీడర్స్ విద్యుత్ అంతరాయం ఉండును సమయము ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని భవాని నగర్, గోపిరెడ్డి నగర్, బ్రాహ్మణ కాలనీ విద్యుత్ అంతరాయం ఉంటుందని పట్టణ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు సహకరించాలి

# రాజకీయాలకు అతీతంగా అంబేద్కర్ కాంస్య విగ్రహం ప్రతిష్టించాలి

**- ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కమిటీ**

**ఏర్పాటు చేయాలని ఎస్సీ జేఏసీ డిమాండ్**

**భద్రాచలం,జూన్ 18( మీడియా టుడే):**

స్థానిక తెలంగాణ టూరిజం కార్యాలయంలో షెడ్యూల్డ్ కులాల జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు, న్యాయవాది అవులూరి సత్యనారాయణ మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో ప్రస్తుతం ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం స్థానంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో పట్టణ నడిబొడ్డున అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు విగ్రహాన్ని తీసుకువచ్చినప్పటికీ, ప్రస్తుతం ఆ విగ్రహాన్నే ప్రతిష్టిస్తున్నారా లేదా కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారా అనే అంశంపై పట్టణ ప్రజలు, ప్రజాతంత్రవాదులు, అంబేద్కర్ వాదుల్లో సందిగ్ధత నెలకొందని పేర్కొన్నారు. గతంలో ఐటీసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామన్న ప్రతిపాదనను వ్యతిరేకించిన వారు, ఇప్పుడు అదే ఐటీసీ సంస్థతో ఎలా మంతనాలు జరుపుతున్నారో అర్థంకాని పరిస్థితి నెలకొందని అన్నారు. అంబేద్కర్ విగ్రహం ఎవరి దయాదాక్షిణ్యాలతో కాకుండా, అంబేద్కర్ వాదుల సమక్షంలో ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో షెడ్యూల్డ్ కులాల జేఏసీ నాయకులు గడ్డం సుధాకర్ రావు, అల్లాడి పౌల్రాజు, అలవాల రాజా, ఏవీ రావు, అల్లాడి జయరాజు, ఏసుబాబు, బర్ల రామకృష్ణ, వంశీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలి

**-ఈహెచ్ఎస్ కు విధి విధానాలు ఎప్పటికి?**

**-ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఆర్థిక సమస్యలతో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు,సతమ తమవుతున్నారని, సత్వరమే పెన్షనర్లకు ఉద్యోగ విరమణ బకాయిలు చెల్లించాలని, నగదు రహిత వైద్యసేవలకు ఉద్దేశించిన ఈహెచ్ఎస్ విధివిధానాలు సత్వరం ప్రకటించి అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గురువారం నాడు కృషిభవన్లో ఎస్జిపిఏటి ముఖ్యకార్యకర్తల సమావేశానికి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అధ్యక్షత వహించి మాట్లాడారు. తరచూ మారుతున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా పెన్షనర్లు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఉద్యోగ విరమణ బకాయిలు రాకుండానే పలువురు పెన్షనర్లు తనువు చాలించారని, పెన్షనర్ల బకాయిల నిమిత్తం కోట్లాది రూపాయలు విడుదల చేసామనే హోరెత్తే ప్రచారం బదులు నిధులు విడుదల చేయాలనిపెన్షనర్లుకోరుతున్నారని పరిశపుల్లయ్య కోరారు. విధివిధానాలు లేకుండా, ట్రస్ట్ కమిటీ ఏర్పాటు కాకుండానే ఉద్యోగులు, పెన్షనర్ల నుండి ప్రీమియం మినహాయించిన ప్రభుత్వం తక్షణంవిదివిధానాలు ప్రకటించాలని, ఏఏ వైద్యశాలల్లో వైద్య చికిత్స ఉందో తెలపాలని, ట్రస్ట్ బోర్డు లో పెన్షనర్ల ప్రతినిధులుగా ఎస్జిపిఏటి తో పాటు సిపిఎస్ ఉద్యోగ సంఘం ప్రతినిధికి ప్రాతినిధ్యం కల్పించాలని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారుసమావేశంలోజిల్లాప్రధానకార్యదర్శి రాయలరవికుమార్, ఉపాధ్యక్షులు పెదమళ్ళసత్యనారాయణ, ఊడుగు వెంకటేశ్వర్లు, ప్రసాదరావు ,హుస్సేన్, నాగప్రసాద్, ఉషారాణి, చీదిరాల వెంకటేశ్వర్లు, భాస్కరరావు, ఆదినారాయణ, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# 25 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన విద్యుత్ శాఖ ఏఈ రామకృష్ణ రెడ్డి

**కరెంట్ పోల్ పునర్నిర్మాణానికి లంచం డిమాండ్**

**ఫిర్యాదుతో ఉచ్చుపన్ని పట్టుకున్న ఏసీబీ అధికారులు**



**సంగారెడ్డి జిల్లా,మీడియా టుడే బ్యూరో, జూన్ 18.**

ఐడీఏ బొల్లారంలోని విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న రామకృష్ణారెడ్డి ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కారు. కరెంట్ పోల్ పునర్నిర్మాణానికి సంబంధించి రూ. 25 వేల లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. ఐడీఏ బొల్లారంకు చెందిన మహమ్మద్ ఇర్ఫాజ్ అనే వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో అధికారులు ఉచ్చుపన్నారు. ఫిర్యాదుదారుడి నుంచి రూ. 25 వేల లంచం స్వీకరిస్తుండగా రామకృష్ణారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఏసీబీ అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.

## అంగడి ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి



**మీడియా టుడే, జూన్18/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల చనిపోయిన అంగడి ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి.మృతుడి కుటుంబానికి 50కిలోల బీయ్యం సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొల్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి,కొల్లూరు సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి,ఆలేరు వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య,ఉప సర్పంచ్ గాజుల దశరథ,కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాత్రి లక్ష్మయ్య,గాజుల అంజయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు గాజుల కరుణాకర్,బరపాటి నర్సింగరావు,కాన్రాజు కరుణాకర్, కాంగ్రెస్ కొల్లూరు నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఆలేరు నియోజకవర్గ బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమం



**మీడియా టుడే, జూన్18/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్లో మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా (సర్) పై బూత్ ఏజెంట్ల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి.అనంతరం బూత్ ఏజెంట్లకు సర్ పై దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు ఇంచార్జ్ మాజీ నల్గొండ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,మాజీ మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ బూత్ ఏజెంట్లు,జిల్లా,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 18 :**



ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్మూర్ టౌన్ లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన నలుగురికి కోర్టులో హాజరు పరచగా ఆ నలుగురికి ఒక్కొక్కరికి పదివేల చొప్పున మొత్తం 40000/- రూపాయల జరిమానా జె ఎఫ్ సి ఎం మేజిస్ట్రేట్ సరళ రాణి విధించినారు. మరియు రాత్రి వరకు దుకాణాలను తెరిచి ఉంచి నిర్మిత సమయానికి మించి నడిపిన దుకాణ యజమానులకు ఒక్కొక్కరికి 2500/- చొప్పున ఇద్దరికీ మొత్తం 5000/- రూపాయలు జరిమానా విధించినారు. వాహనదారులు తమ వాహనాలకు మద్యం సేవించి వాహనం నడపరాదు. వాహనదారులకు మోటార్ వెహికల్ నూతన చట్ట ప్రకారం భారీగా జరిమాణాలు మరియు జైలుశిక్షలు కూడా పెంచడం జరిగింది. ఆర్మూర్ పట్టణం నందు దుకాణ యజమానులు తమ యొక్క దుకాణాలను నిర్మిత సమయంలోపు మూసివేయాలని ఆదేశించారు. తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలను బైక్ వాహనాలు నడుపుటకు ఇవ్వకూడదని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

## టమాటా కిలో రూ.50 పలికిన టమాటా

### కూరగాయల ధరలు పెరగడంతో వినియోగదారులకు చుక్కలు

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి జూన్ 18**



చిన్నంబావి: వారపు సంతలో కూరగాయల ధరలు సామాన్యులకు భారంగా మారాయి. టమాటా కిలో రూ.50కు చేరుకోగా, పచ్చిమిర్చి, వంకాయ, బెండకాయ, బీరకాయ, దొండకాయ తదితర కూరగాయలు కిలో రూ.60కుపైగా విక్రయమయ్యాయి. మార్కెట్‌కు సరుకు తక్కువగా రావడం, ఇటీవల వర్షాల ప్రభావంతో దిగుబడులు తగ్గడం వల్ల ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. దీంతో కొనుగోలుదారులు అవసరమైనంత మేరకే కూరగాయలు కొనుగోలు చేస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## షీ టీమ్స్,సైబర్ నేరాలపై అవగాహన

**కోదాడ, జూన్ 18 (మీడియా టుడే)-:**




ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి సూచనలతో, కోదాడ సబ్ డివిజన్ డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జయ పాఠశాలలో విద్యార్థులకు షీ టీమ్స్, మహిళల భద్రత, బాలికా చైతన్యం,సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మల్లేష్ మాట్లాడుతూ మహిళలపై వేధింపులు జరిగితే షీ టీం వాట్సాప్ నంబర్ 8712686056 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. టీ సేఫ్ యాప్ పై విద్యార్థినిలు అవగాహన కలిగియుండాలని అన్నారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వేణు, షి టీమ్ హెడ్ కానిస్టేబుల్ జ్యోతి, కానిస్టేబుల్ లు సాయి జ్యోతి, నాగేంద్ర బాబు, విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని ఇంటి ముందు బైఠాయించిన బాధిత మహిళ



**తొర్రూర్, జూన్ 18 (మీడియ టుడే)**
మండలం లోని నాంచారిమడూరు గ్రామం లో తనను ఇంట్లోకి అనుమతించడం లేదంటూ నాంచారిమడూరు గ్రామానికి చెందిన ఎండి రేష్మా బేగం ఇంటి ముందు బైఠాయించి న్యాయం చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలను వేడుకున్నారు.ఈ సందర్భంగా రేష్మా బేగం మాట్లాడుతూ, అదే గ్రామానికి చెందిన ఎండి నబికి మొదటి భార్య ఎండి షమీంకు సంతానం లేకపోవడంతో, ఆమె అంగీకారంతో 2011లో పెద్దల సమక్షంలో ముస్లిం సంప్రదాయం ప్రకారం తన వివాహం నబితో జరిగినట్లు తెలిపారు. అనంతరం కొన్నేళ్ల పాటు తాము ముగ్గురూ ఒకే ఇంట్లో కలిసి జీవించామని చెప్పారు.అయితే, అదనపు కట్నం సుకురావాలని భర్త నబి తనను వేధించడంతో తల్లిగారింటికి వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. ఈ క్రమంలో భర్తకు క్యాన్సర్ సోకి మరణించిన విషయాన్ని తనకు తెలియజేయకుండా దహన సంస్కారాలు నిర్వహించారని ఆరోపించారు. తనకు ఆస్తిలో వాటా ఇవ్వకుండా ఉండాలనే ఉద్దేశంతోనే భర్త మరణ విషయాన్ని సైతం గోప్యంగా ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు.తన భర్తకు చెందిన ఆస్తిని మొదటి భార్య అమ్మివేసిందని, ప్రస్తుతం మిగిలిన ఆస్తిని కూడా విక్రయించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తన భర్త సంపాదించిన ఇంటిలో నివసించే హక్కు కల్పించి, తనకు న్యాయం చేయాలని అధికారులను, గ్రామ ప్రజాప్రతినిధులను, గ్రామ పెద్దలను రేష్మా బేగం వేడుకున్నారు.

## హలో ఉప సర్పంచ్ -- చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ



**మీడియా టుడే,జూన్ 18/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**
హలో ఉప సర్పంచ్ చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు జిల్లా కేంద్రంలో గురువారం రోజు ఘనంగా ఆవిష్కరించారు.జూన్ 25న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు ఉప సర్పంచ్‌ల సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప సర్పంచ్‌లకు తగిన అధికారాలు, గౌరవ వేతనం,సంక్షేమ పథకాలు, బీమా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఉప సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమైనప్పటికీ,వారికి తగిన గుర్తింపు,అధికారాలు లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఉప సర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలోని ఉప సర్పంచ్‌లందరు జూన్ 25న ఇందిరాపార్క్‌లో జరిగే ధర్నాకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు సురగంటి శ్రీధర్ రెడ్డి,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాసాల లింగస్వామి యాదవ్,రాష్ట్ర కమిటీ సభ్యులు మజ్జిగ నరేష్, చిన్నం బాలరాజు,మండల ఫోరా అధ్యక్షులు వెంకటేష్ నాయక్, సత్యం,కిషోర్,వివిధ గ్రామాల ఉపసర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నం సేవా ఫౌండేషన్ ఆశ్రయితులకు ఆధార్ నమోదు

### -గుర్తింపు, గౌరవప్రద జీవనానికి కొత్త ఆశలు.




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**
నిరాశ్ర యులు, అనాథలు మరియు మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు ఆశ్రయం కల్పిస్తున్న అన్నం సేవా ఫౌండేషన్‌లో గురువారం నిర్వహించిన ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరం ఆశ్రయితుల జీవితాల్లో కొత్త ఆశలను నింపింది. గుర్తింపు, సంక్షేమ సేవల ప్రాప్తి, అలాగే కొందరికి కుటుంబాలతో పునరేకీకరణకు ఈ కార్యక్రమం దోహదపడనుంది.తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరి ఆదేశాలు, జిల్లా న్యాయ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు (ఇన్‌చార్జ్), జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ జి.వి. మహేష్ నాథ్ మార్గదర్శకత్వంలో జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. దేవి మానస అన్నం సేవా ఫౌండేషన్‌ను సందర్శించి ఆశ్రయితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు.ఆశ్రయితులలో చాలామందికి గుర్తింపు పత్రాలు లేకపోవడం వల్ల సంక్షేమ సేవలు, ఇతర ప్రయోజనాలు అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని గుర్తించిన జిల్లా న్యాయ సేవా సంస్థ, జిల్లా యంత్రాంగం మరియు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి ఆశ్రమంలోనే ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరం నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది.జిల్లా కలెక్టరేట్ మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రత్యేక శిబిరం నిర్వహణకు సహకరించారు. శిబిరంలో ఆశ్రయితుల బయోమెట్రిక్ వివరాలు నమోదు చేసి ఆధార్ నమోదు ప్రక్రియ చేపట్టారు.ఇప్పటికే గతంలో ఆధార్ పొందిన వారి వివరాలు గుర్తించబడితే వాటిని తిరిగి పొందేందుకు చర్యలు తీసుకోనున్నారు. అటువంటి వివరాలు లభించిన పక్షంలో వారి అసలు గుర్తింపును నిర్ధారించి కుటుంబ సభ్యులను గుర్తించే అవకాశం ఉంటుంది. కుటుంబ వివరాలు లభించిన వారికి పునరేకీకరణ దిశగా చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వివరాలు లభించని వారికి కొత్త ఆధార్ కార్డులు జారీ చేయనున్నారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి పి. దేవి మానస మాట్లాడుతూ, "గుర్తింపు పత్రం అనేది కేవలం ఒక కార్డు మాత్రమే కాదు. సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్న వ్యక్తులకు అది గౌరవప్రదమైన జీవనం, సంక్షేమ సేవలు మరియు న్యాయ పరిరక్షణకు ద్వారంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.ఆధార్ నమోదు పూర్తయిన అనంతరం జాతీయ న్యాయ సేవా సంస్థ (నల్సా ) అమలు చేస్తున్న నిరాశ్రయులు, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులు, సామాజికంగా విస్మరించబడిన వర్గాలు మరియు పేదరికంలో జీవిస్తున్న వారికి సంబంధించిన వివిధ న్యాయ సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆశ్రయితులకు అందేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.భారత రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కులో గౌరవప్రదంగా జీవించే హక్కు కూడా అంతర్భాగమేనని, సమాజంలోని అత్యంత బలహీన వర్గాలకు గుర్తింపు, న్యాయ సహాయం మరియు సంక్షేమ అవకాశాలు చేరేలా చూడటం న్యాయ సేవా సంస్థల బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.ఏళ్ల తరబడి గుర్తింపు పత్రాలు లేకుండా, కుటుంబ సభ్యుల ఆచూకీ తెలియని పరిస్థితుల్లో జీవిస్తున్న పలువురు ఆశ్రయితులకు ఈ ఆధార్ నమోదు శిబిరం కొత్త ఆశాకిరణంగా మారింది. గుర్తింపు, సంక్షేమ సేవల ప్రాప్తి, కుటుంబాలతో తిరిగి కలిసే అవకాశాలకు ఈ కార్యక్రమం మార్గం సుగమం చేయనుంది.

## అంతర్రాష్ట్ర గంజాయి ముఠాపై పోలీసుల ఉక్కుపాదం

### - 44.29 లక్షల విలువైన 88.590 కిలోల గంజాయి స్వాధీనం

### - ఇద్దరు నిందితులు అరెస్ట్, ముగ్గురు పరారీలో



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 18(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు అన్నపురెడ్డిపల్లి పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వెంకటాపురం క్రాస్ రోడ్డు వద్ద చేపట్టిన తనిఖీల్లో ఆంధ్రప్రదేశ్-ఒడిశా సరిహద్దు ప్రాంతం నుంచి కేరళ రాష్ట్రానికి తరలిస్తున్న 88.590 కిలోల గంజాయిని పట్టుకుని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు కొత్తగూడెం డీఎస్పీ ఎల్. ఆదినారాయణ వెల్లడించారు.స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.44.29 లక్షలు ఉంటుందని తెలిపారు. గంజాయి తరలింపునకు ఉపయోగించిన ఒక కారుతో పాటు ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు సీజ్ చేశారు. ఈ కేసులో కేరళ రాష్ట్రానికి చెందిన మహమ్మద్ రిషాద్ చెరియండి అలియాస్ రిషాద్ సిహాబ్, శ్రీరాజ్ కుంజివీటిల్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో ఫైనాన్షియర్ హర్షద్ టి.సి, రిసీవర్ సజ్జన్, విక్రేత కిషోర్ అలియాస్ నారాయణ పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందని డీఎస్పీ తెలిపారు. ఎవరైనా గంజాయి లేదా ఇతర మాద కద్రవ్యాలను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు, విక్రయిస్తున్నట్లు లేదా వినియోగిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. గంజాయిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన టాస్క్‌ఫోర్స్, అన్నపురెడ్డిపల్లి పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ లక్ష్మి, ఎస్సైతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరుట్ల పబ్లిక్ స్కూల్‌పై సమగ్ర విచారణ జరపాలి



**ఇబ్రహీంపట్నం, జూన్ 18(మీడియా టుడే)**
తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధమని తెరాస మండల పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్,ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానుపాటి శోభా కుమార్ తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సుమారు రూ.12 కోట్ల వ్యయం జరిగిన నేపథ్యంలో ఆ ఖర్చుపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే అసమర్థత కారణంగానే ముఖ్యమంత్రి ఆరుట్ల గ్రామానికి ప్రత్యేక నిధులు ప్రకటించలేదని ఆరోపించారు.గ్రామానికి చెందిన విద్యార్థులకు ప్రాధాన్యతనిస్తూ అడ్మిషన్లు కల్పించాలని, మండలానికి చెందిన విద్యార్థులకు తగిన అవకాశాలు ఇవ్వాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కృషితోనే గ్రామంలో విద్యారంగం అభివృద్ధి చెందిందని తెలిపారు. దీ=హా ప్రభుత్వ హయాంలో గర్ల్స్ హైస్కూల్ భవనం, బాలుర హైస్కూల్ భవనం, మోడల్ స్కూల్ తదితర విద్యాసంస్థల నిర్మాణం జరిగిందని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ శోభా కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి గ్రామానికి వచ్చిన సందర్భంలో గ్రామ సమస్యలపై మెమోరాండం అందించేందుకు ప్రయత్నించినా అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను గ్రామ సర్పంచ్ అయినప్పటికీ తగిన గౌరవం లభించడం లేదని అన్నారు.ముఖ్యమంత్రి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రాము,మాడుగుల కృష్ణ, నూతనగంటి శేఖర్,జానీ పాషా, రఘుపతి,జంగయ్య, వినోద్,జంగయ్య,బాలమణి, పద్మ, ఐలయ్య,సద్దాం,వెంకటేష్, శివకుమార్, రంజిత్, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి కాలనీలోనీ ప్రైమరీ స్కూల్ వద్ద బోరుకు మోటార్ ఏర్పాటు చేయించిన మున్సిపల్ చైర్పర్సన్



**మీడియా టుడే,జూన్18/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని బిసి కాలనీ వాసులు గురువారం రోజున గత కొన్ని రోజుల క్రితం తమ కాలనిలో నీటి సమస్య ఉన్నదని బిసి కాలని ప్రజలు తెలిపినందున మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్ స్పందించి బిసి కాలనీ లోని ప్రైమరీ స్కూల్ వద్ద ఉన్న ఖాళీ బోరింగ్లో కొత్త మోటర్ ఏర్పాటు చేయించి గురువారం రోజు ప్రారంభించడం జరిగింది. తద్వారా బీసీ కాలని నీటి సమస్యను పరిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ బిజన బాలమణి భాస్కర్,మున్సిపల్ సిబ్బంది సిద్దేశ్వర్,సురేందర్ మరియు పట్టణ నాయకులు జెట్టసిద్దులు, వస్పరి వీరసాగర్,వడ్డెమన్ నరేందర్,తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాలు పట్టుకుంటే ముక్కలు చెక్కలైన సీమ కోడి తొడ ఎముక

### నుజ్జు నుజ్జయిన ఎముక కి రాడ్ వేసి అతికించిన వైద్యులు



**కోదాడ, జూన్ 18 (మీడియా టుడే)-:**
హుజూర్నగర్ పట్టణానికి చెందిన సీమ కోడి యజమాని అది పైకి ఎగురకుండా పట్టుకునే ప్రయత్నం లో ఒక్క కాలే చేతికి దొరకడంతో అది తప్పించుకోవడానికి రెక్కలు విదిలిస్తూ గింజుకోవడంతో తొడ ఎముక నాలుగు ముక్కలు, చెక్కలుగా విరిగిపోయింది. ప్రేమతో పెంచుకున్న సీమకోడి కాలు నుజ్జు నుజ్జుగా విరగడంతో తట్టుకోలేక పోయిన యజమాని మెరుగైన వైద్యం కోసం కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకువచ్చాడు. సీమకోడికి విరిగిన తొడ ఎముకను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య, విరిగిపోయిన ఎముక ముక్కలను జత చేస్తూ ఒకటవ నెంబర్ రాడ్ వేసి, పైనుండి సిమెంట్ కట్టు వేసి విజయవంతంగా విరిగిన ఎముకలను అతికించారు. చికిత్సా కార్యక్రమములో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురం సురేంద్ర, సిబ్బంది సాయికృష్ణ, చంద్రకళ, కరుణ్, సాగర్ పాల్గొన్నారు

## ఓటరు జాబితా సవరణలో పారదర్శకతకు ప్రాధాన్యం.

### చుంచుపల్లిలో ఎస్ఐఆర్ శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించిన అధికారులు.

### చుంచుపల్లి తాసిల్దార్ నాగరాజు.






**భద్రాద్రి కొత్తగూడెం/ వినోద్ మీడియా టుడే**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయి అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని 117 కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ), కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) సూచించారు.చుంచుపల్లి మండలంలోని ప్రశాంత్నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రైతు వేదికలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), బూత్ స్థాయి ప్రతినిధులు (బీఎల్ఏలు) కోసం నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం శిక్షణను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి సంబంధించిన ఇంటింటి గణన, ప్రాథమిక ఓటరు జాబితా ప్రచురణ, అభ్యంతరాలు ,దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన తదితర అంశాలపై సిబ్బందికి వివరించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.అలాగే బూత్ స్థాయి ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులకు విలువైన సూచనలు అందించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శాఖ సిబ్బంది, మండల అధికారులు, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు ముఖ్య విజ్ఞప్తి

**మీడియా టుడే, జూన్18/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం విద్యుత్ ఏఈ,ఆపరేషన్స్ (టిజిఎస్పీడిసిఎల్)ప్రవీణ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తేదీ:19-06-2026 (శుక్రవారం)ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 33కెవి పల్లెర్ల -- ఆత్మకూర్ ఫీడర్ పరిధిలోని చామాపూర్ సబ్స్టేషన్ వెళ్లే విద్యుత్ లైన్లపై చెట్ల కొమ్మలు తగులుతున్న కారణంగా ట్రీ ట్రిమ్మింగ్(కొమ్మల తొలగింపు)పనులు నిర్వహించబడనున్నాయి.ఈ పనుల కారణంగా క్రింది గ్రామాలకు విద్యుత్ సరఫరా తాత్కాలికంగా లిపివేయబడుతుంది :సింగారం;కాల్వపల్లి ;మొరిపిరాల; మోదుగుగుంట; చామాపూర్;రేగులకుంట; లుకబావి గ్రామాలు పనులు ముందుగానే పూర్తయిన పక్షంలో విద్యుత్ సరఫరా వెంటనే పునరుద్ధరించబడుతుందనీ విద్యుత్ సరఫరా నిలిపివేత వల్ల కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నాము. ప్రజలందరూ సహకరించి సహనంతో ఉండగలరని కోరుతున్నామనీ ఆత్మకూరు(ఎం)విద్యుత్ శాఖ ఏఈ ప్రవీణ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## వికలాంగుడి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన సామాజిక కార్యకర్త సాయిని నవీన్ కుమార్

**ఉప్పల్, జూన్ 18 (మీడియా టుడే ప్రతినిధి):**



మల్లాపూర్ సూరజ్ నగర్కు చెందిన వికలాంగుడు చిట్టిబాబు సమస్యను సామాజిక కార్యకర్త సాయిని నవీన్ కుమార్ ఉప్పల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.కరోనా సమయంలో జరిగిన ప్రమాదంలో ఐదు సంవత్సరాల క్రితం చిట్టిబాబు తన కాలును కోల్పోయారు. అప్పటి నుంచి పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు తన సమస్యను వివరించినప్పటికీ పరిష్కారం లభించలేదు.ఈ నేపథ్యంలో గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే ప్రజలతో నేరుగా మాట్లాడుతున్న సమయంలో సామాజిక కార్యకర్త సాయిని నవీన్ కుమార్ చిట్టిబాబు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యను పరిష్కరిస్తామని, కృత్రిమ కాలు ఏర్పాటు చేయడంతో పాటు పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.చిట్టిబాబు సమస్యపై స్పందించిన ఎమ్మెల్యేకు సామాజిక కార్యకర్త సాయిని నవీన్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్టీసిలో మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### -సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలి -సమస్యలు లేకుండా ప్రభుత్వంలో విలీన ప్రక్రియ చేయాలి

### -ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగిన మహిళా సదస్సు విజ్ఞప్తి







**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
తెలంగాణ ఆర్టీసీలో రీజనల్ మేనేజర్ స్థాయి అధికారి నుండి కండక్టర్ స్థాయి ఉద్యోగుల వరకు 4,500 మంది పైగా మహిళా ఉద్యోగులువిధులునిర్వహిస్తున్నారని మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల సానుభూతితో వ్యవహరించాలని ప్రభుత్వానికి,యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగిన ఆర్టీసీ శ్రామిక మహిళా సదస్సు అనేకతీర్మానాలనుఆమోదించింది. గురువారం ఉదయం ఖమ్మం లోని కొండబోలు వెంకయ్య చౌదరి మీటింగ్ హాల్ లో డి.సరిత అధ్యక్షతన ఏర్పాటైన రాష్ట్ర స్థాయి ఆర్టీసీ మహిళా సదస్సు లో ఎస్.రమాదేవి వక్తలను వేదిక మీదికి ఆహ్వానించారు.ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి ప్రారంభోపన్యాసం చేస్తూ పురుషులతో సమానంగా మహిళా ఉద్యోగులు ప్రజా రవాణా సంస్థలో విధులు నిర్వహిస్తూ,కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఉన్నారని శ్రామిక మహిళలుగా కుటుంబంలోనూ,విధి నిర్వహణలోనూ అనేక సమస్యలతో ఉన్న వారికి అండగా ఉండాల్సిన అవసరం అందరికీ ఉందన్నారు.లేబర్ కోడ్ ల రూపంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన లేబర్ కోడ్ లు తెలంగాణలో అమలైతే మహిళలు రాత్రి సమయంలో కూడా పనిచేయాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని అందుకని లేబర్ కోడ్ లను వ్యతిరేకించే పోరాటంలో మహిళలు ముందు భాగంలో నిలవాలని పిలుపునిచ్చారు.మహిళా సదస్సు జయప్రదం కావాలని,ఆర్టీసీ శ్రామిక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ సదస్సులో చర్చించాలని పరిష్కారంకోసం తీర్మానాలు చేయాలని ఆకాంక్షించారు ఆర్టీసీ శ్రామిక మహిళ రాష్ట్ర సమన్వయ కమిటీ కన్వీనర్ జె.పద్మావతి సదస్సులో నోట్ ప్రవేశ పెడుతూ ఆర్టీసీలో మహిళా ఉద్యోగులు పురుషులతో సమానంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే అనేక సమస్యలను ఎదుర్కొం టున్నారని,మహిళా సమస్యలను ప్రభుత్వం,యాజమాన్యం పరిష్కరించాలని సమస్యల పరిష్కారం కోసం ప్రతిపాదిస్తూ, మహిళా కండక్టర్లకు ప్రతి బస్టాండ్ లో ప్రత్యేకంగా వాష్ రూమ్ లు ఏర్పాటు చేయాలని,వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులు వాడకుండా తగు చర్యలు తీసుకోవాలని,మహిళల కు ప్రకృతి సిద్ధమైన అవసరాలకు గాను నెలకు మూడు రోజుల ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలని,మహిళా కండక్టర్లకు ప్రత్యేక డ్యూటీ చార్ట్ ఏర్పాటు చేయాలని,రాత్రి 8 గంటల లోపు డ్యూటీ పూర్తయ్యే విధంగా డ్యూటీలను కేటాయించాలని,రాత్రి 8 గంటల తర్వాత బస్సు ఫెయిల్ అయితే మిగిలిన సర్వీస్ ను రద్దుచేసి మహిళా కండక్టర్ క్యాష్ రెమిట్ చేయుటకై తగు ఆదేశాలు జారీ చేయాలని,తనిఖీ అధికారుల్లో కొందరు ఉద్దేశపూర్వకంగా మహిళా కండక్టర్ పై చార్జిమెమోలు రాసి వేధింపులకు పాల్పడుతున్నారని,అటువంటి వాటిపై తగిన చర్యలు తీసుకొని మహిళా కండక్టర్లకు రక్షణ కల్పించాలని,ప్రతి డిపో,రీజియన్,జోనల్,హెడ్ ఆఫీస్ కేంద్రాలలో "లైంగిక వేధింపుల నిరోధక కమిటీ" ఏర్పాటు చేయాలని,సర్క్యులర్ లో పేర్కొన్న విధంగా సంస్థేతర మహిళలను కమిటీలో నియమించాలని,లైంగిక వేధింపులపై ఆ కమిటీ ఇచ్చే నివేదికపై తగు చర్యలు తీసుకోవాలని పద్మావతి తను ప్రవేశ పెట్టిన నోట్ లో పేర్కొన్నారు.నోట్ పై ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు.మహిళల సమస్యలు పరిష్కారం కోసం ప్రత్యేకంగా సదస్సు ఏర్పాటు చేయడం అభినందనీయమని, సమస్యలు లేని విలీనంతో పాటుగా, ఉద్యోగ భద్రత అంశం కూడా అత్యంత ప్రధానమైనదని ఆర్టీసీలో మహిళా ఉద్యోగులుగా ఉన్న మా పట్ల తోటి మహిళా సూపర్వైజర్ లే అర్థం చేసుకోలేక పోవడం బాధాకరమని,కొంతమంది సూపర్వైజర్లు ద్వంద్వార్థపు కామెంట్లు చేస్తున్నారని,చిన్న చిన్న విషయాలకే ఇంక్రిమెంట్ల కోతలు విధిస్తూ తమను ఆర్థికంగా కృంగతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనారోగ్యంతో డిస్పెన్సరీలకు వెళితే సిక్ లు కూడా ఒకటి రెండు రోజులకు మించి ఇవ్వకుండా తమకు పైనుంచి ఆదేశాలున్నా యంటున్నారని ఇంటీరియల్ రూటులలో మహిళా కండక్టర్ను పంపడం ఆపాలని,బస్సులలో ఆకతాయిల వేధింపుల దృష్ట్యా బస్సులలో సింగిల్ సీటును ఏర్పాటు చేయాలని,సమాజ అభివృద్ధిలో ఉద్యోగులుగా అనేక సమస్యలతో విధులు నిర్వహిస్తున్న మా సమస్యలను పరిష్కరించాలని చర్చల్లో పాల్గొన్న ప్రతినిధులు సమావేశం లో ప్రవేశ పెట్టిన తీర్మానాల నోట్ ను హర్షధ్వనాల తో సమస్యల పరిశారం కోరుతూ ఆమోదించారు. సదస్సులో ప్రధాన వక్తగా పాల్గొన్న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరావు ప్రసంగిస్తూ, ఆర్టీసీలో ఎక్కువ మంది మహిళా ఉద్యోగులు కండక్టర్లు గానే విధులు నిర్వహిస్తున్నారని కుటుంబ బాధ్యతలు ఒకవైపు,కండక్టర్ విధి నిర్వహణ మరోవైపు నిర్వహిస్తున్న వారికి వారు ఎదుర్కొనే సమస్యలు కూడా ఎక్కువగానే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ఖమ్మం రీజయన్ లో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ గుర్తింపు సంఘం గా మహిళలకు ప్రత్యేక డ్యూటీ చార్టులు వేయించడంలోనూ,ప్రతి డిపోలోనూ మహిళా విశ్రాంతి గదుల ఏర్పాట్లలోనూ, మహిళా సమస్యల పరిష్కారం లోనూ, ప్రత్యేక కృషిచేసి రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.రాష్ట్ర విభజన జరిగితే మన సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఆనాడు కొందరు అరిచేతిలో స్వర్గం చూపారని,కానీ ఆర్టీసీ కార్మికుల సమస్యలు అందునా ఆర్టీసీలో మహిళా ఉద్యోగుల సమస్యలు ఏమీ తీరలేదన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయటానికి ప్రభుత్వం ఆమోదించినందున ఆంధ్రప్రదేశ్ లో విలీనం సందర్భంగా సమస్యలు వచ్చినట్లుగా తెలంగాణ విలీనంలో రావద్దన్నారు.అందుకనే సమస్యలు లేకుండా విలీనం కోసం, సంపూర్ణ ఉద్యోగ భద్రత కోసం కేటగిరీల వారీగా సదస్సులు నిర్వహించి ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికుల నుండి వస్తున్న అభిప్రాయాలను తెలుసుకుంటున్నామని వాటిని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి,యాజమాన్యానికి నివేదిస్తున్నామని తెలిపారు.ఖమ్మం లో జరిగిన ఆర్టీసీ శ్రామిక మహిళా సదస్సు జయప్రదం కోసం కృషి చేసిన అన్ని కమిటీలకు హాజరైన మహిళా కార్మికులకు అభినందనలు తెలిపారు. ఆర్టీసీ శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ,ఖమ్మం రీజియన్ కన్వీనింగ్ కమిటీల ఏకగ్రీవ ఎన్నిక ఆర్టీసీ శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ గా జె.పద్మావతి తో పాటు పదిహేను మందితో నూతన రాష్ట్ర సమన్వయ కమిటీ ని సదస్సు ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ఖమ్మం రీజియన్ ఆర్టీసీ శ్రామిక మహిళ కన్వీనర్ గా డి.సరిత తో పాటు తొమ్మిది మందితో ఖమ్మం రీజియన్ నూతన కన్వీనింగ్ కమిటీ ని సదస్సు ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్ నాయకులు హెచ్చు బసవయ్య, పగిళ్లపల్లినరసింహారావు ,తోకలబాబు ఓరుగంటిరాంబాబు,జి.బాబు,సురేష్,రామలక్ష్మి,పర్వీనా,సైదమబేగం.సీతమ్మ,రమా,లక్ష్మి,భాగ్యలక్ష్మి,జ్యోతి,మంజుల,శిరీష రాణి,మల్లికాంబ,లక్ష్మీ భవాని తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాల ఎదుట విద్యార్థి సంఘాల ధర్నా

### -ఏ ఐ ఎస్ ఏ (ఐసా) జార్జి రెడ్డి పి డి ఎస్ యు - యు ఎస్ ఎఫ్ ఐ -బి ఎస్ ఎఫ్ ఐ

### -అక్రమంగా పుస్తకాలు, స్టేషనరీ విక్రయాలపై గోడౌన్ సీజ్.

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం నగరంలోని మమత హాస్పిటల్ రోడ్డులో ఉన్న నారాయణ కార్పొరేట్ పాఠశాల ఎదుట ఐసా , జార్జిరెడ్డి పీడీఎస్యూ, బీఎస్ఎఫ్ఐ, యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసా జిల్లా కార్యదర్శి జమ్మి అశోక్, జార్జిరెడ్డి పీడీఎస్యూ జిల్లా కార్యదర్శి రాము, బీఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొట్ల సాగర్ మాట్లాడుతూ" విద్యా హక్కు చట్టం మరియు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ నారాయణ విద్యాసంస్థలు తమ సొంత బ్రాండ్ పేర్లతో ముద్రించిన పుస్తకాలు, స్టేషనరీ వస్తువులను విద్యార్థులకు బలవంతంగా అధిక ధరలకు విక్రయిస్తున్నాయని ఆరోపించారు. దీనివల్ల తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థి సంఘాల నిరసన నేపథ్యంలో ఇంచార్జ్ ఎంఈఓ శ్రీమతి శైలజ సంఘటనా స్థలానికి చేరుకుని పాఠశాల ఆవరణలో ఉన్న పుస్తకాలు, స్టేషనరీ నిల్వ గోడౌన్ను పరిశీలించారు. ప్రాథమిక విచారణలో నిబంధనల ఉల్లంఘనలు గుర్తించిన నేపథ్యంలో సంబంధిత గోడౌన్ను సీజ్ చేశారు. విద్యార్థి సంఘాలు సమర్పించిన ఆధారాల మేరకు పూర్తి స్థాయి విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకుంటామని ఎంఈఓ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. పుస్తకాలు, యూనిఫాంలు, స్టేషనరీ మరియు ఇతర విద్యా సామగ్రిని సొంత బ్రాండ్ పేర్లతో విక్రయిస్తూ అధిక మొత్తంలో వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు .ఖమ్మం జిల్లాలోని పలు కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యాశాఖ పర్యవేక్షణ లోపిస్తోందని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న విద్యాసం స్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నారాయణ పాఠశాలలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యా హక్కు చట్టం మరియు ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తూ స్వంత బ్రాండ్ పుస్తకాలు విక్రయిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.ఈ కార్యక్రమంలో ఐసా, యూఎస్ఎఫ్ఐ, జార్జిరెడ్డి పీడీఎస్యూ, బీఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




### ప్రభుత్వపాఠశాలలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు

# ఉపాధ్యాయులు ప్రత్యేక ఫోకస్ పెట్టాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 18**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు (ఎన్రోల్మెంట్) శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ఫోకస్ పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం ఆయన చిట్యాల మండలం చల్లగరిక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.?ఈ సందర్శనలో భాగంగా కలెక్టర్ పాఠశాలలోని అన్ని తరగతి గదులను, మధ్యాహ్న భోజన శాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, వేసవి సెలవులు ఎలా గడిపారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పునఃప్రారంభమైనందున విద్యార్థులంతా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ?పాఠశాలలో మౌలిక వసతులు, సౌకర్యాలు అద్భుతంగా ఉన్నప్పటికీ, విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో హాజరు శాతాన్ని గణనీయంగా పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం చేస్తూ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి జ్ఞానాన్ని పరిశీలించారు. విద్యార్థులంతా బాగా చదువుకుని, ఉన్నత విద్యావంతులుగా మారి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని విద్యార్థులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. విద్యార్థులలో పఠనాశక్తి పెంపొందించేందుకు లైబ్రరీ పుస్తకాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. లైబ్రరీ కార్డు నిర్వహించాలని సూచించారు. అనంతరం విద్యారులతో కలిసి భోజనం చేసి, వంటలు బావున్నాయని వంటవాళ్ళను అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, తహసీల్దార్ వసంత రావు, ఎంపిడిఓ జయశ్రీ, ఎంఈఓ రఘుపతి, సర్పంచ్ జంపయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే గండ్ర.



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 18:
వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో గురువారం మొక్కలు నాటిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, పాల్గొన్న చీఫ్ క్యాన్సర్వేటర్ ప్రభాకర్, డి ఎఫ్ ఓ నవీన్ రెడ్డి తదితరులు.

## చిన్న గొడవలు భవిష్యత్తుకు భారమవుతాయి

**- ఈ-పెట్టి కేసుల్లో 90 మందికి జరిమానా**

**- బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు**

**- ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని ఉప్పల్ పోలీసుల విజ్ఞప్తి**



ఉప్పల్, జూన్ 18 (మీడియా టుడే ప్రతినిధి):
ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గొడవలకు పాల్పడటం, చిన్న చిన్న వివాదాలకు సంబంధించి నమోదైన ఈ-పెట్టి కేసులపై పోలీసులు చర్యలు చేపట్టారు.గురువారం మార్నింగ్ కోర్టులో 90 మందిని హాజరుపరిచి వారితో జరిమానాలు చెల్లింపజేశారు. చిన్న కారణాలతో గొడవలకు దిగి పోలీస్ కేసుల్లో ఇరుక్కొని భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవద్దని ఉప్పల్ పోలీసులు ప్రజలకు సూచించారు.ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**-గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్**

మర్కూక్ (మీడియా టు డే జూన్18 )



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామరకుంట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు.ఈపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుదని,ప్రవేటు విద్య సమస్తలకు దిటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేసూతున్నాయి అని అన్నారు.గురువులు చెప్పిన పాటలను శ్రద్దగా వినాలాలి అని,విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ దేవి విజయా రమేష్ స్కూల్ హెచ్ఎం రజిత,స్కూల్ టీచర్లు,వార్డ్ మెంబర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల మండల ఉపసర్పంచుల ఫోరం నూతన కమిటీ ఏర్పాటు

**ఉపాధ్యక్షుడిగా ధీకొండ ప్రేమ్‌నాథ్ ఎంపిక**

జగిత్యాల మీడియా టుడే జూన్ 18



జగిత్యాల పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్టా కార్తీక్, ప్రధాన కార్యదర్శి మెరుగు జంపన్న, అలియా జానీ, ఉపాధ్యక్షులు గణవేని నందిని, మల్లేష్ యాదవ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు ముత్యాల స్వామి ఆధ్వర్యంలో జగిత్యాల మండల ఉపసర్పంచుల ఫోరం నూతన కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ధర్మారం గ్రామానికి చెందిన ధీకొండ ప్రేమ్‌నాథ్‌ను మండల ఉపసర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడిగా నియమించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులు ఉపసర్పంచుల సమస్యల పరిష్కారం, గ్రామాల సమగ్ర అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు, ఉపసర్పంచులు నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, ఉపసర్పంచుల హక్కుల పరిరక్షణతో పాటు గ్రామీణాభివృద్ధికి కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు.

## జల్సాలకు అలవాటు పడి దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్

మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 18 :



నిజామాబాద్ పట్టణంలోని శాంతినగర్ ప్రాంతంలో ఇటీవల జరిగిన చోరీ కేసును పోలీసులు నేరస్థుడిని అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన నేరస్తుడు రియాజ్ ఖాన్ 33 సంవత్సరాలు తండ్రి అఫ్జల్ ఖాన్ కుమారుడు, శాంతినగర్ నివాసిగా పోలీసులు గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం జల్సాలకు అలవాటు పడిన రియాజ్ ఖాన్ కు డబ్బులు కొరత ఏర్పడడంతో దొంగతనాలకు అలవాటు పడ్డారని తెలిపారు. ఈ క్రమంలో జూన్ 17 న రాత్రి సుమారు రెండు గంటల సమయంలో శాంతి నగర్ కు చెందిన అజ్మీర్ బేగం ఇంటిలోకి చొరబడి బీరువాను పగలగొట్టి అందులో ఉన్న 1,20,000 నగదు, ఆరు గ్రాముల బంగారం చెవి కమ్మలు, 20 తులాల వెండి పట్టా గొలుసులను దొంగలించినట్లు పోలీసులు తెలిపారు. గురువారం ఖిల్లా చౌరస్తా వద్ద అనుమానస్పదంగా ఉన్న నేరస్తుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు అతని వద్ద నుండి రూ.1,10,000 నగదు చోరీకి ఉపయోగించిన ఒక ఇనుప సుత్తెను పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్ కు కోర్టులో హాజరు పరిచినట్లు పోలీసు అధికారులు తెలిపారు. గతంలో రియాజ్ ఖాన్ పై పలు కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులు ఉన్నాయి నిజామాబాద్ 1టౌన్ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు, 3 టౌన్ పోలీస్ స్టేషన్ లో మరొక కేసు నమోదు అయినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఆవేదనతో చనిపోయిన మణెమ్మ కుటుంబాన్ని పరామర్శించిన పట్నం నరేందర్ రెడ్డి

మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:



కోస్గి మున్సిపల్ 9 వ వార్డుకు చెందిన మణెమ్మ ఇందిరమ్మ ఇల్లు రాలేదని చనిపోవడం జరిగింది. కోస్గిలో ఇంత జరిగినా ఇక్కడ ఉన్న స్థానిక నాయకులు, తిరుపతి రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించలేదు.వారి కుటుంబాన్ని పరామర్శించిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి వారికి ఆర్థిక సహాయం చేశారు. ఉండడానికి ఇందిరమ్మ ఇల్లు కోసం కోస్గి కమిషనర్ కాళ్లు మొక్కి వేడుకున్న ఇల్లు దక్కని నిర్భాగ్యురాలు మన్నెమ్మ ఈరోజు దీనస్థితిలో కళ్ళు మూశారు.! ఆమె కుటుంబానికి అన్ని రకాలుగా ఆదుకోని వారికి ఆర్థిక సహాయం చేయాలని స్థానిక అధికారులను డిమాండ్ చేశారు.

# తెలంగాణలో విశ్వవిద్యాలయాల పరిస్థితి దారుణం

**-రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి- జిల్లాలోని ప్రాజెక్టుల్లో పూడిక తొలగింపు పై దృష్టి సారించాలి..**

**పసుపు బోర్డ్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్.. - మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ...**



నిజామాబాదు జూన్18 (మీడియా టుడే ప్రతినిధి):
తెలంగాణలో విశ్వవిద్యాలయాల పరిస్థితి దారుణంగా మారిందని రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ గవర్నర్, మాజీ కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ తెలిపారు. గురువారం ఆయన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ దత్తాత్రేయ మాట్లాడుతూ.. తెలంగాణలో ఉన్న 19 విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ల పోస్టులు భారీగా ఖాళీగా ఉన్నాయన్నారు. అలాగే విశ్వవిద్యాలయాలకు తగిన నిధులు అందకపోవడం వల్ల పరిశోధన ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, ఇతర మౌలిక సదుపాయాలు ఘోరంగా ఉన్నాయన్నారు. బడ్జెట్లో విద్యకు నిధులు కూడా అంతంత మాత్రమే కేటాయించడం దారుణం అన్నారు. 2026-27 బడ్జెట్లో విద్య రంగానికి కేవలం 8.2 శాతం మాత్రమే కేటాయించడం తగదన్నారు. తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సిఫారసు ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో కనీసం 18 శాతం విద్యకు కేటాయించాలని సూచించిందని గుర్తు చేశారు. జిల్లాలో నిజాంసాగర్ ప్రాజెక్టు ఉత్తర తెలంగాణకు జీవనాడి అని మాజీ గవర్నర్ దత్తాత్రేయ తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా గతంలో 2.75 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడిందని, ప్రాజెక్టు ప్రభావం ఆయకట్టు మార్పులు ఇతర కారణాలవల్ల ప్రస్తుతం ఆయకట్టు 2.35 లక్షల ఎకరాలకు తగ్గిందన్నారు. ప్రధానంగా పూడిక తొలగింపు, కాలువలు, ఆధునీకరణ నీటి నిల్వ సామర్థ్యం పెంపు వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అలాగే మోర్తాడ్ బాల్కొండ ఆర్మూర్ ప్రాంతాల రైతులు ఇప్పటికీ సాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పెద్ద వాగు వంటి ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో నిర్మించి ప్రతి ఎకరాకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ పై అనేక హామీలు ఇచ్చిందన్నారు. కానీ రెండున్నరలు గడిచిన దానిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. పసుపు రైతులతో సమావేశంజిల్లా పసుపు రైతులతో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో జిల్లాలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. బోర్డు ద్వారా పసుపు ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ పెరిగిందన్నారు. ప్రధానంగా ఎగుమతులు పెరగడం, విలువ ఆధారిత ఉత్పత్తులకు ప్రోత్సాహం లభించడం, రైతులకు మెరుగైన ఆదాయం అందడం వంటి ప్రయోజనాలు కలుగుతున్నాయన్నారు. పార్టీ కోసం బూతు స్థాయి కార్యకర్తల నుంచి నాయకుల వరకు అందరూ కష్టపడాలని బిజెపి నాయకులకు కార్యకర్తలకు ఆయన సూచించారు. పదవులు ఉన్నా లేకున్నా పార్టీ కోసం పని చేయాలన్నారు. భవిష్యత్తులో మహిళా బిల్లు, డిలిమిటేషన్ కచ్చితంగా అమలవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, సీనియర్ నాయకులు భూపతి రెడ్డి, టక్కర్ హనుమంత్ రెడ్డి, బీజేపీ ఫ్లోర్ లీడర్ ప్రమోద్, ముక్కా దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి

**బీ.ఎల్.ఓలు, సూపర్వైజర్లకు శిక్షణ తరగతులు**

**తప్పిదాలకు తావులేకుండా చిత్తశుద్ధితో నిర్వహించాలి - కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నిజామాబాదు జూన్18 (మీడియా టుడే ప్రతినిధి):
పారదర్శక ఓటరు జాబితా కోసం ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఈ నెల 25 నుండి ప్రారంభం కానున్న ఎస్.ఐ.ఆర్ సర్వేను పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో గురువారం నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గ బూత్ లెవెల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఎస్.ఐ.ఆర్ సర్వే నిర్వహణ తీరుతెన్నులపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎస్.ఐ.ఆర్ సర్వే ఎలా చేయాలి, ఏయే అంశాలను పరిశీలించాలి, ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, పాటించాల్సిన పద్ధతులపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి కీలక అంశాలను వివరిస్తూ బీ.ఎల్.ఓలకు దిశానిర్దేశం చేశారు.ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25 నుండి జూలై 24 వరకు బీఎల్ఓ లు ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటరు మ్యాపింగ్ ను పూర్తి చేయాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ నిర్వహణలో పాల్గొంటున్న బీ.ఎల్.ఓలకు సర్వే కాలంలో నెల రోజుల పాటు వారివారి శాఖలకు సంబంధించిన దైనందిన విధుల నుండి మినహాయింపు కల్పించారని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎస్.ఐ.ఆర్ పైనే పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరిస్తూ, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పకడ్బందీగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు ఇతర ప్రాంతానికి శాశ్వతంగా వలస వెళ్ళారా, మృతి చెందారా, రెండు చోట్ల పేర్లు ఉన్నాయా అనే అంశాలను నిశితంగా గమనించాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ సర్వే వివరాల ఆధారంగానే ఓటరు జాబితాను రూపొందించనున్న దృష్ట్యా పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే జరపాలని హితవు పలికారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఏవైనా సందేహాలు ఉంటే ఏమాత్రం సంకోచించకుండా శిక్షణ తరగతులలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఒక్క ఓటరు కూడా తప్పిపోకుండా చూడాలని, ప్రజాప్రతిదీ నిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఇతర వి.ఐ.పీల మ్యాపింగ్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓ.టీ.పీని ఇతరులకు తెలుపకుడదని, ఇలా చేయడం నేరంగా పరిగణించబడుతుందని జాగ్రత్తలు సూచించారు. ప్రతి ఓటరుకు రెండు చొప్పున ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలని, వాటిని ఓటరు సరైన విధంగా పూరించారా అన్నది పరిశీలించాలని అన్నారు. పూరించిన ఒక ఫారంను తీసుకుని, మరో ఫారంను ఓటరుకు ఎక్ నాలెడ్జ్ రూపంలో అందించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రీ-మ్యాపింగ్ చేసుకున్న ఓటర్లకు సంబంధించి కూడా ఏవైనా మార్పులు చేయాల్సి ఉంటే, వాటిని సరి చేయవచ్చని తెలిపారు. ఒక కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు కలిగి ఉండేలా చూడాలన్నారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తవుతున్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించబడుతుందని, ఈ మేరకు కొత్త ఓటర్లు ఉంటే ఫారం-6 తో పాటు ధృవీకరణ పత్రం తీసుకోవాలని తెలిపారు. ఉపాధి నిమిత్తం విదేశాలలో ఉంటున్న వారి ఎన్యుమరేషన్ ఫారంపై వారి కుటుంబ పెద్ద సంతకం తీసుకోవచ్చని సూచించారు. 01 జూలై 1987కు ముందు జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని, తల్లిదండ్రుల పత్రాలు అవసరం లేదన్నారు. 01 జూలై 1987 నుంచి 02 డిసెంబర్ 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లి లేదా తండ్రి, తాతయ్య లేదా నానమ్మ ఎవరిదైనా ఒకరి ధ్రువపత్రం సమర్పించాలని, 02 డిసెంబర్ 2004 తర్వాత జన్మించిన వారు స్వీయ ధృవీకరణతో పాటు తల్లిదండ్రులు ఇద్దరి ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉంటుందని సూచించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడుతుందని, ముసాయిదా జాబితా అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, దరఖాస్తులను పరిష్కరించి, అక్టోబర్ 01న తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలో బీ.ఎల్.ఓల కృషితో జిల్లాలోనే అత్యధికంగా ప్రీ-మ్యాపింగ్ 93.5 శాతం జరిగిందని, ప్రస్తుత చివరి దశలో ఇదేవిధమైన కృషిని కొనసాగిస్తూ వంద శాతం మ్యాపింగ్ జరిగేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. షెడ్యూల్ మేరకు నిర్ణీత గడువు లోపు ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పక్కాగా పూర్తయ్యేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలకు సూచించారు. శిక్షణా తరగతులలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, ఏఈఆర్ఓలు, బీ.ఎల్.ఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# అభయ యాప్ ఫేజ్-3తో ప్రయాణికుల భద్రతకు మరింత భరోసా

**100 ఆటోలకుూ= కోడ్‌లు, డ్రైవర్లకు ప్రమాద భీమా పత్రాల పంపిణీ**

**ట్రాఫిక్ నిబంధనలు పాటించండి.. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దు**

**ప్రయాణికులకు ఆటోలో సురక్షితంగా ప్రయణిస్తున్నామనే నమ్మకం కలిగించాలి**

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**




రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 18
: ప్రయాణికుల భద్రతకు మరింత భరోసా కల్పించే లక్ష్యంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న అభయ యాప్ (వీ ాఖూ ×ా ాూఖీజు) ఫేజ్-3 కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో 100 ఆటోలకు అభయ ూ= కోడ్‌లను అనుసంధానం చేసి, ఆటో డ్రైవర్లకు ప్రమాద భీమా పత్రాలను జిల్లా ఎస్పీ అందజేశారు.ఈకార్యక్రమం ద్వారా ప్రయాణికులకు సురక్షిత ప్రయాణంపై మరింత నమ్మకం కల్పించడంతో పాటు, ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ....ఆటోలో ప్రయాణించే ప్రతి ప్రయాణికుడు తాము సురక్షితంగా ప్రయాణిస్తున్నామనే నమ్మకం కలిగేలా ఆటో డ్రైవర్లు వ్యవహరించాలని సూచించారు. అభయ యాప్ ద్వారా ఆటోలకు ప్రత్యేక ూ= కోడ్‌లను అనుసంధానం చేయడం వల్ల ప్రయాణికులు ఆటో వివరాలను సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.అభయ యాప్ ద్వారా ఆటోలో ముద్రించిన ూ= కోడ్‌ను స్కాన్ చేస్తే డ్రైవర్ ఫోటో, ఫోన్ నంబర్, వాహన వివరాలు అందుబాటులోకి వస్తాయని, అత్యవసర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ కాల్ లేదా పిర్యాదు చేస్తే వాహనం లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరి, సమీప పోలీసులు వెంటనే స్పందించి రక్షణ చర్యలు చేపడతారన్నారు.మహిళలు, ప్రయాణికులు ఆటో ఎక్కే ముందు తప్పనిసరిగా ూ= కోడ్ స్కాన్ చేసుకోవాలని, అలాగే ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, అసభ్య ప్రవర్తన, హిట్ అండ్ రన్ ఘటనలు లేదా ఆటోలో మరిచిపోయిన వస్తువులపై కూడా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు.రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అలాగే ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అభయ యాప్ తో వాహనాల డ్రైవర్లకు 50 రూపాయలతో యాక్సిడెంటల్ డెత్ కు లక్ష రూపాయల ఇన్సూరెన్స్ వచ్చేలా ఒక సంస్థతో అనుసంధానం చేసి ప్రమాద భీమా పత్రాలు అందించడం జరిగిందని దీనిని ప్రతి సంవత్సరం 50 రూపాయలతో రిన్యువల్ చేసుకోవాలన్నారు.ప్రమాద భీమా ద్వారా ఆటో డ్రైవర్లు మరియు వారి కుటుంబాలకు భద్రత కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఎస్పీ వెంట ఆర్.ఐ సురేష్ ,ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ శ్రీనివాస్, అభిచరణ్ ,ఆటో డ్రైవర్లు ఉన్నారు.

# నాణ్యమైన విద్యను అందించాలి

**-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.**

**-మహబూబ్ నగరంలో ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఘనంగా ప్రారంభం**





మహబూబ్‌నగర్. జూన్ 18(మీడియా టుడే):-
మహబూబ్ నగర్ నగరంలో బైపాస్ రోడ్ దగ్గర నూతనంగా నిర్మితమైన ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో నాణ్యమైన విద్య ఎంతో అవసరమైందని, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అందరిదని తెలిపారు. ఆధునిక సదుపాయాలతో కూడిన విద్యాసంస్థలు విద్యార్థులలో సృజనాత్మకత, ప్రతిభను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ వంటి విద్యాసంస్థలు మహబూబ్ నగర్ విద్యా రంగానికి కొత్త దిశను చూపిస్తాయని అభిప్రాయపడ్డారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించేందుకు కట్టుబడి ఉన్నదని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సమగ్ర విద్యను అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి , మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ యాదవ్ , పాఠశాల డైరెక్టర్లు రవి నాయక్, నర్సింహ , మనోహర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా అమ్మితే కఠిన చర్యలు



**రాయికల్-మీడియా టుడే-జూన్ 18:**
గుడుంబా అమ్మిన సరఫరా చేసిన కఠిన చర్యలు కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ సర్వేశ్వర్ హెచ్చరించారు. రాయికల్ మండలం అల్లీపూర్, రాజనగర్ తండా, ఒడ్డెలింగాపూర్, రాయికల్ ఒడ్డెర కాలనీలలో ఎక్సైజ్ అధికారులు గురువారం దాడులు నిర్వహించగా.... అల్లిపూర్ కు చెందిన శ్రీరాముల యమున నాటు సారాయి విక్రయిస్తుండగా పట్టుకొని....2 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకోని ఆమెపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తదుపరి గతంలో నాటుసారాయి అమ్మిన అనుమానస్పదం ఉన్న ఐదుగురు వ్యక్తులను తహశీల్దార్ నాగార్జున ముందు బైండోవర్ చేశారు. మండలంలో ఎవరైనా గుడుంబాను అమ్మిన సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదే విధంగా గుడుంబా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలు బెల్లం, పట్టిక విక్రయించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు. ఈ దాడుల్లో ఎస్సై స్వప్న, ట్రైనీ ఎస్సై హారిక, సిబ్బంది బండి నారాయణ, మహేందర్, వెంకటేష్, సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

## అనంతారంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు : భక్తిశ్రద్ధలతో వేడుకలు.




**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 18 :**
ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామదేవత పోచమ్మ బోనాలను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా బయలుదేరగా యువకులు కేరింతలు కొడుతూ వేడుకలకు ఉత్సాహాన్ని తీసుకొచ్చారు.శివశక్తుల పూనకాల నడుమ గ్రామదేవత పోచమ్మ ఆలయానికి చేరుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని,ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బోనాల వేడుకల్లో గ్రామ ప్రజలు,మహిళలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.

## పెన్షన్ లబ్ధిదారుల ఆధారీకరణ గడువు పొడిగింపుకు రాచకొండ శివ కుమార్ కృషి

- ప్రజావాణిలో వినతికి స్పందించిన ప్రభుత్వం
- జూన్ 22 వరకు ఆధారీకరణకు అవకాశం
- అర్హులైన లబ్ధిదారులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి



**ఉప్పల్, జూన్ 18 (మీడియా టుడే ప్రతినిధి):**
పెన్షన్ లబ్ధిదారుల ఆధారీకరణ గడువును పొడిగించాలని కోరుతూ ప్రజావాణిలో జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన బీరప్పగడ్డ డివిజన్ బీజేపీ యువ నాయకులు, బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శివ కుమార్ వినతికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది.దీంతో పెన్షన్ లబ్ధిదారుల ఆధారీకరణ గడువును జూన్ 22 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. అర్హత కలిగిన ప్రతి పెన్షన్ లబ్ధిదారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధారీకరణ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని రాచకొండ శివ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## నేడే జరిగే జిల్లా కిసాన్ మేళా కార్యక్రమాని విజయవంతం చేయండి!

**ప్రాజెక్టు డైరెక్టర్ ఆత్మ జయశంకర్ భూపాలపల్లి జిల్లా జె బాపు**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి వీడియో టుడే జూన్ 18**
నేడు జిల్లా స్థాయి లో జరిగే కిసాన్ మేళా కార్యక్రమాన్నికి శుక్రవారం ఎస్ ఆర్ గార్డెన్ కుందురుపల్లిలో ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించే కార్యక్రమానికి రైతులు రైతు అనుబంధ సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆత్మ జయశంకర్ భూపాలపల్లి జిల్లా జె బాపు ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మ ఏటీఎంఏ పథకం ఆధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ విభాగాలు ఆధునిక సాంకేతికత రైతులకు చేరువచేసే ఉద్దేశంతో నిర్వహించే తలపెట్టిన కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు రాహుల్ శర్మ జిల్లా కలెక్టర్ చైర్మన్ ఆత్మ జయశంకర్ భూపాలపల్లి పాల్గొననున్నారు.

## రైలు బడి పాఠశాలలలో అక్షరాభ్యాసం



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 18**
గురువారం రోజు రైలు బడి ఎంపీపీ ఎస్ కందికట్కూరు ఎస్సీ కాలనీ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లంతకుంట మండల విద్యాధికారి చెప్యాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రైలు బడి పాఠశాలలో ఈ సంవత్సరం ఒకటవ తరగతిలో 14 మంది విద్యార్థిని విద్యార్థులు అక్షరాభ్యాసం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది మన గవర్నమెంట్ పాఠశాలల బలోపేతానికి ఒక నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ వేణు రావు మరియు వార్డు మెంబర్లు జనగం అర్చన మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి , ఉపాధ్యాయులు అనువోజు రాజు , అంగన్వాడీ టీచర్లు లక్ష్మీ , జ్యోతి జయలక్ష్మి తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధికై కాంగ్రెస్ పార్టీ కృషి

**- ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్‌నగర్.జూన్18 (మీడియా టుడే):-**
పేదల పక్షాన నిలబడి వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని ఓబ్లాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత ఏడాది మన నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ఈ సంవత్సరం కూడా అదే స్థాయిలో ఇండ్లు రానున్నాయని స్పష్టం చేశారు. పేదలకు సొంత ఇల్లు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా, సమాజంలో గౌరవప్రదమైన స్థానం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల వరకూ చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి , గ్రామ సర్పంచ్ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కుర్మయ్య, ఉప సర్పంచ్ చంద్రకళ, నాయకులు రామచంద్రయ్య , శ్రీనివాస్ యాదవ్, మాధవ రెడ్డి, రఘు నాయక్, మల్లు అనిల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, వెంకట్ రాములు, గోవింద్ యాదవ్, దాసు, కోడూరు రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయానికి బీజేపీ అండ

**అంకుషాపూర్‌లో 'పిట్టల ఆర్గానిక్ ఫాం' సందర్శించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి**

**రసాయన రహిత ఆహారంతోనే ప్రజారోగ్యం.. చిన్న రైతులకు ఆదర్శంగా సేంద్రియ సాగు**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూన్ 18) :**
ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభదాయకంగా మారడమే కాకుండా ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తోందని బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. రసాయన రహిత సాగును ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయం పెరగడంతో పాటు గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం అంకుషాపూర్ గ్రామంలోని 'పిట్టల ఆర్గానిక్ ఫాం'ను ఏనుగు సుదర్శన్ రెడ్డి సందర్శించారు. ఫాంలో అమలు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, దేశీ నాటు కోళ్ల పెంపకం, మైక్రోగ్రీన్స్ ఉత్పత్తి, జీవామృతం వినియోగం తదితర అంశాలను కార్యక్రమ కన్వీనర్ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

**ప్రకృతి సాగుతో స్థిరమైన ఆదాయం:**
అతి తక్కువ విస్తీర్ణంలోనే స్థిరమైన ఆదాయం పొందుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న పిట్టల శ్రీశైలం కృషిని ఏనుగు సుదర్శన్ రెడ్డి అభినందించారు. చిన్న, సన్నకారు రైతులు కూడా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా తక్కువ పెట్టుబడితో మెరుగైన లాభాలు సాధించవచ్చని సూచించారు. ప్రకృతి సాగు వల్ల ఉత్పత్తి వ్యయం తగ్గడంతో పాటు నాణ్యమైన, రసాయన రహిత ఆహారం ప్రజలకు అందుతుందని తెలిపారు.ఆత్మనిర్భర్ భారత్, వికసిత భారత్ లక్ష్యాల సాధనలో ప్రకృతి వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఏనుగు రాజిరెడ్డి, సీనియర్ నాయకుడు కాలేరు రామోజీ, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కొలిచెలిమి కృష్ణ, మండల అధ్యక్షుడు బస్వరాజు గౌడ్, ప్రధాన కార్యదర్శులు పూలు భాస్కర్ గౌడ్, మన్యం, సుధాకర్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల సరఫరాలో పారదర్శకతకు "ఫ్రేమ్‌వర్క్ ఫర్టిలైజర్ సేల్" యాప్

**మొబైల్ ద్వారానే ఎరువుల బుకింగ్ సౌకర్యం**

**. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో ప్రయోగాత్మక అమలు : జిల్లా వ్యవసాయ అధికారి కే. చంద్రకళ**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూన్ 18):**
ఎరువుల సరఫరాలో పారదర్శకతను పెంపొందించడంతో పాటు రైతులకు సులభంగా ఎరువులు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు " ఫ్రేమ్‌వర్క్ ఫర్టిలైజర్ సేల్ " యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చాయని గురువారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ అధికారి కే. చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ మొబైల్ ఫోన్‌లోనే యూరియా, డీఏపీ, ఎన్‌పీకే, పొటాష్ తదితర ఎరువులను ముందస్తుగా బుక్ చేసుకునే అవకాశం కల్పించారని చెప్పారు. రైతులు ఆధార్ నంబర్, మొబైల్ నంబర్‌తో యాప్‌లో నమోదు చేసుకుని అవసరమైన ఎరువుల రకం, పరిమాణాన్ని ఎంపిక చేసి సమీపంలోని ఎరువుల విక్రయ కేంద్రంలో బుకింగ్ చేసుకోవచ్చన్నారు.

**యాప్ వినియోగ విధానం:**
మొదట రైతులు తమ మొబైల్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఆధార్ వివరాలతో నమోదు చేసుకోవాలి. అనంతరం అవసరమైన ఎరువుల రకం, పరిమాణాన్ని ఎంపిక చేసి సమీప విక్రయ కేంద్రాన్ని ఎంచుకుని బుకింగ్‌ను నిర్ధారించాలి. బుకింగ్ పూర్తయిన తర్వాత వచ్చే ధృవీకరణ సంఖ్య ఆధారంగా ఆయా కేంద్రాల్లో ఎరువులను పొందవచ్చని తెలిపారు.




**రైతులకు కలిగే ప్రయోజనాలు:**
ఈ యాప్ ద్వారా ఎరువుల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సిన అవసరం ఉండదని, సమీప కేంద్రాల్లో అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వల వివరాలను కూడా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను నియంత్రించేందుకు ఇది దోహదపడుతుందని వివరించారు. కౌలు రైతులు, పత్రాలు లేని సాగుదారులు కూడా ఈ యాప్ ద్వారా ఎరువులను కొనుగోలు చేసుకునే అవకాశం ఉందన్నారు. యాప్ వినియోగంపై ఏవైనా సందేహాలు ఉంటే సమీప రైతు వేదికలు, వ్యవసాయ విస్తరణ అధికారులు లేదా మండల వ్యవసాయ కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు.

**రెండు జిల్లాల్లో తొలిదశ అమలు:**
"ఫ్రేమ్‌వర్క్ ఫర్టిలైజర్ సేల్" యాప్‌ను తొలిదశలో ప్రయోగాత్మకంగా మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో అమలు చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి కే. చంద్రకళ తెలిపారు. ఈ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకుని ఎరువుల కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేసుకోవడంతో పాటు ఎరువుల కొరత, అనవసర ఇబ్బందులను నివారించుకోవచ్చని ఆమె పేర్కొన్నారు.

# మహిళా బిల్డింగ్ తో పాటు 30 లక్షల రూపాయలతో ఎరువుల గోదాం

**భావన భూమి పూజ కార్యక్రమం - మానాల మోహన్ రెడ్డి**



**నిజామాబాదు జూన్18 (మీడియా టుడే ప్రతినిధి):**
కమ్మర్ పల్లి మండలంలోని అమీర్ నగర్ గ్రామంలో మహిళా భవన భూమి పూజ కార్యక్రమంలో రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్రంలో ప్రతి మహిళ సంఘానికి గ్రామంలో మహిళా సంఘం బిల్డింగ్ ఉండాలని ఒక సంకల్పాన్ని తీసుకున్నటువంటి సందర్భంలో అందులో భాగంగానే అమీర్ నగర్ గ్రామంలో కూడా 10 లక్షల రూపాయలతో మహిళా సంఘం బిల్డింగ్ మంజూరు కావడం జరిగింది దానికి సంబంధించిన పనులు ఈరోజు ప్రారంభించారు.ఈ రాష్ట్రంలో మహిళల సంక్షేమం కోసం మహిళల ఉన్నతి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేసినటువంటి కార్యక్రమాలను వాటిని అనుసరిస్తున్న విధానాలకు ఖచ్చితంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి ప్రత్యేకంగా అమీర్ నగర్ మహిళా సంఘాల పక్షాన కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ,అమీర్ నగర్ గ్రామంలో ఈ మహిళా బిల్డింగ్ తో పాటు 30 లక్షల రూపాయలతో ఎరువుల గోదాం కూడా మంజూరు చేయడం జరిగింది అవి కూడా పనులు నడుస్తున్నాయి, అదే విధంగా ఈ గ్రామలో సబ్ స్టేషన్ సంబంధించి కూడా గవర్నమెంట్ కి ప్రపోసల్ పంపించటం జరిగింది అని తెలిపారు. సబ్స్టేషన్ మంజూరు కి కృషి చేస్తాం కచ్చితంగా ఒక్కొక్కటిగా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.ఈ సందర్భంగా మంత్రులు భట్టి విక్రమార్క కి సుదర్శన్ రెడ్డి కి మహేష్ కుమార్ సారథ్యంలో మన గ్రామం తో పాటు జిల్లాలో అన్ని గ్రామాలను ముందుకు తీసుకుపోయే విధంగా ముందుకు వెళ్దామని అన్నారు . మహిళలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం ,ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి మహిళలందరూ ఈ రోజు బస్సులో యజమానులుగా మారారు అదేవిధంగా సౌర విద్యుత్ రంగంలోకి వెళ్లారు అదే విధంగా పడి ప్రపోట్మెంట్ సెంటర్ లను మహిళా సంఘాలకే ఇచ్చి ఆర్థికంగ పరిపూష్టి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నం చాలా హర్షనీయం ఖచ్చితంగా మహిళలకు ఏ అవకాశాలు ఉన్న ఆ అవకాశం అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి మండల ప్రెసిడెంట్ భాస్కర్ , మాజీ ప్రెసిడెంట్ రవి , ఇనయత్ నగర్ సర్పంచ్ బానవత్ లలిత రాములు నాయక్ , ఉపసర్పంచ్ మకిలి అనిల్ , డీసీసీ కార్యదర్శి పొడెండ్ల సంజీవ్ గ్రామ శాఖ అధ్యక్షులు కందరి భూమరెడ్డి, క్యాతం గంగారెడ్డి , కనూరి లింబాద్రి పుప్పాల నర్సయ్య రాజుల రమేష్ శ్రవణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోబోటిక్ టెక్నాలజీలతో క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో విప్లవాత్మక మార్పులు

మహబూబ్ నగర్, జూన్ 18 (మీడియాతో టుడే ప్రతినిధి )
క్యాన్సర్ చికిత్స రంగంలో గత దశాబ్ద కాలంగా గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, రోబోటిక్ సర్జరీ మరియు ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ వంటి ఆధునిక సాంకేతికతలు రోగులకు మరింత సురక్షితమైన, సమర్థవంతమైన చికిత్సను అందిస్తున్నాయని డాక్టర్ రాజేష్ గౌడ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ, గతంలో క్యాన్సర్ శస్త్రచికిత్సల ప్రధాన లక్ష్యం కేవలం వ్యాధిని తొలగించడం మాత్రమే కాగా, ప్రస్తుతం రోగికి మెరుగైన జీవన నాణ్యతను అందిస్తూ పూర్తి నయం చేయడంపై దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. పెద్ద కోతలు లేకుండా కేవలం 8 మిల్లీమీటర్ల చిన్న రంధ్రాల ద్వారా శస్త్రచికిత్స చేయడం వల్ల రోగులకు తక్కువ నొప్పి, తక్కువ రక్తనష్టం, చిన్న మచ్చలు, వేగవంతమైన కోలుకునే అవకాశం ఉంటుందని వివరించారు.మహిళల క్యాన్సర్లలో, ముఖ్యంగా గర్భాశయ మరియు అండాశయ క్యాన్సర్ల చికిత్సలో రోబోటిక్ సర్జరీ అత్యుత్తమ ఫలితాలను ఇస్తోందన్నారు. రాడికల్ హిస్టరెక్టమీ, లింఫ్ నోడ్ డిసెక్షన్ వంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలను సురక్షితంగా నిర్వహించవచ్చని తెలిపారు. గతంలో నాలుగు నుంచి ఐదు రోజులపాటు ఆసుపత్రిలో ఉండాల్సి వచ్చేదని, ప్రస్తుతం చాలామంది రోగులను 24 గంటల్లోనే డిశ్చార్జ్ చేయగలుగుతున్నామని చెప్పారు.రొమ్ము క్యాన్సర్ చికిత్సలో ఫ్లోరోసెన్స్ గైడెడ్ టెక్నాలజీ కొత్త అవకాశాలను తెరచిందన్నారు. ప్రత్యేక డై సహాయంతో క్యాన్సర్ ప్రభావితమైన సెంటినెల్ లింఫ్ నోడ్స్‌ను గుర్తించి, అవసరమైన వాటిని మాత్రమే తొలగించవచ్చని వివరించారు. దీని వల్ల చేతి వాపు, నొప్పి, ఇతర సమస్యలు గణనీయంగా తగ్గి రోగుల జీవన నాణ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ప్రోస్టేట్, బ్లాడర్, కిడ్నీ, అడ్రినల్ ట్యూమర్ల చికిత్సలో కూడా రోబోటిక్ టెక్నాలజీ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. ముఖ్యంగా ప్రోస్టేట్, బ్లాడర్ క్యాన్సర్లలో నరాలను కాపాడే విధంగా శస్త్రచికిత్స నిర్వహించడం ద్వారా మూత్ర నియంత్రణ, ఇతర శారీరక విధులను మెరుగ్గా సంరక్షించవచ్చని తెలిపారు.కిడ్నీ క్యాన్సర్లలో రోబోటిక్ సర్జరీ ద్వారా ట్యూమర్ ఉన్న భాగాన్ని మాత్రమే తొలగించి మిగిలిన ఆరోగ్యకరమైన కిడ్నీని కాపాడే 'పార్షియల్ నెఫ్రెక్టమీ' ఎక్కువగా చేయగలుగుతున్నామని, దీంతో పూర్తి కిడ్నీ తొలగించాల్సిన అవసరం తగ్గి క్యాన్సర్ నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధ్యమవుతున్నాయని డా. రాజేష్ గౌడ్ వివరించారు.



# మొహర్రం వేడుకలు



**రాయికల్-మీడియా టుడే-జూన్ 18:**
రాయికల్ పట్టణంలోని బస్టాండ్ లో గురువారం మొహర్రం పిరిలను మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ దంపతులు దర్శించుకున్నారు. మత సామరస్యానికి ప్రతీకగా పండగ జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు సామల్ల ప్రసాద్, ఎండి జమీల్, ఎస్కే మోసిన్, తోకల దయాకర్, ఎండి సుదీర్, జంబుకా నాగేష్, అయిత నరేందర్. ఎస్.కె దస్తగిరి, మున్వర్, ఎండి అప్రోచ్, గుగ్గిళ్ళ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

## యాక్టివా వాహనం, మొబైల్ స్వాధీనం:



**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి**
మెదక్, రామాయంపేట మండలం అకన్నపేట రైల్వే గేటు వద్ద అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ టి. నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో మెదక్ పట్టణానికి చెందిన కేంద్రె నిఖిల్, చింతకుంట ప్రేమ్‌కుమార్‌లను అదుపులోకి తీసుకున్నారు. నిందితులు హోండా యాక్టివా వాహనంపై మెదక్ పట్టణానికి గంజాయిని అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుబడినట్లు అధికారులు తెలిపారు. వారి వద్ద నుంచి 140 గ్రాముల గంజాయి, హోండా యాక్టివా వాహనం, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ దాడి కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు టి. నరేందర్, గోపాల్ (డీటీఎఫ్ మెదక్), ఎస్ఐలు ఎస్. హరీష్, బిక్షపతి, ట్రైనీ ఎస్ఐ ఎండి. షరీఫ్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తోందని అధికారులు పేర్కొన్నారు. గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

## సమాజ అభివృద్ధి సాధ్యం : యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్‌నగర్, జూన్ 18 ( మీడియా టుడే ప్రతినిధి )**
: మహబూబ్‌నగర్ నగరంలోని బైపాస్ రోడ్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో నాణ్యమైన విద్య ఎంతో అవసరమైందని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు సమాన విద్యా అవకాశాలు కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యాసంస్థలు విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, ప్రతిభను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ వంటి విద్యాసంస్థలు మహబూబ్‌నగర్ విద్యా రంగానికి కొత్త దిశను చూపించడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపింది. ఆధునిక బోధనా విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం, సహపాఠ్య కార్యక్రమాల ద్వారా సమగ్ర విద్యను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జిమధుసూదన్ రెడ్డి తోపాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ యాదవ్, పాఠశాల డైరెక్టర్లు రవి నాయక్, నర్సింహ, మనోహర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరికోత కోసం వచ్చి దొంగతనానికి పాల్పడ్డ ముఠా అరెస్ట్



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 18 :**
నిజామాబాద్ జిల్లాలోని పలు గ్రామాల్లో హర్యానా నుండి వరి కోతల పనుల కోసం వచ్చి జిల్లాలో దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు నగర సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ 3వ టౌన్ ఎస్సై హరిబాబు తెలిపారు. నగరంలో ఈ ముఠా ఎనిమిది దొంగదనాలకు పాల్పడిందని 3వ టౌన్ పరిధిలో రెండు 5వ టౌన్ లో రెండు ఆర్మూర్ లో రెండు మాక్లూర్ లో ఒకటి దొంగతనాలు చేశారని అధికారులు తెలిపారు. దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులు రింకు సింగ్, రవి సింగ్, అమన్ దీప్ సింగ్ లు అరెస్ట్ చేశారు. ముఖ్యంగా ఈ ముఠా దేవాలయాల్లో చోరీలకు పాల్పడ్డారని పోలీసు అధికారులు తెలిపారు.

## జహీరాబాద్‌లో ప్రారంభమైన త్రివేణివనం ఎకో పార్క్

**సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభం**

**208 ఎకరాల్లో అభివృద్ధి.. కేబీఆర్ పార్క్ తరహా సౌకర్యాలు**



**సంగారెడ్డి/జహీరాబాద్ మీడియా టుడే బ్యూరో, జూన్ 18.**
జహీరాబాద్ పట్టణ శివారులో జాతీయ రహదారి పక్కన అటవీ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన త్రివేణివనం--ఫారెస్ట్ ఎకో పార్కును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం హైదరాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వనమహోత్సవాన్ని నిర్వహిస్తూ పచ్చని తెలంగాణ లక్ష్యంగా ముందుకెళ్తోందని చెప్పారు. జహీరాబాద్ ప్రాంతం నిమ్జ్ ద్వారా పారిశ్రామిక స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకుంటోందని, పరిశ్రమల రాకతో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. జాతీయ రహదారి పక్కనే 208 ఎకరాల్లో త్రివేణివనం ఎకో పార్కును అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్ తరహాలో సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ చెట్లు, అడవులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రకృతి సంరక్షణతో భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించవచ్చన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ పార్కులో సైక్లింగ్ వంటి ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వనమహోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సఫారీ వాహనంలో ఎకో పార్కును సందర్శించి మొక్కలు నాటారు. జెండా ఊపి సైక్లింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మున్సిపల్ చైర్మన్ యూనిస్, ఉజ్వల్ రెడ్డి, జిల్లా అటవీ అధికారి ప్రసాద్ రెడ్డి, నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూన్ 2 ఉద్యమకారుల భూ పోరాట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: సోను భాయ్



**హైదరాబాద్ జూన్ 18(మీడియా టుడే):**
తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయతులో జూలై 2 ఉద్యమకారుల భూ పోరాట కార్యక్రమము పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా ఉద్యమకారుల సంఘాలతో కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో పత్రికా సమావేశాలు ఏర్పాటు చేసి పునరీకరణ చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా బహదూర్పుర ఇన్చార్జి సోను భాయ్ ఆధ్వర్యంలో ఉద్యమకార భూ పోరాటానికి సంబంధించి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ యొక్క సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇంటి స్థలం ఇచ్చేంత వరకు మా పోరాటం ఆగదని ఉద్యమకారులందరూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క సమావేశానికి ప్రోగ్రాం గ్రేటర్ హైదరాబాద్ ఇన్చార్జ్ దుగుంట్ల నరేష్ ప్రజాపతి, తెలంగాణ ఉద్యమకారుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్లారి అనిల్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జేఏసీ అధ్యక్షులు రామగిరి ప్రకాష్, బీరకాయల మధుసూదన్, గౌరీ గణేష్, కోప్పు శ్రీనివాస్ గౌడ్, రామ్ కోటి, ప్రజాపతి గోపు సదానంద్ ,కొప్పుల అర్జున్ పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు.

**రసీదుల్లో ఇష్టానుసారం నిబంధనల ముద్రణపై ఆగ్రహం.**

**ప్రభుత్వం సూచించిన వరి వంగడాలనే విక్రయించాలి.**

**విత్తనాలు, ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్.**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 18)**
గద్వాల జిల్లాలో గడువు ముగిసిన, విడిగా ఉండే, నకిలీ విత్తనాలను రైతులకు అంటగడితే సహించేది లేదని, సంబంధిత డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు. గద్వాలలోని పాత బస్టాండ్ లో పలు విత్తనాలు, ఎరువుల దుకాణాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు కంపెనీలకు చెందిన వివిధ రకాల విత్తనాల ప్యాకెట్లను పరిశీలించారు. వానాకాలం 2026 సీజన్ కు సంబంధించి వ్యవసాయ శాఖ సూచించిన ఎనిమిది రకాల వరి వంగడాలను మాత్రమే రైతులు సాగు చేయాల్సి ఉన్నందున డీలర్లు వాటిని మాత్రమే విక్రయించాలన్నారు. బిపిటి 5204, ఆర్ఎన్ఆర్ 15048, కేఎన్ఎం 1638, డబ్ల్యూజిఎల్ 962, డబ్ల్యూజిఎల్ 44, జేజిఎల్ 1798, జైశ్రీరామ్, హెచ్ఎంటి (సోనా) రకాలకు మాత్రమే ప్రభుత్వం ఈ ఏడాది బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు నానో యూరియాను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి పెస్టిసైడ్, సీడ్స్ దుకాణాల వద్ద స్టాక్ బోర్డ్ లు తప్పనిసరిగా ఏర్పాటు చేసి అందులో సమగ్ర వివరాలను పొందుపరచాలన్నారు. ఆయా రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని దుకాణాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుపుకోవాలని డీలర్లకు సూచించారు. పలువురు డీలర్లు రైతులకు ఇచ్చే రసీదుల్లో ఇష్టానుసారం సొంతంగా నిబంధనలను ముద్రించడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో సంబంధిత డీలర్లకు నోటీసులు ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గద్వాల పట్టణంలోని ప్రధాన రహదారుల్లో, ముఖ్యమైన కూడళ్లలో ఇష్టానుసారం ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంపై సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేసే ప్రకటనల బోర్డులను తొలగించాలని, ఫ్లెక్సీల కారణంగా ఇబ్బందులు ఉన్నందున వెంటనే తీసివేయించాలని మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్ కు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి వీరప్ప, మండల వ్యవసాయ అధికారి ప్రతాప్ కుమార్, టెక్నికల్ ఏవోలు చంద్రశేఖర్, భవాని తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**బెజ్జంకి మండలానికి 25వ విడుతలో 51 మందికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ**



నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు. గురువారం బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అవసరమైన సహాయాన్ని అందిస్తున్నదన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అత్యవసర వైద్య చికిత్సలు, ,ఇతర అవసరాల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, పార్టీ నాయకులు చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, రాజు,శ్రావణ్ కుమార్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రేగులపల్లిలో....

బెజ్జంకి మండలం రేగులపల్లి గ్రామంలో గురువారం జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడంతో పాటు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జంగిలి లక్ష్మి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జె.లింగంతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు,పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత స్థాయిలో, బాధ్యతాయుతంగా మొక్కలు నాటాలి

**ములుగులో అటవీ సిబ్బందికి నూతన సదుపాయాలు.- జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జూన్18(మీడియా టుడే)**
రాష్ట్రంలో పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ, అటవీ సంపద అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ చేపట్టిన వన మహోత్సవం--2026 కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గురువారం రంగారెడ్డి జిల్లా గుర్రంగూడ ఎకో పార్క్‌లో మొక్క నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.35.50 కోట్ల విలువైన అటవీ, పర్యావరణ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో రూ.17.84 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. అదేవిధంగా ములుగు సహ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రూ.17.66 కోట్ల విలువైన అర్బన్ పార్కులు, ఎకో పార్కులు, వన్యప్రాణి సంరక్షణ, జూ ఆధునీకరణ, నివాస భవనాలు, పర్యావరణ మౌలిక వసతుల అభివృద్ధి పనులను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ క్రమంలో ములుగు జిల్లా జాకరం కేంద్రంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ క్వార్టర్స్‌తో పాటు అటవీ శాఖ ఫ్రంట్‌లైన్ సిబ్బందికి నూతన మౌలిక వసతులను ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డి ఎఫ్ ఓ వికాస్ మీనాలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, జిల్లాలో ఈ ఏడాది 12 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్ణయించామని, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఈ లక్ష్యాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. విస్తృత స్థాయిలో, బాధ్యతాయుతంగా మొక్కల నాటకం చేపట్టాలని సూచించారు. అన్ని శాఖలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతాయని, ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా మాట్లాడుతూ, జిల్లాలో వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శాఖల వారీగా కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా విస్తృత స్థాయిలో మొక్కల నాటకం చేపట్టడంతో పాటు, నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి పెంపకం, పరిరక్షణ కూడా సమానంగా ముఖ్యమని, అన్ని శాఖల సమన్వయంతో జిల్లాను మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు అటవీ శాఖ కట్టుబడి ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో జాకారం సర్పంచ్ సర్పంచ్ సమత, అటవీ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, IPS




**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 18)**
గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ ను ఈ రోజు జిల్లా ఎస్పీ శ్రీ టి . శ్రీనివాస రావు, ఐపీఎస్. ఆకస్మికశీగా తనిఖీ చేశారు. గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పరిసరాలను, ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు. రిసెప్షన్, స్టేషన్ రైటర్,టెక్ టీమ్ ను పరిశీలించారు. స్టేషన్‌లోని రిసెప్షన్, రికార్డులు, టెక్ టీమ్, బీట్ బుక్స్, జనరల్ డైరీ, సీసీటీఎన్ఎస్ పనితీరును పరిశీలించి, పెండింగ్ లేకుండా ఆన్‌లైన్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారు అని ఒక్కొక్కరిని అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బీట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. రైటర్స్ , జబుచీూ రైటర్స్ ఆన్లైన్ వర్క్ పెండింగ్ లేకుండా, ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు. విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని సూచించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24ఇ7 గస్తీ నిర్వహించాలని పేర్కొన్నారు. సిబ్బందికి కేటాయించిన కాలనీల పూర్తి సమాచారం అందరి దగ్గర ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి. ఎస్పీ వై.మోగిలయ్య, గద్వాల్ సి ఐ టంగుటూరి శ్రీను, పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సైలు కె.కళ్యాణ్, జహంగీర్, ఎన్. కుమార్, వెంకటేశ్వర రెడ్డి, ట్రాఫిక్ ఆర్.ఎస్సై. బాలచంద్రుడు పాల్గొన్నారు.

మీడియా టుడే
శుక్రవారం, జూన్19, 2026

# నీలం మధు ముదిరాజ్‌కు వివాహ ఆహ్వానం అందజేసిన రాగుల రాజు



జగదేవపూర్: జూన్ 18, ( మీడియా టుడే) తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జగదేవ్‌పూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాగుల రాజు ముదిరాజ్ గురువారం ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తన కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా తమ కుటుంబ శుభకార్యానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించాలని రాగుల రాజు కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్, మండల నాయకులు కర్ణాకర్ ముదిరాజ్, కిషన్ ముదిరాజ్, ప్రవీణ్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రధాన కార్యదర్శిగా పత్తి సత్యనారాయణ

**- పార్టీ బలోపేతానికి కృషి చేస్తా**

**- బిజెపి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పత్తి సత్యనారాయణ**



**చేవెళ్ల, జూన్ 18 (మీడియా టుడే):** చేవెళ్ల బీజేపీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శిగా పత్తి సత్యనారాయణ నియమితు లయ్యారు. పార్టీ అధిష్టానం ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా పత్తి సత్యనారాయణ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు చేవెళ్ల బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తానని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. "అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తా. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు శ్రమిస్తా. నాయకులు, కార్యకర్తల సహకారంతో చేవెళ్లలో పార్టీని ముందుకు తీసుకెళ్తా" అని పేర్కొన్నారు. పత్తి సత్యనారాయణ నియామకంపై పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ పరిధిలో పార్టీ మరింత ముందుకు దూసుకుపోతుందని ధీమా వ్యక్తం చేశారు.

# శ్రీ సత్యనారాయణ స్వామి వార్షికోత్సవంలో మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్




నారాయణఖేడ్, జూన్ 18: నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో గురువారం నిర్వహించిన శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి 23వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆశీర్వాదాలు స్వీకరించారు. వార్షికోత్సవ వేడుకలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. భక్తులందరికీ శ్రీ సత్యనారాయణ స్వామి అనుగ్రహం లభించి, ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో జీవించాలని నగేష్ శెట్కార్ కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. బిస్వీర్ శెట్టి, ప్రశాంత్, సంగమేష్ తదితరులు హాజరయ్యారు.

# మీడియా టుడే కతనంపై స్పందించిన జిల్లా అధికారులు

**వేలంపాటపై అనుమానాలు వ్యక్తం చేస్తూ వార్త ప్రచురించిన మీడియా టుడే**

**ఈనెల 20న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ దుకాణాల బహిరంగ వేలం**



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 18) గద్వాలలో నిర్మించిన వెజ్, నాన్ వెజ్ మార్కెట్ దుకాణాల బహిరంగ వేలం పాట ఈ నెల 19న నిర్వహించాల్సి ఉండగా, చివరి రెండు రోజులలో ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు వచ్చినందున, దరఖాస్తుల పరిశీలన ఆలస్యం అవుతున్న కారణంగా వేలం ప్రక్రియను ఈనెల 20న ఉదయం 11:00 గంటలకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈనెల 20న ఉదయం 10:30 గంటలకు వెజ్, నాన్ వెజ్ మార్కెట్ దుకాణాల బహిరంగ వేలంపాటలో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకున్న వారందరూ మున్సిపల్ కార్యాలయముకు రావాలని ఆయన పేర్కొన్నారు. మీడియా టుడే వార్తపై స్పందించిన అధికారులు బహిరంగ వేలం పాటను 19 వ తేదీ నుండి 20 తేదికి మార్పు

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**వనమహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి**

**వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 18

వనపర్తి పట్టణంలోని ఎకో పార్క్‌లో గురువారం అటవీ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. అనంతరం మాట్లాడిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని గుర్రంగూడలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. అదే స్ఫూర్తితో వనపర్తి ఎకో పార్క్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది 16 కోట్ల మొక్కలు నాటే లక్ష్యంతో ముందుకు సాగుతోందని, వనపర్తి జిల్లాకు 24 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించినట్లు చెప్పారు. ప్రకృతి సమతుల్యతకు చెట్లు ఎంతో ముఖ్యమని, మంచి వర్షాలు కురవాలంటే విస్తృతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం సుమారు 24 శాతం మాత్రమే అటవీ విస్తీర్ణం ఉందని, దానిని 33 శాతానికి పెంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించామని తెలిపారు. ముఖ్య అతిథులతో పాటు విద్యార్థులు తమ పేర్లపై మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్న కలెక్టర్, నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. జిల్లాకు నిర్దేశించిన 24 లక్షల మొక్కల లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో నడుంబిగించి మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, జెడ్పి సీఈవో యాదయ్య, స్థానిక కౌన్సిలర్ మహేశ్వరి, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు

# మొక్కలని పరిరక్షించి పర్యావరణహితం కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలి

**మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు**



మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 18 భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి కలెక్టర్ ప్రతి మాసింగ్‌ఘనం గా ప్రారంభం అయిన వన మహోత్సవం మెదక్ జిల్లా రామాయణపేట మండలం అక్కన్నపేట మన యోజన పార్క్ ప్రారంభించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ మొక్కలని పరిరక్షించి పర్యావరణహితం కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని. మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావుఅన్నారు. గురువారం జిల్లాలోని రామాయణపేట మండలం అక్కన్నపేట వన యోజన పార్కు అటవీ ప్రాంతంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ , డిఎఫ్ఓ జో.జి , డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, తాసిల్దార్ రజిని , ఎంపీడీవో , సర్పంచ్బి యాదగిరి లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ మాధవని రఘునందన్ రావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అక్కన్నపేట పార్కుకు రెండు కోట్లు మంజూరు చేసిందన్నారు. ఇప్పటి వరకూ కోటి నలభై లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నేడు ప్రారంభించనున్న 11 పార్కులకు 22 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. వనాలను రక్షించాలన్నారు. మొక్కలని పరిరక్షించి పర్యావరణహితం కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. 765 డీజి రోడ్డులో మొదటి దశలో 20 వేల మొక్కలు నాటేందుకు జూలైలో ప్రణాళిక చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషి చేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. 2026 వనమహోత్సవంలో జిల్లాకు కేటాయించిన 31 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నర్సరీలలోని మొక్కల వివరాలను, ప్లాంటేషన్ చేసే సైట్ల రిజిస్ట్రేషన్, సంబంధిత వివరాలను కేటాయించబడిన ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. మొక్కలు నాటిన తర్వాత జియో ట్యాగింగ్ పూర్తి చేసి, రోజువారీగా వివరాలను నవీకరించాలని తెలిపారు. రహదారులకు ఇరుప్రక్కల పెద్ద చెట్లు నాటాలని, నాటిన ప్రతి ఒక్క మొక్క ఎదిగేలా సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల ఆవరణలో పూలు, పండ్ల మొక్కలు నాటాలని, జిల్లాలో గనులు దృష్ట్యా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటడం ద్వారా ఉష్ణోగ్రతలు అదుపులో ఉంటాయని తెలిపారు. అంతకుముందు అక్కన్నపేట వన యోజన వన యోజన పార్కును ప్రారంభించిన అనంతరం అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ను తిలకించి మెదక్ ఎంపీ గారితో కలిసి మొక్కలు నాటి వన మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించండి

**- అంతారం సర్పంచ్ జుట్టు రామస్వామి - ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన అంతారం పాలకవర్గం**




**చేవెళ్ల జూన్ 18 (మీడియా టుడే):** అంతారం గ్రామపంచాయతీ పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా చెత్త నిల్వ, నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రభుత్వ భూమిని కేటాయించాలని అంతారం గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి కోరారు. ఈ మేరకు బుధవారం ఎమ్మార్వోకు గ్రామ పాలకవర్గం సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం గ్రామపంచాయతీ వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ స్థలం చిన్నదిగా ఉండడంతో ప్రతిరోజూ సేకరిస్తున్న చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం సాధ్యం కావడం లేదన్నారు. దీంతో గ్రామ పరిసరాల్లో దుర్వాసన, దోమలు, ఈగల సమస్యలు తలెత్తి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో పారిశుధ్య సమస్యలు మరింత పెరిగే అవకాశం ఉందని, గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం విశాలమైన స్థలంలో నూతన డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఖాళీ భూమిని గుర్తించి డంపింగ్ యార్డ్ కోసం కేటాయిస్తే ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, చెత్త వేరు చేసే షెడ్లు, కంపోస్టింగ్ యూనిట్ ఏర్పాటు, పచ్చదనం పెంపు వంటి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. స్వచ్ఛ గ్రామ లక్ష్య సాధనకు సహకరించాలని, గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు డంపింగ్ యార్డ్ స్థలాన్ని మంజూరు చేయాలని ఎమ్మార్వోను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్ బాబు, వార్డు సభ్యులు జుట్టు జయమ్మ జుట్టు సుధాకర్ నడికుడే సంజయ్ కుమార్ గౌడ్ గణపురం నరసింహులు పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# భారీ వర్షాలు, వరదల పట్ల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**సూర్యాపేట,జూన్ 18 (మీడియా టుడే)–:** రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి విపత్తులనైనా ఎదుర్కొనేందుకు జిల్లా అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. విపత్తు నిర్వహణ, సహాయక చర్యలపై అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి శాఖ తమ బాధ్యతలను గుర్తించి, ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు వీలుగా జిల్లా యంత్రాంగం పటిష్టమైన కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా గత అనుభవాలు, జరిగిన నష్టాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ముందస్తు ప్రణాళికతో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. భారీ వర్షాల పట్ల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించలని, అదే విధంగా మండల స్థాయిలో రెవెన్యూ విభాగం తరపున తహశీల్దార్లు, డీపీఓలు, ఇతర అధికారులు బాధ్యత వహించాలని ఆదేశించారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో లోతట్టు ప్రాంతాలు, వరద ముంపునకు గురయ్యే కాలనీలను, ఎక్కువ ఇళ్లు దెబ్బతినే అవకాశం ఉన్న ఏరియాలను ముందుగానే ఐడెంటిఫై చేయాలని సూచించారు. వరద బాధితులను తరలించేందుకు వీలుగా ప్రతి గ్రామంలోనూ ఎత్తైన ప్రాంతంలో ఉన్న కమ్యూనిటీ హాళ్లు, రీహ్యాబిలిటేషన్ సెంటర్లు, రైతు వేదికలను గుర్తించాలని, అక్కడికి వెళ్లేందుకు సరైన రహదారి సౌకర్యం, ప్రాథమిక వసతులు, నీరు, విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలవకుండా డీవాటరింగ్ పంపులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, సహాయక చర్యల కోసం పోలీసు శాఖ సమన్వయం తీసుకోవాలని, విపత్తుల సమయంలో అగ్నిమాపక శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని వారితో పాటు ఎస్డిఆర్ఎఫ్ బృందాలు కూడా సహాయక చర్యలకు సిద్ధంగా ఉంటాయని వివరించారు. రెస్క్యూ ఆపరేషన్లకు అవసరమైన రోప్స్, కట్టర్స్, లైఫ్ జాకెట్లు వంటి సామగ్రిని అందుబాటులో ఉంచాలని, అవసరమైతే తక్షణమే ప్రొక్యూర్మెంట్ చేసుకోవాలని ఫైర్ డిపార్ట్ మెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాలు వరుసగా కురిసినప్పుడు పాత, శిథిలావస్థకు చేరిన ఇళ్లు, గోడలు కూలిపోయే ప్రమాదం ఉందని, గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు అలాంటి భవనాలను గుర్తించి, అత్యవసర సమయాల్లో అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. చెరువులకు గండ్లు పడే అవకాశం ఉన్నందున వాటి కిందున్న ముంపు గ్రామాలను ముందే గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర సమయాల్లో అధికారులందరూ ఒకరికొకరు అందుబాటులో ఉండేలా కమ్యూనికేషన్ బుక్‌లెట్ రూపొందించాలని తెలిపారు. విపత్తు నిర్వహణలో భాగంగా అన్ని మున్సిపాలిటీలు, మండలాల్లో ముందస్తుగా మాక్ ఎక్సర్‌సైజ్ కండక్ట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్ రాజ్, జడ్పీ సీఈఓ శిరీష, జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కూటి కోసం కోటివిద్యలు ఇది పాత సామెత

**కోర్ట్ తరలింపుకు కోవర్టులు కోటి విద్యలు ఇప్పుడిది కొత్త సామెత**




**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 18).** జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు తరలిపులో అధికార పార్టీకి కోవర్టులు తయారయ్యారు. అందుకే ఈ సమస్యకు ట్యాగ్ కోర్టు లో కోవర్టులు. కోర్ట్ అంటే ఇద్దరి వ్యక్తుల మధ్య తప్పు ఒప్పులను సరి చేసి సక్రమ మైన తీర్పును ఇచ్చేది.. అలాంటి వ్యవస్థను కూడా గద్వాల లో రాజకీయాలకు ముడిపెట్టి సొంత స్వార్థాన్ని భుజాన వేసుకొని కొంతమంది కోవర్టులు తయారయ్యి గద్వాల ను గబ్బు చేసి గలీజ్ చేసేశారు. అధికార పార్టీ కి సంబంధించి ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నత పదవిలో ఉన్న వీ మాజీ మీరా గార్లు స్వతహాగా హామీ ఇచ్చి నిరసన దీక్షను విరమింప చేయించి మీకు అండగా ఉంటానన్న వ్యక్తులు కూడా కోవర్టులు కు లొంగిపోయినట్టు కనిపిస్తుంది. అసలు గద్వాల కోర్ట్ సమస్య అంటే గమ్యస్థానం లేని నావ అన్నట్టు నడిసంద్రం లో నట్టేట ముంచేస్తున్నారు. గద్వాల కోర్టు సమస్యకు కోవర్టుల తీరు కౌరవ సైన్యం తీరుల పని చేస్తూ ఉన్నా కూడా ఆ కోవర్టుల ఎత్తుగడలకు మెజారిటీ న్యాయవాదుల న్యాయమైన పోరాటం చేస్తూ మహాభారతం లో పాండవులు కష్టాలను చూసినట్టు ఇక్కడి న్యాయవాదులు కూడా అలాంటి కష్టాలను అధిగమిస్తూ కోర్టు ఉండాల్సింది కొంపలు ముంచే కొండల్లో గుట్టలో కాదు కొంతమంది స్వార్థపరుల స్వార్థం కోసం కాదు. జోగులంబా గద్వాల జిల్లా ప్రజల కోసం ప్రజల భద్రత కోసం భవిష్యత్ తరాల కోసం. అనంతపురం కొండల్లో గుట్టలో కట్టాల్సింది కోర్టు కాదు.వ్రా ఆఫీస్ వ్రా బంగ్లా, కట్టివుంటే ఊరికి భద్రత ఉండేది. భవిష్యత్ ప్రణాళికకు భద్రత ఉండేది. కొంతమంది కోర్టు కోవర్టులు అడగాల్సిన సందర్భంలో అడగకుండా, ప్రశ్నించకుండా భద్రత ఉండాల్సిన వ్యవస్థను(కోర్టును) ఉరవతలికి విసిరేసి ఆ కాలే కట్టెల దగ్గర చలి కాచుకుంటారా..1650 మందికి ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లను లాక్కొని ప్రజలకు సౌకర్యంగా, అనువైన ప్రాంతంలో ఉండాల్సిన ప్రభుత్వ వైద్యశాలకు ప్రజలకు దూరంగా పడేసి పండగ చేసుకున్న చేసుకుంటున్న నాయకులను ప్రశ్నించని ఈ కోర్ట్ కోవర్టులు ఊరంతా ఒక రారైతే ఉలిపి కట్టేది ఒక దారి అన్నట్టు వ్యవహరిస్తున్న వ్యక్తులను జిల్లా ప్రజానీకం క్షమించదు. న్యాయం కోసం పోరాడుతున్న న్యాయవాదులకు అండగా ఉందాం? కోర్టు తరలింపుకు తప్పెడ కొడుతున్న కోవర్టులను అడ్డుకుందాం ఈ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండడంతో ప్రజలు దీనిపై విస్తృతంగా చర్చించుకుంటున్నారు

# ఎల్.పి.జి. వినియోగదారులు బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,జూన్ 18, 2026:**
జిల్లాలోని ఎల్.పి.జి. వినియోగదారులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రత్యక్ష లబ్ధి బదిలీ పథకం ద్వారా గ్యాస్ రాయితీని నిరంతరంగా పొందేందుకు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్.పి.జి. వినియోగదారుల బ్యాంకు ఖాతాలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో అనుసంధానం చేసే ప్రక్రియ కొనసాగుతోందని, ఇప్పటి వరకు బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేయని వినియోగదారులు ఈ నెల 30వ తేదీ లోపు తప్పనిసరిగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేయని వినియోగదారులకు రాయితీ జమ కావడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ఎల్.పి.జి. రీఫిల్ సేవలు మాత్రం యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

**రేషన్ కార్డుదారులు ఈ - కె వై సి పూర్తి చేయాలి**

జిల్లాలోని రేషన్ కార్డుదారులందరూ తప్పనిసరిగా ఈ – కెవైసి పూర్తి చేయాలని తెలిపారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రతి రేషన్ కార్డులో ఉన్న సభ్యులందరూ ఈ – కెవైసి పూర్తి చేయడం తప్పనిసరి అని తెలిపారు. రేషన్ కార్డులో ఉన్న సభ్యుల పారదర్శకతను నిర్ధారించడానికి, నకిలీని నిరోధించడానికి, అర్హత కోల్పోయిన వారిని గుర్తించి రికార్డులను నవీకరించేందుకు ఈ – కెవైసి ప్రక్రియ ఉపయోగపడుతుందని తెలిపారు. ఇప్పటివరకు ఈ – కెవైసి చేయించుకోని రేషన్ కార్డుదారులు తమ సమీపంలోని రేషన్ దుకాణాలను సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన వ-ూూా యంత్రం ద్వారా వెంటనే పూర్తి చేయించుకోవాలని తెలిపారు.

# యోగతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**మందమర్రి / మీడియా టుడే,జూన్ 18 2026:**
యోగ సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని,అనేక రకాల రుగ్మతలను నివారించుకోవచ్చని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సోత్కు సుదర్శన్, డైరెక్టర్ పుస్కూరి నర్సింగరావు చైర్ పర్సన్ పోలు శ్రీనివాస్, అన్నారు. విలేజ్ మందమర్రిలోని రామాలయం సమీపంలో నిర్వహిస్తున్న ఉచిత యోగ శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. నరసింగరావు--ప్రణతి దంపతుల ఆధ్వర్యంలో, శ్రీమతి మీనాక్షి యోగ, పిరమిడ్ ధ్యాన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగ పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి పెంచుకుని దానిని నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవనశైలి వ్యాధులను కూడా నియంత్రించుకోవచ్చన్నారు.యోగ శిక్షణ కార్యక్రమం ముగియనున్న నేపథ్యంలో, మందమర్రి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శిక్షణలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అదేవిధంగా ఈ శిక్షణలో పాల్గొన్న పిల్లలందరికీ యోగ పట్ల ఆసక్తి చూపాలని కన్సిలేషన్ బహుమతులను అందజేశారు.ఈ



కార్యక్రమంలో యోగ మాస్టర్లు కొంపెల్లి లలిత, మీనాక్షి, లైన్స్ క్లబ్ సెక్రటరీ జాకీర్ హుస్సేన్, తాడికొండ లూథర్ భూపాల్, బింగి రాజన్న,ఆలయ పూజారి,తదితరులు, పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా థీమ్ యోగా ఫర్ హెల్తి ఏజింగ్ సమావేశం





**మందమర్రి / మీడియా టుడే,జూన్ 18 2026:**
మందమరి మున్సిపల్ కార్యాలయంలో ఆయుర్వేద ఆరోగ్య మందిర్లో డాక్టర్ నీరజ , సిబ్బంది ,ఆయుష్ యోగా టీచర్లు శైలజ , జి.రామ్మోహన్ ల ఆధ్వర్యంలో 12వ ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా థీమ్ యోగా ఫర్ హెల్తి ఏజింగ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ తుంగ పిండి రాజలింగు వ్యాపార సంఘం అధ్యక్షులు వడ్లకొండ కనకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, డాక్టర్ నీరజ, మరియు యోగా టీచర్లు కొంపెల్లి రమేష్, బర్ల సదానందం గార్లు మాట్లాడుతూ వృద్ధాప్యంలో సంక్రమించే అన్ని రకాల వ్యాధులు (కీళ్ల నొప్పులు, రక్తపోటు ,మధుమేహం, గుండెపోటు వంటి వ్యాధులు) యోగా చేయడం ద్వారా ఎలా నివారించవచ్చు లేదా తగ్గించుకోవచ్చు అనేది శాస్త్రీయ వివరణ ద్వారా తెలిపారు.సాత్విక ఆహారం చిన్న చిన్న ఆసనాలు, ప్రాణాయామం , ధ్యానం చేయడం ద్వారా ఎలా శరీరం లోని గ్లాండ్స్ ప్రభావితం , ఆరోగ్యవంతం అవుతుందనేది తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగ సభ్యులు గుండెబోయిన సారయ్య , పోలు సంపత్, ఇతర సభ్యులు, వ్యాపార సంఘం కమిటీ మెంబర్స్ తిరుమలేష్ ,బండ ప్రసాద్ , ఇతర సభ్యులు, లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఓం ప్రకాష్, , ఇతర సభ్యులు పిరమిడ్ మాస్టర్స్ కొంపల్లి లత, సువర్ణ , ధ్యాన సభ్యులు, ఆశా సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అరణ్య అర్బన్ పార్క్ ను వర్చువల్ గా ప్రారంభోత్సవం చేసిన సీ.ఎం

**-పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్**

**-మొక్కలు నాటిన ప్రజా ప్రతినిధులు, అధికారులు**



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 18 :**
నిజామాబాద్ నగర శివారులో గల మాక్లూర్ మండలం చిన్నాపూర్ వద్ద ఏర్పాటు చేసిన అరణ్య అర్బన్ పార్క్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వర్చువల్ పద్ధతిలో గురువారం గుర్రంగూడ నుండి లాంఛనంగా ప్రారంభించారు. ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అర్పన, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, వి. భుజంగ రావు, అదనపు డీసీపీ శుభం ప్రకాష్ నగ్రాలే, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తదితరులు అరణ్య అర్బన్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. సఫారీ వాహనంలో పర్యటించి అర్బన్ పార్క్ లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఓపెన్ జిమ్ లు, వాకింగ్ ట్రాక్, ప్లే జోన్ ఏరియా, కల్వర్టులు, పర్కులేషన్ ట్యాంకులు, వాచ్ టవర్, సోలార్ ద్వారా నడిచే బోరుబావులు, రోడ్డు వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, అటవీ ప్రాంతాన్ని కాపాడడానికి ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ అధికారులు, సిబ్బంది అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. పచ్చదనాన్ని పెంపొందిస్తూ, వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు, ప్రజలకు ఆహ్లాదం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అటవీ ప్రాంత అభివృద్ధి కోసం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో అటవీ శాఖ కార్యక్రమాలను సైతం ప్రభుత్వం కొనసాగించిందని గుర్తు చేశారు. మొక్కల పెంపకం ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తెరిగి విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చెట్లు నరకడం ఎంతో సులభం అని, కానీ పర్యావరణానికి, ప్రాణికోటికి ఎంతో మేలు చేకూర్చే మొక్కలు నాటి, వాటిని కాపాడడం గురించి ఎంతో మంది తమకు ఎందుకులే అని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందరి భాగస్వామ్యం ఉన్నప్పుడే, పచ్చదనం పెంపొందించబడుతుందని అన్నారు. జిల్లాలో అటవీ శాఖ పరంగా చేపట్టే కార్యక్రమాలకు. జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, 63వ నెంబర్ జాతీయ రహదారికి ఆనుకుని, నిజామాబాద్ నగరానికి ఐదు కిలోమీటర్ల దూరంలోనే 476 ఎకరాల విస్తీర్ణంలో అరణ్య అర్బన్ పార్క్ ప్రజలకు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. దైనందిన కార్యకలాపాలతో అలసిన వారికి అర్బన్ పార్క్ ఆహ్లాదం పంచుతుందని, వ్యాయామం చేసుకునే వారికి మరింత వెసులుబాటు ఏర్పడిందని అన్నారు. అర్బన్ పార్క్ లో మరిన్ని వసతులు అందుబాటులో తెచ్చేలా జిల్లా యంత్రాంగం చొరవ చూపాలని అన్నారు. అర్బన్ పార్క్ లో అసాంఘిక శక్తులకు ప్రవేశం లేకుండా గట్టి నిఘా ఉంచాలని అటవీ అధికారులకు సూచించారు. అటవీ ప్రాంత సంరక్షణ, విస్తీర్ణం పెంపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. పచ్చదనం పెంపొందించే కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని, పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. అడవులకు నష్టం కలిగించే వారి పట్ల అటవీశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయన్న, డీఎఫ్ఓ సుధాకర్, సర్పంచ్ లు కే.లత, గంగాధర్, చిన్నా, విద్యార్థిని, విద్యార్థులు, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయం నుండి ఉమ్రా యాత్రకు బయలుదేరిన భక్తులు



**మీడియా టుడే ప్రతినిధి శంషాబాద్ జూన్ 18,**
శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి సౌదీ ఎయిర్లైన్స్ విమానంలో ఉమ్రా యాత్రకు భక్తులు బుధవారం బయలుదేరారు. ఇస్లామిక్ నూతన సంవత్సరం ను పురస్కరించుకొని అల్ మిజన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో ఉమ్రా యాత్ర చేసుకోవడానికి శంషాబాద్ విమానాశ్రయం నుండి 53 మందికి పైగా ప్రయాణికులు బయలుదేరారు. ఈ యాత్రలో తెలంగాణ రాష్ట్ర లోని తాండూర్, వికారాబాద్, హైదరాబాద్, సికింద్రాబాద్ తో పాటు ఆంధ్ర ప్రదేశ్ కర్నూలు వాసులు ఉన్నారు. శంషాబాద్ ఎయిర్పోర్టులో ప్రయాణికులకు వారి కుటుంబ సభ్యులు ఘన వీడ్కోలు పలికారు. అల్ మిజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజర్ మహమ్మద్ ఫవ్వద్ అలీ మాట్లాడుతూ... ఇస్లామిక్ నూతన సంవత్సరంలో ప్రయాణికులు మొదటి ఉమ్రా యాత్ర చేసుకోవడం సంతోషకరం అన్నారు. అల్ మిజన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ ఫయాజ్ అలీ హజ్ యాత్ర లో ఉన్నారని, హజ్ యాత్ర పూర్తి కాగానే ఈ ప్రయాణికులను జిద్దా ఎయిర్ పోర్ట్ లో రిసీవ్ చేసుకుని ఈ ప్రయాణికులతో కలిసి ఉమ్ర కూడా నిర్వహించుకుంటారని తెలిపారు పుణ్యక్షేత్రాలను సందేశం సందర్శించడం ద్వారా ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని సంవత్సరానికి ఒక్కసారైనా మక్కా మదీనా లాంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలని సూచించారు. మక్కా మదీనాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తే దైవచింతలతో పాటు మనసుకు ప్రశాంతత లభిస్తుందన్నారు.

# నేడే బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం లక్కీ డ్రా ద్వారా ఎంపిక

**భూపాలపల్లి మీడియా టుడే జూన్ 18:**
2026–27 విద్యా సంవత్సరమునకు గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద 1వ తరగతి 5వ తరగతి లోప్రవేశం కల్పించుటకు గాను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కు 1వ తరగతిలో 41 సీట్లు, 5వ తరగతి లో 43 సీట్లు కేటాయించినారు. నేడు శుక్రవారం మధ్యాహ్నం 2:00 గంటలకు మీటింగ్ హాల్ కలెక్టరేట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నందు బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం లక్కీ డ్రా నిర్వహించబడును. సంబంధిత విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు హాజరుకావాలని భూపాలపల్లి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




**మీడియా టుడే ప్రతినిధి శంషాబాద్ జూన్ 18,**
ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా, వాటిని కంటికి రెప్పలా సంరక్షించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ మండల పరిధిలోని మల్కారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి వన మహోత్సవం కార్యక్రమాన్ని గురువారం అటవీశాఖ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, అటవీ శాఖ అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసి, స్వయంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. పచ్చదనం పెంపొందించడం, పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మన అందరి సామాజిక బాధ్యత అని గుర్తుచేశారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా, వాటిని కంటికి రెప్పలా సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్ర రెడ్డి, దండు ఇస్తారి, గడ్డం శేఖర్ యాదవ్, శివాజీ, యాదగిరి రెడ్డి, గొపాల్, బిక్షపతి, కే బిక్షపతి, ప్రభాకర్, మహేందర్, శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు,వార్డు సభ్యులు, అధికారులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెన్నార్ కార్మికుల భవిష్యత్తు కోసం 'చుక్క' గుర్తుకు ఓటు వేయండి

**జూన్ 20న పెన్నార్ పరిశ్రమలో యూనియన్ ఎన్నికలు**

**కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం -- కాట శ్రీనివాస్ గౌడ్**

**మెరుగైన వేతన ఒప్పందం సాధించడమే లక్ష్యం -- "కాట"**




**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 18 :**
బండ్లగూడ గ్రామంలోని పెన్నార్ పరిశ్రమలో ఈ నెల 20వ తేదీన జరగనున్న యూనియన్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెన్నార్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం మరియు సంక్షేమం కోసం ×చీఖజ -- జ×ుఖ కూటమి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు, వారికి అనుకూలంగా మెరుగైన వేతన ఒప్పందం కుదిరేలా తాను ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యూనియన్ ఎన్నికల్లో ×చీఖజ ఑ జ×ుఖ కూటమి అభ్యర్థులకు కార్మిక సోదరులు మద్దతు తెలపాలని, తమ అమూల్యమైన ఓటును "చుక్క" గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్మికుల ఐక్యతే వారి బలమని, కార్మిక సంక్షేమం కోసం పోరాడే నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని కాట శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

# ఎస్ఐఆర్‌పై అవగాహనకు మన్నెగూడ లో 2కే రన్ నిర్వహణ

**ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలు భాగస్వాములు కావాలి**

**తహసీల్దార్ విజయ్ కుమార్**




**వికారాబాద్ మీడియా టుడే జూన్ 18**
భారత ఎన్నికల సంఘం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పూడూరు మండలం మన్నెగూడ చౌరస్తాలో గురువారం 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీఓ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలందరూ చురుకుగా పాల్గొని సహకరించాలని కోరారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును పరిరక్షించుకోవడం ద్వారా రాజ్యాంగ విలువలను కాపాడటంతో పాటు ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు. ఎస్ఐఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన 2కే రన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు సురేందర్ ముదిరాజ్, గౌస్ పటేల్, శ్రీనివాస్, వీరేష్, శ్రీనివాస్ రెడ్డి, అజీం పటేల్, రహీం భాయ్, గోవర్ధన్, సీరాజ్, స్థానిక నాయకులు, విద్యార్థులు, బీఎల్ఏలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ చట్టం నియమని బంధనలు పాటించాని నర్సరీల పై చర్యలు

**జిల్లా ఉద్యానడపట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న.**

**నెల్లికుదురు, జూన్18,:** నర్సరీదారులు నర్సరీ చట్టం యొక్క నియమ నిబంధనలు తప్పనిసరి పాటించాలని లేనియెడల ఆట్టి నర్సరీలపై చర్యలు తీసుకోవడం జరు గుతుందని జిల్లా ఉద్యా నవన, పట్టు పరిశ్రమ అధి కారి జినుగు మరియన్న హెచ్చరించారు.గురువారం నెల్లికుదురు మండలంలోని నర్సరీలను సందర్శించి ఈ సందర్భంగా నర్సరీదారుల కు నియమ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ ఆయన మాట్లాడు తూ,నర్సరీ చట్టం యొక్క నియమాల ప్రకారం నర్సరీలను నిర్వహిం చాలని సూచించారు. నర్సరీలలో పలు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. నర్సరీ నియమ నిబంధనలు రైతు ల అంగీకారం తెలిపిన రకాలను, పేరు గాంచిన రకాలను, వ్యవసాయ శాఖ ద్వారా ఆమోదం పొందిన రకాల నారును పెంచాల న్నారు.ఆరు బయట (ఓపెన్ ఫీల్డ్స్ లో) నారును పెంచవ ద్దని. నర్సరీ లైసెన్స్ లేకుం డా నర్సరీ నుండి మిరప, కూరగాయలు మొదలైన నారు అమ్మవద్దని,కొనవ ద్దని. నర్సరీ నియమ నిబంధనలు పాటించని వారిపై నకిలీ విత్తనాలు, నారు పోసిన వారిపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపబ డం,జరిమానా విధించ బడుతుందని హెచ్చరిం చారు. ప్రతి రైతు పంట మార్పిడి చేసి ప్రతీ గ్రామం లో 50 ఎకరాలలో ఆయిల్ పామ్ తో పాటు అన్నీ రకాల ఉద్యాన పంటలను సాగు చేయాలనికోరారు.